AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

aakshithanews | akshithatelugudaily | epaper.aakshitha.com

సంపుటి : 16
సంచిక : 323

మంగళవారం, నవంబర్ 03, 2026

SIMULTANEOUSLY PUBLISHED FROM NALGONDA | RANGAREDDY | HYDERABAD | KHAMMAM | WARANGAL | MAHABUB NAGAR | KARIMNAGAR | NIZAMABAD | AMARAVATHI

చీఫ్ ఎడిటర్ : ఎం.దాస్

పేజీలు : 12, వెల: రూ.5.00





ఖేలో ఇండియా.. శాశ్వత క్రీడా వేదికలకు పునాది!

నాణ్యతలో రాజీ వద్దు
అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాట్లు
ఏర్పాట్ల పర్యవేక్షణకు గ్రూప్ వన్ అధికారులు
సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : డిసెంబర్ 11 నుంచి 22 వరకు తెలంగాణలో నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 8వ ఎడిషన్ క్రీడల పోటీల నిర్వహణ ఏర్పాట్లపై ఎం సి ఆర్ హెచ్ఆర్ డిలో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ఈ పోటీలకు ఎక్కడా ఏర్పాట్లలో నాణ్యతా ప్రమాణాల లోపం లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. మంత్రులు జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డిలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణ క్రీడా విధానం మిగతా 2లో..

కదంతొక్కిన కాషాయ శ్రేణులు

త్రివర్ణ పతాకం చేబూని అమిత్ షా పాదయాత్ర
బషీర్‌బాగ్ నుంచి మొజాంజాహీ మార్కెట్ వరకు 1.5 కి.మీ పాదయాత్ర
భాగ్యలక్ష్మి ఆలయంలో అమిత్ షా పూజలు



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారం హైదరాబాద్ లో మహా పాదయాత్ర చేపట్టారు. 'ఇండియా' కూటమి చేపట్టిన ప్రచారాన్ని తిప్పికొట్టే లక్ష్యంతో బీజేపీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఈ పాదయాత్ర సాగింది. 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి, అరాచకాన్ని తొలగించండి' అనే నినాదంతో ఈ ర్యాలీని నిర్వహించారు. నగరంలోని బషీర్‌బాగ్‌లో ఉన్న బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఈ పాదయాత్ర ప్రారంభమైంది. జాతీయ జెండా చేతబూని అమిత్ షా ముందుకు సాగగా, ఆయనతో పాటు కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, తెలంగాణ బీజేపీ మిగతా 2లో..

లక్ష మంది విద్యార్థులకు
ఉచితంగా ఏఐ క్లౌడ్ శిక్షణ..

ఏడబ్ల్యూఎస్ మధ్య కీలక ఒప్పందం!



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : తెలంగాణలో లక్ష మంది విద్యార్థులకు ఉచితంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్‌లో శిక్షణ అందించనున్నట్లు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ప్రభుత్వంపై, కళాశాలలపై, విద్యార్థులపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. 'తెలంగాణ ఏఐ అండ్ క్లౌడ్ స్కిల్లింగ్ మిగతా 2లో..

క్లీన్..ట్రాఫిక్ ఫ్రీ సిటీగా
హైదరాబాద్

చెత్త సేకరణపై నిర్లక్ష్యం సహించొద్దు
అవసరానికి అనుగుణంగా గ్రీన్ ట్యాంకర్లు
ట్రాఫిక్ క్రమబద్ధీకరపై ప్రత్యేక చర్యలు
సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి: హైదరాబాద్ మహానగరాన్ని క్లీన్ సిటీగా, ట్రాఫిక్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జూబ్లీహిల్స్ నివాసంలో మున్సిపల్ అధికారులతో వివిధ అంశాలపై సీఎం సమీక్ష నిర్వహించారు. నగరంలో ఎక్కడా చెత్త కనిపించకూడదని, చెత్త సేకరణపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని అధికారులకు సూచించారు. ప్రతిరోజూ ఇంటింటికీ చెత్త సేకరణ జరిగేలా మిగతా 2లో..

ఆరు గ్యారెంటీలపై అమిత్ షా గురి!

తెలంగాణలోనూ కాంగ్రెస్‌కు చెక్ !!
కాంగ్రెస్ పాలనపై అమిత్ షా అస్త్రాలు
తెలంగాణలో బీజేపీ అధికారమే లక్ష్యం
'ఆర్ఆర్ ట్యాక్స్' వసూలు చేస్తున్నారని వ్యాఖ్య
కేంద్ర హోంమంత్రి అమిత్ షా



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదని, రాష్ట్రాన్ని ఏటీఎంగా మార్చుకుని 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూలు చేస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆరోపించారు. రేవంత్ రెడ్డి ద్వారా రాహుల్ గాంధీకి ఈ ట్యాక్స్ వెళుతోందని వ్యాఖ్యానించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అనేక రాష్ట్రాల్లో అధికారం కోల్పోయిందని, ఆ పార్టీ వెంటిలేటర్‌పై ఉందని విమర్శించారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్‌ను కాపాడలేరని అన్నారు. తెలంగాణ నుంచి కూడా కాంగ్రెస్‌ను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో సోమవారం నిర్వహించిన బీజేపీ మహా పాదయాత్ర ముగింపు సభలో అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు. 'లోకతంత్ర బచావో – అరాచకత హటావో' నినాదంతో తెలంగాణ బీజేపీ మిగతా 2లో..


తెలంగాణ ప్రగతికి
ఐఆర్‌సీ గ్లోబల్ వేదిక!

ఐఆర్‌సీతో తెలంగాణకు గ్లోబల్ ఇమేజ్!
పెట్టుబడులకు రాజమార్గం!
మంత్రి కోమటిరెడ్డి



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : 85వ ఐఆర్‌సీ సదస్సు తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టతో పాటు భవిష్యత్ పెట్టుబడుల ఆకర్షణకు కీలక అవకాశమని మంత్రి పేర్కొన్నారు. ఈ సదస్సు వేదికగా రాష్ట్ర రోడ్ నెట్‌వర్క్, రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి పలు కీలక ప్రకటనలు వెలువడనున్నాయని, ఇవి తెలంగాణ అభివృద్ధిలో మైలురాయిగా నిలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను మిగతా 2లో..

ఇంధన భద్రతకు గ్రీన్ ఎనర్జీ కవచం!



సౌరశక్తితో స్వయం సమృద్ధి దిశగా భారత్!!
అన్నదాత నుంచి ఇంధనదాత వరకు
గ్రీన్ ఎనర్జీ.. గ్లోబల్ పెట్టుబడులకు గేట్‌వే!
రాజకీయ స్థిరత్వమే పెట్టుబడులకు శ్రీరామరక్ష!
ప్రధాని నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి: ప్రపంచ వ్యాప్తంగా తీవ్రమైన ఆర్థిక సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ భారత్ వాటిని సమర్థవంతంగా ఎదుర్కొని వేగవంతమైన వృద్ధిని కొనసాగిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. గడిచిన పదేళ్ల కాలంలో దేశం స్వచ్ఛ ఇంధన రంగంలో సరైన మౌలిక వసతులు, వ్యవస్థలను మిగతా 2లో..

11 నుంచి కేటీఆర్ బస్సు యాత్ర

29న భారీ బహిరంగ సభ
మేడిగడ్డ నుంచి గోదావరి బేసిన్ వరకు యాత్ర
సాగునీటి కష్టాలను ఎండగట్టడమే లక్ష్యం



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బస్సుయాత్రకు సిద్ధమవుతున్నారు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. నవంబర్ 11 నుంచి 14వ తేదీ మధ్య రెండు రోజుల పాటు కేటీఆర్ బస్సు యాత్ర చేపడతారని తెలిపారు. మేడిగడ్డ నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్ర, గోదావరి పరీవాహక ప్రాంతంలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల మీదుగా సాగుతుందని వివరించారు. ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిని పరిశీలిస్తూ, మిగతా 2లో..

మెట్రోకు నిధుల జోరు

ఫేజ్-2కు రూ.150 కోట్లు
రుణాల పద్దు కింద రూ.125 కోట్లు
పరిపాలనా ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
ఫేజ్-2 అధ్యయనాలు, సర్వేలకు నిధుల వినియోగం
శంషాబాద్ విమానాశ్రయానికి మెట్రో అనుసంధానం ప్రతిపాదన
ఎయిర్‌పోర్టు నుంచి పాతబస్తీ వరకు
మెట్రో రెండో దశకు ఊతం



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : హైదరాబాద్‌లో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి పరిష్కారం చూపడంతో పాటు ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు సంబంధించి మిగతా 2లో..

ర్యాలీతో వ్యాపారం బంద్

రూ. 11వేల కోట్ల నష్టం
రామ్‌లీలా మైదానం చుట్టూ దుకాణాలు
మూతపడటంతో దెబ్బతిన్న వ్యాపారం
దుకాణాలను బీజేపీనే బలవంతంగా మూయించిందని రాహుల్ గాంధీ ఆరోపణ



న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి : రాజధాని ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిన్న 'ఇండియా' కూటమి నిర్వహించిన ర్యాలీ కారణంగా తమకు రూ.11,000 కోట్ల మేర భారీ వ్యాపార నష్టం వాటిల్లిందని ఢిల్లీ వ్యాపార సంఘాలు ఆరోపించాయి. పండుగల సీజన్‌లో ఈ ర్యాలీ నిర్వహించడం వల్ల వ్యాపారం పూర్తిగా దెబ్బతిన్నదని ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ (సీటీఐ) ఒక ప్రకటనలో ఆవేదన మిగతా 2లో..

కదంతొక్కిన కాషాయ శ్రేణులు




(మొదటి పేజీ తరువాయి)
అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు. సుమారు 1.5 కిలోమీటర్ల మేర సాగే ఈ పాదయాత్ర మొజాంజాహీ మార్కెట్ వద్ద ముగియనుంది. అక్కడ జరిగే కార్నర్ మీటింగ్‌లో అమిత్ షా ప్రసంగించనున్నారు. ఢిల్లీలో ఆదివారం 'ఇండియా' కూటమి నిర్వహించిన ర్యాలీలో బీజేపీపై చేసిన విమర్శలకు ఆయన ఇక్కడ దీటైన సమాధానం ఇచ్చే అవకాశం ఉంది. పాదయాత్రకు ముందు, కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకుని అమిత్ షా సోషల్ మీడియా వేదికగా తీవ్ర విమర్శలు చేశారు. "వరుస ఓటములతో కుంగిపోయిన కాంగ్రెస్, ఇప్పుడు అరాచక చర్యలతో ప్రజాస్వామ్యాన్ని హత్య చేసి అయినా సరే అధికారాన్ని దక్కించుకోవాలని చూస్తోంది. కాంగ్రెస్ కుట్రపూరిత ప్రయత్నాల నుంచి మన ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకే ఈ మహా పాదయాత్రలో పాల్గొంటున్నాను" అని ఆయన 'ఎక్స్'లో పేర్కొన్నారు. నగర పర్యటనలో భాగంగా, తొలుత అమిత్ షా చారిత్రక చార్మినార్ వద్ద ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఇతర బీజేపీ నేతలు ఘన స్వాగతం పలికారు. పాదయాత్ర నేపథ్యంలో బషీర్‌బాగ్, నాంపల్లి, అబిడ్స్, కోఠి, అఫ్జల్‌గంజ్ సహా పలు ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించి, వాహనాలను దారి మళ్లించారు.

ర్యాలీతో వ్యాపారం బంద్

(మొదటి పేజీ తరువాయి)
వ్యక్తం చేసింది. సీటీఐ ఛైర్మన్ బ్రిజేష్ గోయల్ మాట్లాడుతూ... నిన్న జరిగిన ర్యాలీ వల్ల ఢిల్లీకి ప్రత్యక్షంగా రూ.11,000 కోట్ల నష్టం వాటిల్లిందని అంచనా వేశారు. ఇందులో రిటైల్, హోల్‌సేల్ వ్యాపారం ద్వారా రూ.8,800 కోట్లు, రవాణా, లాజిస్టిక్స్ రంగంలో రూ.1,500 కోట్లు, హాస్పిటాలిటీ, పర్యాటక రంగంలో రూ.500 కోట్ల నష్టం జరిగిందని వివరించారు. రామ్‌లీలా మైదానానికి 5 కిలోమీటర్ల పరిధిలోని చాందినీ చౌక్, కన్నాట్ ప్లేస్, కరోల్ బాగ్, సదర్ బజార్ వంటి ప్రధాన మార్కెట్లలోని సుమారు 2.5 లక్షల దుకాణాలు పూర్తిగా మూతపడ్డాయని సీటీఐ పేర్కొంది. దీనివల్ల దాదాపు 20 లక్షల మంది రోజువారీ కార్మికులు, వీధి వ్యాపారులు ఉపాధి కోల్పోయారని, వారికి రూ.200 కోట్ల మేర నష్టం వాటిల్లిందని తెలిపింది.

మరోవైపు, ఈ ఆరోపణలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించారు. బీజేపీ ప్రభుత్వమే బలవంతంగా దుకాణాలను మూయించిందని ఆయన ఆరోపించారు. ర్యాలీకి వచ్చిన వారు స్థానిక వ్యాపారులకు మద్దతుగా షాపింగ్ చేయాలని తాము కోరామని, కానీ బీజేపీ ప్రభుత్వం అన్ని దుకాణాలను మూయించేసిందని ఒక వీడియోలో విమర్శించారు.

ఇంధన భద్రతకు గ్రీన్ ఎనర్జీ కవచం!



(మొదటి పేజీ తరువాయి)
అభివృద్ధి చేసుకోకపోయి ఉంటే పరిస్థితి అత్యంత దారుణంగా ఉండేదని ఆయన హెచ్చరించారు. ఢిల్లీలో జరిగిన 'భారత్ రెన్యూవబుల్ ఎనర్జీ సమ్మిట్ అండ్ ఎక్స్‌పో'లో ప్రధాని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ప్రపంచమంతా ఎనర్జీ షాక్ గురించి చర్చిస్తున్న వేళ, మన అభివృద్ధి ప్రయాణంలో గ్రీన్ ఎనర్జీ ప్రాముఖ్యత మరింత పెరిగిందన్నారు. ప్రస్తుతం సౌర, పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి రంగాల్లో భారత్ ప్రపంచంలోనే అగ్రగామి మూడు దేశాల్లో ఒకటిగా నిలిచిందని మోదీ గర్వంగా ప్రకటించారు. ఈ స్వచ్ఛ ఇంధన విజయాల అనుభవాన్ని ప్రపంచ దేశాలతో పంచుకోవడానికి భారత్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని వివరించారు.

అన్నదాతలను ఇంధనదాతలుగా మారుస్తాం: మోదీ

గృహ వినియోగదారులకు సౌరశక్తిని చేరువ చేయడంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అద్భుత ఫలితాలు ఇస్తున్నాయని ప్రధాని తెలిపారు. ప్రతి నెలా దాదాపు లక్ష గృహాలు ఈ సోలార్ మిషన్‌లో భాగస్వామ్యమవుతున్నాయని చెప్పారు. దీనివల్ల వేలాది కుటుంబాలు జీరో కరెంట్ బిల్లులను అందుకుంటూ ఆర్థికంగా లబ్ధి పొందుతున్నాయని గుర్తుచేశారు.

వ్యవసాయ రంగంలోనూ సౌరశక్తి వినియోగాన్ని పెద్ద ఎత్తున విస్తరిస్తున్నామని ప్రధాని తెలిపారు. పొలాలను సోలార్ పవర్‌తో అనుసంధానించడమే కాకుండా, రైతులకు అదనపు ఆదాయ వనరులను సృష్టించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. 'అన్నదాతలు ఇకపై ఇంధనదాతలుగా మారాలి' అనేదే తన ప్రధాన సంకల్పమని స్పష్టం చేశారు.

స్వచ్ఛమైన వంట ఇంధన కార్యక్రమాల అమలులో భారత్ చూపిన వేగం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. దేశంలో ఉన్న బలమైన రాజకీయ, విధానపరమైన స్థిరత్వం కారణంగానే ప్రపంచవ్యాప్త పెట్టుబడులకు భారత్ ప్రధాన ఆకర్షణగా మారిందని చెప్పారు. గ్లోబల్ ఇన్వెస్టర్లకు మన దేశం అపరిమిత అవకాశాల గని అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

ఆరు గ్యారెంటీలపై అమిత్ షా గురి!

(మొదటి పేజీ తరువాయి)



ఈ పాదయాత్రను నిర్వహించింది. బషీర్‌బాగ్‌లోని నిజాం కాలేజీ ఎదురుగా ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి ప్రారంభమైన యాత్ర అబిడ్స్ మీదుగా మొజంజాహీ మార్కెట్ వరకు సాగింది. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అమిత్ షా ప్రసంగించారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై కాంగ్రెస్, ఇండియా కూటమి చేస్తున్న విమర్శలకు బీజేపీ ఇచ్చిన ప్రతివ్యూహంలో భాగంగా జరిగింది.

ఈవీఎంలపై రాహుల్ గాంధీ చేస్తున్న విమర్శలపైనా అమిత్ షా స్పందించారు. ఈవీఎంల వల్లే ఎన్నికల్లో అక్రమాలు జరుగుతున్నాయన్నది కాంగ్రెస్ వాదన అయితే, తెలంగాణలో కాంగ్రెస్ ఎలా గెలిచిందని ప్రశ్నించారు. కేరళం, హిమాచల్‌ప్రదేశ్‌లో ఆ పార్టీ విజయాలు ఎలా సాధ్యమయ్యాయని నిలదీశారు. ప్రధానిగా మోదీ 12 ఏళ్లు పూర్తి చేసుకున్నారని, ఆయన పాలనపై ఎలాంటి అవినీతి ఆరోపణలు లేవని అన్నారు. మోదీ ఇచ్చిన హామీలు అమలయ్యాయని పేర్కొంటూ, తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు మాత్రం అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు.

దేశంలోని అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారం కోల్పోతోందని అమిత్ షా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీని కాపాడటం రాహుల్ గాంధీ వల్ల సాధ్యం కాదన్నారు. తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

అంతకుముందు సోమవారం మధ్యాహ్నం అమిత్ షా బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు సహా పలువురు పార్టీ నేతలు ఆయనకు స్వాగతం పలికారు. అక్కడి నుంచి చార్మినార్ సమీపంలోని భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. కిషన్‌రెడ్డి, రాంచందర్‌రావుతో పాటు ఎంపీ రఘునందన్‌రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అనంతరం ఐటీసీ కాకతీయ హోటల్‌కు చేరుకున్న అమిత్ షా అక్కడ భోజన విరామం తీసుకున్నారు. పార్టీ ముఖ్య నేతలతో పాటు పలువురు ప్రముఖులతోనూ సమావేశమయ్యారు. అనంతరం ప్రారంభమైన పాదయాత్రలో కిషన్‌రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, రాంచందర్‌రావు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ పాదయాత్రకు 'లోకతంత్ర బచావో – అరాచకత హటావో' (ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం – – అరాచకవాదాన్ని అంతం చేద్దాం) అనే పేరు పెట్టింది. ఢిల్లీలో నిన్న కాంగ్రెస్, ఇండియా కూటమి నేతలు నిర్వహించిన 'ఓట్ చోరీ' వ్యతిరేక ర్యాలీకి ప్రతిగా, ఎస్ఐఆర్‌పై విపక్షాలు చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని బీజేపీ నేతలు ప్రకటించారు. హైదరాబాద్ పాదయాత్రతో పాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ ప్రణాళిక రూపొందించింది.

ఖేలో ఇండియా.. శాశ్వత క్రీడా వేదికలకు పునాది!

(మొదటి పేజీ తరువాయి)
యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే క్రీడల హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో ఈ పోటీలను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఒలింపిక్స్‌లో పతకాలు సాధించడమే దీర్ఘ కాలిక లక్ష్యంగా అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, ప్రపంచస్థాయి క్రీడా శిక్షణను తెలంగాణ యువ క్రీడాకారులకు అందించేందుకు ఈ పోటీలు ఒక గొప్ప అవకాశంగా మలుచుకోవడం ప్రభుత్వ ఉద్దేశమని ఈ సందర్భాంగా సీఎం అన్నారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లకు సంబంధించిన అన్ని వనరులను ఖేలో ఇండియా పోటీలకు సైతం ఉపయోగించుకునేలా సమాంతరంగా ఖేలో ఇండియా పోటీల ఏర్పాట్లు చెయ్యాలని సీఎం సూచించారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ లో క్రీడలు, క్రీడాభివృద్ధికి సంబంధించిన పెట్టుబడుల ఆకర్షణ కూడా ఒక భాగం అయినందున అధికారులందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి వారిని అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలన్నారు. అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో క్రీడా ప్రాంగణాలను తీర్చిదిద్ది



ఖేలో ఇండియా పోటీల తర్వాత కూడా అవి గొప్ప క్రీడా వనరులుగా ఉపయోగపడేలా చూడాలన్నారు. ఏర్పాట్లలో నాణ్యతా ప్రమాణాల లోపం లేకుండా పటిష్ట చర్యలు తీసుకునే విధంగా గ్రూప్–1 స్థాయి అధికారులకు ఏర్పాట్ల నుంచి క్రీడలు ముగిసే వరకు పర్యవేక్షణా బాధ్యతలు అప్పగించాలన్నారు. వివిధ జిల్లాల్లో జరగనున్న పోటీలకు సంబంధించి ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం ఆయా చోట్ల స్థానికంగా పనిచేస్తున్న ట్రైనీ అధికారులు, గ్రూప్–1 అధికారులను నియమించాలన్నారు. క్రీడాకారులకు ఆహారం, వసతి సౌకర్యాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. ప్రతి వారం ఏర్పాట్ల పురోగతిపై సమాచారమివ్వాలన్నారు. కాగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో క్రీడా పోటీల్లో జరిగిన పరిణామాలు నివృత్తి కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత ప్రభుత్వ పాలనలో క్రీడలకు కొన్ని చోట్ల చేపట్టిన మౌలిక సదుపాయాల పనులు క్రీడా పోటీలు ముగిసిన కొన్నేళ్ళలోనే విచ్ఛిన్నం అయ్యాయని గుర్తు చేశారు.

ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో క్రీడా పోటీల ప్రారంభ, ముగింపు వేడుకల్లో అనవసరమైన ఆడంబరాలకు తావు లేకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. డిసెంబరు 11 నుంచి 22 వరకు జరిగే ఖేలో ఇండియా క్రీడా పోటీలకు దేశవ్యాప్తంగా వేలాది మంది యువ క్రీడాకారులు పాల్గొననున్నారు. ఏడు వేలకు పైగా యువ క్రీడాకారులతో పాటు సుమారు రెండు వేల మంది కోచింగ్ సిబ్బంది, అధికారులు రాష్ట్రానికి రానున్నారు. రాష్ట్రంలో హైదరాబాద్ సహా 6 నగరాల్లో 20 చోట్ల 27 రకాల క్రీడా పోటీలు, ఒక డెమో పోటీ నిర్వహించనున్నారు. తెలంగాణ కర్రసాము క్రీడను కూడా ఆతిధ్య రాష్ట్ర కోటాలో ఖేలో ఇండియా క్రీడల్లో చేర్చే విధంగా వెంటనే కార్యాచరణ చేపట్టాలని సీఎం సూచించారు. ఈ పోటీల్లో తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహించే క్రీడాకారులు సత్తా చాటే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు తెలిపారు. ఇప్పటికే వివిధ జిల్లాల్లో ఖేలో ఇండియా శిబిరాల్లో క్రీడాకారులు శిక్షణ పొందుతున్నారు. వివిధ క్రీడల పోటీల నిర్వహణ కోసం 20 వేదికల్లో చేపడుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులు వివరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం సలహాదారు కె. రామకృష్ణా రావు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ (స్పోర్ట్స్) వాణీ ప్రసాద్, స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోనిబాలా దేవి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

లక్ష మంది విద్యార్థులకు ఉచితంగా ఏఐ క్లౌడ్ శిక్షణ

(మొదటి పేజీ తరువాయి)
ఇనిషియేటివ్'లో భాగంగా అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్) సహకారంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో టాస్క్, ఏడబ్ల్యూఎస్ మధ్య ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 643 టాస్క్ అనుబంధ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా వివిధ సాంకేతిక అంశాల్లో శిక్షణ అందిస్తామని తెలిపారు.

ఏఐ, మెషిన్ లెర్నింగ్‌లో ప్రత్యేక శిక్షణ

విద్యార్థులకు ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా ఇంజినీరింగ్, మెషిన్ లెర్నింగ్, జనరేటివ్ ఏఐ తదితర అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు మంత్రి వివరించారు. కేవలం థియరీకే పరిమితం కాకుండా ప్రత్యక్షంగా ప్రాక్టికల్స్ చేసేందుకు ఏడబ్ల్యూఎస్ క్లౌడ్ కన్సోల్ సదుపాయాన్ని కల్పించనున్నట్లు చెప్పారు. ఇంజినీరింగ్, సైన్స్ విద్యార్థులతో పాటు ఆర్ట్స్, కామర్స్ వంటి నాన్–స్టెమ్ కోర్సుల విద్యార్థులకూ ప్రత్యేక లెర్నింగ్ ట్రాక్‌లు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. తద్వారా విభిన్న విద్యా నేపథ్యాలున్న విద్యార్థులు సైతం ఏఐ, క్లౌడ్ టెక్నాలజీలపై నైపుణ్యాలు పెంచుకునే అవకాశం ఉంటుందన్నారు.

ఏడాది పాటు 900కు పైగా డిజిటల్ కోర్సులు ఉచితం

ఈ కార్యక్రమంలో చేరిన ప్రతి విద్యార్థికి ఏడబ్ల్యూఎస్ స్కిల్ బిల్డర్ ద్వారా 900కు పైగా డిజిటల్ కోర్సులను ఏడాది పాటు ఉచితంగా వినియోగించుకునే అవకాశం కల్పించనున్నట్లు శ్రీధర్ బాబు తెలిపారు. అంతర్జాతీయ స్థాయి సర్టిఫికేషన్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు డిస్కౌంట్ వోచర్లు కూడా అందించనున్నట్లు చెప్పారు. అంతేకాకుండా సాంకేతిక నిపుణులతో ఇండస్ట్రీ కనెక్ట్ సెషన్లు, హ్యాకథాన్‌లు నిర్వహించి విద్యార్థులకు పరిశ్రమలతో అనుసంధానం కల్పించనున్నట్లు వివరించారు. ఈ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న అర్హులైన విద్యార్థులకు టాస్క్ ఆధ్వర్యంలో ప్రత్యేక జాబ్ మేళాలు నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. విద్యార్థులకు శిక్షణ అందించడంతో పాటు ఆయా కళాశాలల్లోని అధ్యాపకులకు కూడా ఏఐ, క్లౌడ్ టెక్నాలజీల్లో ప్రపంచస్థాయి శిక్షణ కల్పించనున్నట్లు తెలిపారు.

తెలంగాణ ప్రగతికి ఐఆర్‌సీ గ్లోబల్ వేదిక!

(మొదటి పేజీ తరువాయి)
ఆదేశించారు. సోమవారం డా.బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఆర్ అండ్ బీ శాఖ ఉన్నతాధికారులతో సుమారు మూడున్నర గంటల పాటు సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న రోడ్ల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, ఎలాంటి జాప్యం లేకుండా పనులను వేగవంతం చేయాలని సూచించారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రధాన ఆస్పత్రుల పనులపైనా మంత్రి ప్రత్యేకంగా సమీక్షించారు. ఆల్వాల్ టిమ్స్ ఆస్పత్రి, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణ పనులను వేగవంతం చేసి, ఈ ఏడాదిలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అలాగే ఉస్మానియా జనరల్ ఆస్పత్రి,నిమ్స్ విస్తరణ, నూతన హైకోర్టు భవన నిర్మాణాలను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

ప్రజలకు మెరుగైన రవాణా, వైద్య సదుపాయాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందుకు సంబంధించిన ప్రతి ప్రాజెక్టును అధికారులు ప్రత్యేక శ్రద్ధతో ముందుకు తీసుకెళ్లాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ నెల 19 నుంచి 22వ తేదీ వరకు హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై మంత్రి ప్రత్యేకంగా సమీక్షించారు. అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సదస్సు నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను వివరించగా, మంత్రి పలు కీలక సూచనలు చేశారు.

కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని సదస్సును ఘనంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు కేంద్ర మంత్రులు, సహాయ మంత్రులు, వివిధ రాష్ట్రాల రోడ్లు, భవనాల శాఖ మంత్రులు, దేశంలోని వివిధ ప్రాంతాల ప్రతినిధులు, అంతర్జాతీయ డెలిగేట్లు, ఇంజినీరింగ్ రంగ నిపుణులు హాజరుకానున్నారని పేర్కొన్నారు.

తెలంగాణకు దక్కిన ఈ ప్రతిష్ఠాత్మక అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, ఐఆర్‌సీని కేవలం సాంకేతిక సదస్సుకే పరిమితం చేయకుండా రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడుల అవకాశాలను దేశ, అంతర్జాతీయ స్థాయిలో పరిచయం చేసే వేదికగా మలచాలని మంత్రి సూచించారు. రహదారుల అభివృద్ధి, ఆధునిక నిర్మాణ సాంకేతికత, మౌలిక వసతుల కల్పనలో తెలంగాణ సాధిస్తున్న పురోగతిని ప్రతినిధులకు వివరించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

ఐఆర్‌సీ సదస్సుకు హాజరయ్యే అతిథులకు తెలంగాణ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, పర్యాటక ప్రాంతాలను పరిచయం చేసేలా హైటెక్స్



ప్రాంగణంలో సుమారు 400 ఎగ్జిబిషన్ స్టాళ్లతో పాటు ప్రత్యేకంగా 'తెలంగాణ పెవిలియన్' ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, భారీ మౌలిక వసతుల ప్రాజెక్టులు, పెట్టుబడుల అవకాశాలను కూడా ఈ పెవిలియన్‌లో ప్రదర్శించాలని సూచించారు.

నాలుగు రోజుల పాటు జరిగే సదస్సులో ప్రతిరోజూ తెలంగాణ ఆత్మగౌరవం, సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ప్రత్యేక కళా ప్రదర్శనలు నిర్వహించాలని తెలిపారు. ప్రతిరోజూ కనీసం గంట పాటు తెలంగాణ కళాకారుల ప్రదర్శనలు ఉండేలా చూడాలని, అతిథులకు రాష్ట్ర ప్రత్యేకతను గుర్తు చేసేలా తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే జ్ఞాపికలు అందించాలని సూచించారు. సదస్సులో జరిగే ముఖ్య కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రత్యక్ష ప్రసారం చేసేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

అంతేకాకుండా, పర్యాటక శాఖ సమన్వయంతో సదస్సుకు వచ్చే అతిథులు తెలంగాణలోని ప్రముఖ దేవాలయాలు, చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. తెలంగాణ ఆధ్యాత్మిక, చారిత్రక, పర్యాటక వైభవాన్ని అతిథులకు పరిచయం చేసేలా పర్యటన కార్యక్రమాలను రూపొందించాలని ఆదేశించారు. ఐఆర్‌సీ సదస్సుపై దేశవ్యాప్తంగా విస్తృత ప్రచారం చేపట్టాలని మంత్రి సూచించారు. హైదరాబాద్ విమానాశ్రయం, మెట్రో స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ఇతర ప్రధాన ప్రజా రవాణా కేంద్రాల్లో ఆకర్షణీయమైన హోర్డింగులు, ప్రత్యేక విజువల్ ప్రకటనలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఢిల్లీ, ముంబై, బెంగళూరు నగరాల్లోని విమానాశ్రయాలు, మెట్రో స్టేషన్లలోనూ ఐఆర్‌సీ సదస్సుతో పాటు తెలంగాణ అభివృద్ధిని పరిచయం చేసేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, సోషల్ మీడియా వేదికలను సమర్థంగా వినియోగించుకొని సదస్సుకు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో డిసెంబర్‌లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న ప్రతిష్ఠాత్మక 'ఇన్వెస్ట్ తెలంగాణ' గ్లోబల్ సమ్మిట్‌కు 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ ప్రీ–సమ్మిట్‌గా నిలవాలని మంత్రి ఆకాంక్షించారు.

ఐఆర్‌సీకి హాజరయ్యే కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల మంత్రులు, అంతర్జాతీయ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు తెలంగాణలో ఉన్న అపారమైన పెట్టుబడి అవకాశాలను వివరించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశ్రామిక అనుకూల వాతావరణం, రవాణా సదుపాయాలు, భవిష్యత్ ప్రాజెక్టులను వారికి పరిచయం చేయాలని తెలిపారు.

ఐఆర్‌సీకి వచ్చే ప్రతి ప్రతినిధికి తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అనుకూల పరిస్థితులపై అవగాహన కల్పించాలని, ఈ వేదిక ద్వారా రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగ అవకాశాలు తీసుకురావడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. తెలంగాణ ఆతిథ్యానికి ప్రతిబింబంగా ఏర్పాట్లు ఉండాలన్నారు.

వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే మంత్రులు, ఐఏఎస్ అధికారులు, ఇంజనీరింగ్ నిపుణులు, అంతర్జాతీయ ప్రతినిధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వసతి, రవాణా, ఆహారం, భద్రత, ఆతిథ్య ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని మంత్రి ఆదేశించారు. తెలంగాణ సంస్కృతి,

సంప్రదాయాలు ఉట్టిపడేలా స్వాగత కార్యక్రమాలు నిర్వహించాలని, అతిథులకు రాష్ట్ర ఆతిథ్య ప్రత్యేకత తెలిసేలా ప్రతి ఏర్పాటును రూపొందించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఐఆర్‌సీ సదస్సు విజయవంతం కావడం కేవలం ఆర్ అండ్ బీ శాఖకు సంబంధించిన అంశం మాత్రమే కాదని, ఇది తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టతో పాటు భవిష్యత్ పెట్టుబడుల ఆకర్షణకు సంబంధించిన కీలకమైన అవకాశమని మంత్రి పేర్కొన్నారు. దేశ, అంతర్జాతీయ స్థాయి ప్రతినిధులు తెలంగాణ నుంచి మంచి అనుభూతితో తిరిగి వెళ్లేలా అన్ని ఏర్పాట్లు ఉండాలని, ఈ సదస్సు ద్వారా తెలంగాణ అభివృద్ధి, సంస్కృతి, పెట్టుబడుల సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ శాఖ కార్యదర్శి ఇలంబర్తి, స్పెషల్ సెక్రటరీ గంగాధర్, మోర్త్ రీజినల్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్, ఎన్‌హెచ్ఏఐ రీజినల్ ఆఫీసర్ శివశంకర్, ఆర్ అండ్ బీ చీఫ్ ఇంజనీర్లు లింగారెడ్డి (అడ్మిన్), బి.వి.రావు, వసంత్ నాయక్, ధర్మారెడ్డి, నర్సింగ్‌రావు, రాజేందర్, రాజేశ్వర్‌రెడ్డితో పాటు పలువురు ఉన్నతాధికారులు, ఇంజనీర్లు,పలువురు పాల్గొన్నారు.

11 నుంచి కేటీఆర్ బస్సు యాత్ర



(మొదటి పేజీ తరువాయి)
రైతుల ఇబ్బందులను ఆధారాలతో ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు.

మరోవైపు, తెలంగాణ ఉద్యమంలో చారిత్రక ఘట్టమైన దీక్షా దివస్‌ను పురస్కరించుకుని నవంబర్ 29న భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించినట్లు గంగుల తెలిపారు. 2009లో కేసీఆర్‌ను అరెస్టు చేసిన అలుగునూరు లేదా నుస్తులాపూర్ ప్రాంతంలో ఈ సభను ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ సభకు సుమారు 50 వేల మంది ప్రజలను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

మెట్రోకు నిధుల జోరు

(మొదటి పేజీ తరువాయి)
నిధులు మంజూరు చేస్తూ పరిపాలనా ఉత్తర్వులు జారీ చేసింది. రెండో దశ (ఫేజ్–2) పనుల కోసం రూ.150 కోట్లు, ప్రభుత్వ రుణాల పద్దు కింద మరో రూ.125 కోట్లు కేటాయించింది.

నగరంలో పెరుగుతున్న జనాభా, ఐటీ, పారిశ్రామిక రంగాల విస్తరణకు అనుగుణంగా మెట్రో నెట్‌వర్క్‌ను శివారు ప్రాంతాలకు విస్తరించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. తాజా నిధులతో ఫేజ్–2కు సంబంధించిన సాధ్యాసాధ్యాల అధ్యయనాలు, ప్రాథమిక పనులు, ప్రతిపాదిత కారిడార్ల సర్వేలు వేగవంతం కానున్నాయి.

రెండో దశలో శంషాబాద్ విమానాశ్రయం, ఐటీ హబ్ పరిధిలోని రాయదుర్గం–కోకాపేట, పాతబస్తీ పరిధిలోని ఎంజీబీఎస్–చంద్రాయణగుట్టతో పాటు ఇతర శివారు ప్రాంతాలను కలిపే కారిడార్లను ప్రతిపాదించారు.

మరోవైపు ప్రభుత్వ రుణాల పద్దు కింద కేటాయించిన రూ.125 కోట్లతో మెట్రో ప్రాజెక్టు నిర్వహణ, ఆర్థిక బకాయిలకు సంబంధించిన అవసరాలను సమతుల్యం చేయాలని భావిస్తున్నారు. ఈ నిధుల కేటాయింపుతో ఫేజ్–2 పనులకు సంబంధించిన తదుపరి చర్యలు ముందుకు సాగనున్నాయి.

క్లీన్..ట్రాఫిక్ ఫ్రీ సిటీగా హైదరాబాద్



(మొదటి పేజీ తరువాయి)
అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. నిర్లక్ష్యం వహించినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిర్మాణ వ్యర్థాల తరలింపునకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని చెప్పారు. మున్సిపల్ పరిధిలోని వివిధ ఇన్ఫ్రాస్ట్రియల్ ఏరియాల్లో చెత్త సేకరణకు ఐలా అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. నగరంలో నిర్మాణ పనులు, పార్కుల నిర్వహణ, ల్యాండ్ స్కేపింగ్, గార్డెనింగ్ తో పాటు ఇతర పనులకు ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని సరఫరా చేసే ఉద్దేశంతో గ్రీన్ ట్యాంకర్స్ ను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని సీఎం అధికారుకు సూచించారు. నిర్మాణ రంగం, గ్రీనరీ మెయింటెనెన్స్, పార్కుల అభివృద్ధి వంటి అవసరాలకు తాగునీటిని ఉపయోగిస్తున్నారని, దీనికి బదులుగా ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని వినియోగించడం ద్వారా తాగునీటిని ఆదా చేయవచ్చని సీఎం అభిప్రాయపడ్డారు. అందుకే జలమండలి తొలివిడతలో 19 మురుగునీటి శుద్ధి కేంద్రాల (ఎస్టీపీ) నుంచి 28 గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ద్వారా సేవలు అందుబాటులోకి తీసుకొచ్చిందని గుర్తు చేశారు. జీహెచ్ఎంసీతో పాటు సీఎంసీ, ఎంఎంసీ పరిధిలో గ్రీన్ వాటర్ సరఫరాను మరింత విస్తరించాలని సీఎం సూచించారు. నగరంలో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టి ట్రాఫిక్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సిగ్నల్ ఫ్రీ వ్యవస్థను తీసుకురావడానికి అవసరమైన చోట అండర్‌పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్‌లను నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. సాధ్యమైనంత వరకు సిగ్నళ్ల వద్ద ట్రాఫిక్ నిలిచిపోకుండా వాహనాల రాకపోకలు నిరంతరాయంగా కొనసాగేలా చూడాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సైబరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ జి. సృజన, తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

77 షట్టర్ల సముదాయంలో ఒక్కటే వేలం...!

మిగతా దుకాణాల సంగతేంటి?

గడువు ముగిసిన లీజులపై మౌనం ఎందుకు?

ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందా?

ఒక్క షట్టర్‌కే బహిరంగ వేలం నిర్వహించడంపై ప్రజల్లో ప్రశ్నలు





పటాన్‌చెరు, అక్షిత ప్రతినిధి :

ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ, ప్రజాధనం సక్రమ వినియోగం, ప్రభుత్వ ఆదాయాన్ని పెంపొందించడం అధికారుల ప్రధాన బాధ్యత. కానీ పటాన్‌చెరు మండల ప్రజా పరిషత్ పరిధిలోని దుకాణాల సముదాయం వ్యవహారం మాత్రం పలు ప్రశ్నలకు తావిస్తోంది. 77 షట్టర్లు ఉన్న ఈ దుకాణాల సముదాయంలో బహిరంగ వేలం నిర్వహించేందుకు కేవలం ఒక్క షట్టర్‌నే ప్రకటించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మిగతా దుకాణాల సంగతేంటి? వాటికి గతంలో కేటాయించిన లీజుల గడువు ముగిసిన.. పాత అద్దెదారులే కొనసాగుతున్నారు. ఖాళీగా ఉన్న దుకాణాలు ఎన్ని? వాటికి ఎందుకు వేలం నిర్వహించడం లేదు? ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం పూర్తిస్థాయిలో వస్తోందా? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఇటీవల ఈ దుకాణాల సముదాయానికి సంబంధించిన వ్యవహారాలపై పలు అంశాలను వెలుగులోకి తీసుకొస్తూ అక్షిత తెలుగు దిన పత్రికలో వార్త ప్రచురితమయింది. ముఖ్యంగా దుకాణాల అద్దెలు, లీజుల గడువు, అద్దె పెంపుదల, వేలం నిర్వహణ, ప్రభుత్వ ఆదాయం వంటి అంశాలపై గతంలోనే ప్రశ్నలు లేవనెత్తబడ్డాయి.

అయినప్పటికీ తాజాగా విడుదలైన జిల్లా గెజిట్ ప్రకటనలో కేవలం ఒకే ఒక్క షట్టర్‌ను వేలానికి ప్రకటించడం మరోసారి అధికారుల నిర్ణయాలపై చర్చకు దారితీస్తోంది.

ఒక్క షాప్ నంబర్ 22 మాత్రమే వేలానికి

సంగారెడ్డి జిల్లా గెజిట్‌లో జీవో.నెంబర్ 33 పేరుతో 26 అక్టోబర్ 2026 తేదీన ప్రచురించిన అధికారిక ప్రకటన ప్రకారం పటాన్‌చెరు మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలోని షాప్ నంబర్ 22ను బహిరంగ వేలం ద్వారా కేటాయించేందుకు అధికారులు ప్రకటన విడుదల చేశారు. ఈ దుకాణం విస్తీర్ణం 96 చదరపు అడుగులుగా పేర్కొన్నారు. దానికి రూ.3 లక్షల సెక్యూరిటీ డిపాజిట్, నెలవారీ కనీస అద్దె రూ.9,000, (ఈఎండి) కింద రూ.20,000గా నిర్ణయించారు. 05 నవంబర్ 2026 సాయంత్రం 5 గంటలలోపు (ఈఎండి) చెల్లించాలని, 06 నవంబర్ 2026 మధ్యాహ్నం 3 గంటలకు బహిరంగ వేలం నిర్వహించాలని ప్రకటనలో పేర్కొన్నారు. మొత్తం దుకాణాల సముదాయంలో ఒకే ఒక్క షట్టర్‌ను వేలానికి తీసుకురావడానికి కారణమేంటి? మిగతా షట్టర్లకు సంబంధించి అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకున్నారు? వాటి లీజు ఒప్పందాల పరిస్థితి ఏమిటి? ఒక దుకాణానికి వేలం నిర్వహించడం ద్వారా ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ పూర్తవుతుందా?

మిగతా 76 షట్టర్ల పరిస్థితి ఏమిటి?

సుమారు 77 షట్టర్లు ఉన్నాయని చెబుతున్న ఈ సముదాయంలో ఒక్క షట్టర్ మినహా మిగతా దుకాణాల వివరాలను కూడా ప్రజలకు అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఉంది. ప్రతి దుకాణానికి సంబంధించిన కేటాయింపు తేదీ, లీజు ఒప్పందం, అద్దె మొత్తం, ఒప్పంద గడువు, ప్రస్తుతం అద్దె చెల్లిస్తున్న వారి వివరాలు, బకాయిలు, ఖాళీగా ఉన్న దుకాణాల వివరాలు అధికారికంగా వెల్లడించాలి. ముఖ్యంగా లీజు గడువు ముగిసిన దుకాణాల విషయంలో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? గడువు ముగిసిన వెంటనే నిబంధనల ప్రకారం కొత్త వేలం నిర్వహించారా? లేక పాత అద్దెదారులే కొనసాగుతున్నారా? కొనసాగుతున్నట్లయితే ఏ అధికారిక అనుమతితో కొనసాగిస్తున్నారు? వారికి సంబంధించిన ఒప్పందాల పొడిగింపు ఉత్తర్వులు ఉన్నాయా? ఇవన్నీ ప్రజలకు తెలియాల్సిన విషయాలే. ఎందుకంటే ఇవి ప్రైవేటు వ్యక్తుల ఆస్తులు కావు. ప్రజాధనంతో నిర్వహించబడుతున్న మండల ప్రజా పరిషత్‌కు చెందిన ఆస్తులు.

గతంలోనూ వెలుగులోకి వచ్చిన అద్దెల వ్యవహారం!

ఈ దుకాణాల సముదాయానికి సంబంధించి గతంలో ప్రచురితమైన వార్తల్లో కూడా అద్దెలు, షట్టర్ల కేటాయింపులు, లీజుల గడువు వంటి అంశాలపై ప్రశ్నలు లేవనెత్తబడ్డాయి. గతంలో మూడు సంవత్సరాల లీజు ఒప్పందాలు ఉండగా, కొన్ని దుకాణాల విషయంలో ఏడు సంవత్సరాల వరకు కొనసాగిన పరిస్థితులపై కూడా ప్రశ్నలు వెలువడ్డాయి. దుకాణాల అద్దెల నిర్ణయం, వాటి పెంపుదల, కొత్త వేలం నిర్వహణలో పారదర్శకతపై ప్రజల్లో సందేహాలు వ్యక్తమయ్యాయి. ఈ అంశాలకు సంబంధించి అధికారిక రికార్డుల ఆధారంగా స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులపై ఉంది. ఏ దుకాణానికి ఎప్పుడు లీజు ఇచ్చారు? ఎంతకాలానికి ఒప్పందం కుదిరింది? ఎప్పుడు గడువు ముగిసింది? గడువు ముగిసిన తర్వాత ఏ ఉత్తర్వుల ఆధారంగా కొనసాగించారు? అనే వివరాలు వెల్లడిస్తేనే వాస్తవ పరిస్థితి ప్రజలకు అర్థమవుతుంది.



ఒక్క షట్టర్‌కు రూ.9 వేల కనీస అద్దె.. మిగతా వాటికి ఎంత?

గెజిట్‌లో పేర్కొన్న షాప్ నంబర్ 22కు 96 చదరపు అడుగుల విస్తీర్ణానికి నెలవారీ కనీస అద్దె రూ.9,000గా నిర్ణయించారు. రూ.3 లక్షల డిపాజిట్, రూ.20 వేల (ఈఎండి) కూడా నిర్దేశించారు. మరి మిగతా దుకాణాల అద్దెలు ఎంత? వాటి విస్తీర్ణానికి అనుగుణంగా అద్దెలు నిర్ణయించారా? ప్రస్తుత మార్కెట్ ధరలకు అనుగుణంగా అద్దెలను సవరించారా? ఒకే సముదాయంలో ఉన్న దుకాణాలకు వేర్వేరు అద్దెలు ఉంటే వాటికి ప్రాతిపదిక ఏమిటి? అద్దెలను పెంచడానికి అధికారులు ఎప్పుడైనా సమీక్ష నిర్వహించారా?

ఈ ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది.

ఒకవేళ కొన్ని దుకాణాలకు మార్కెట్ ధర కంటే తక్కువ అద్దెలు వసూలు చేస్తున్నట్లయితే ప్రభుత్వానికి ఎంత ఆదాయ నష్టం జరుగుతోంది? అద్దె బకాయిలు ఉన్నట్లయితే వాటిని వసూలు చేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అద్దె చెల్లించని దుకాణదారులపై నోటీసులు జారీ చేశారా? బకాయిల వసూళ్లకు తీసుకున్న చర్యల వివరాలేమిటి? వేలం ఒక్కదానికేనా? మిగతా వాటికి నిబంధనలు వర్తించవా? ప్రభుత్వ ఆస్తులను కేటాయించేటప్పుడు పారదర్శకత, సమాన అవకాశాలు, నిబంధనల అమలు అత్యంత కీలకం. బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా అర్హులైన వారికి అవకాశం లభించడంతో పాటు ప్రభుత్వానికి పోటీ ఆధారంగా మెరుగైన ఆదాయం వచ్చే అవకాశం ఉంటుంది. అలాంటప్పుడు ఒకే ఒక్క షట్టర్‌కు బహిరంగ వేలం నిర్వహిస్తూ, మిగతా దుకాణాల విషయంలో ఎలాంటి విధానం అనుసరిస్తున్నారు? అన్ని దుకాణాల లీజు గడువులు ఒకేసారి ముగియలేదా? వేర్వేరు తేదీల్లో ముగిసినట్లయితే వాటి వివరాలను ఎందుకు వెల్లడించడం లేదు? గడువు ముగిసిన దుకాణాలకు విడతలవారీగా వేలం నిర్వహించడానికి కార్యాచరణ సిద్ధం చేశారా? లేక ఒక షట్టర్‌కు మాత్రమే వేలం నిర్వహించి మిగతా వాటి విషయాన్ని పక్కనపెట్టారా?

ఇది పట్టణవాసులకు సమాధానం చెప్పాల్సిన ప్రశ్న

ప్రభుత్వ ఆదాయం పెంచాల్సిన బాధ్యత అధికారులదే! మండల ప్రజా పరిషత్‌కు చెందిన వాణిజ్య దుకాణాల సముదాయం ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే ఆస్తి. ఈ ఆస్తి ద్వారా వచ్చే అద్దెలు, డిపాజిట్లు, వేలం ద్వారా లభించే ఆదాయం అన్నీ అధికారిక ఖాతాల్లో జమ కావాలి. ప్రతి దుకాణానికి సంబంధించిన ఆదాయ వివరాలు పారదర్శకంగా ఉండాలి. ప్రతి నెల ఎంత అద్దె వసూలవుతోంది? గత మూడు సంవత్సరాల్లో మొత్తం ఎంత ఆదాయం వచ్చింది? ఎంత బకాయి ఉంది? వేలం ద్వారా వచ్చిన డిపాజిట్లు ఎంత? లీజు పొడిగింపుల ద్వారా ఎంత ఆదాయం సమకూరింది? ఖాళీగా ఉన్న దుకాణాల వల్ల ఆదాయం కోల్పోయే పరిస్థితి ఉందా? అనే అంశాలపై అధికారులు సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి. ప్రభుత్వ ఆస్తులు ఉన్నప్పుడు వాటిని సక్రమంగా వినియోగించుకోవడం, ఆదాయం పెంపొందించడం, అక్రమ కేటాయింపులకు తావులేకుండా చూడడం పరిపాలనా బాధ్యత. ప్రజలకు సంబంధించిన ఆస్తుల విషయంలో ఎలాంటి అనుమానాలకు అవకాశం లేకుండా రికార్డులు అందుబాటులో ఉంచాలి.

మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి సమాధానం చెప్పాలి!

ఈ వ్యవహారంపై మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి స్పందించాల్సిన అవసరం ఉంది. మొత్తం ఎన్ని షట్టర్లు ఉన్నాయి? వాటిలో ప్రస్తుతం ఎన్ని వినియోగంలో ఉన్నాయి? ఎన్ని ఖాళీగా ఉన్నాయి? ఎన్ని దుకాణాల లీజు గడువు ముగిసింది? గడువు ముగిసిన వాటికి కొత్త వేలం ఎందుకు నిర్వహించలేదు? షాప్ నంబర్ 22ను మాత్రమే వేలానికి ప్రకటించడానికి తీసుకున్న నిర్ణయం ఏమిటి? మిగతా దుకాణాలకు వేలం నిర్వహించేందుకు ప్రతిపాదనలు ఉన్నాయా? ఉంటే వాటి షెడ్యూల్ ఏమిటి? గతంలో లీజు గడువు ముగిసిన దుకాణాలకు పొడిగింపు ఇచ్చినట్లయితే ఆ ఉత్తర్వుల ప్రతులను వెల్లడించాలి. అద్దె బకాయిలు ఉన్నట్లయితే వాటి వసూళ్లకు తీసుకున్న చర్యల వివరాలను ప్రజలకు తెలియజేయాలి. వేలం ప్రక్రియలో ఎస్సీ, ఎస్టీ, బీసీ తదితర వర్గాలకు సంబంధించి గెజిట్‌లో పేర్కొన్న రిజర్వేషన్ నిబంధనలను ఎలా అమలు చేస్తున్నారు? కేటాయింపుల ప్రక్రియలో అర్హతలు, డిపాజిట్లు, అద్దెల నిర్ణయానికి అనుసరిస్తున్న విధానాన్ని కూడా స్పష్టంగా వెల్లడించాలి.

పాత లీజులపై సమీక్ష ఎప్పుడు? కొత్త వేలం ఎప్పుడు?

ప్రస్తుతం ఒక షట్టర్‌కు వేలం ప్రకటన విడుదల చేయడం మాత్రమే కాకుండా, మొత్తం దుకాణాల సముదాయంపై సమగ్ర సమీక్ష నిర్వహించాల్సిన అవసరం ఉంది. ప్రతి దుకాణానికి సంబంధించిన లీజు రికార్డులను పరిశీలించి, గడువు ముగిసిన వాటి విషయంలో నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టాలి. ప్రభుత్వ ఆస్తుల కేటాయింపులో ఎవరికీ ప్రత్యేక ప్రాధాన్యత ఉండకూడదు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సమాన అవకాశం కల్పించే విధంగా పారదర్శకమైన విధానం ఉండాలి. గతంలో వెలుగులోకి వచ్చిన ప్రశ్నలకు ఇప్పటికైనా సమాధానాలు లభిస్తాయా? ఒక్క షట్టర్‌కు మాత్రమే వేలం నిర్వహించడానికి గల కారణాలను అధికారులు వివరిస్తారా? మిగతా షట్టర్లకు కూడా విడతలవారీగా బహిరంగ వేలం నిర్వహిస్తారా? లేక ఈ వ్యవహారం మరోసారి ప్రశ్నలకే పరిమితం అవుతుందా? అన్నది వేచి చూడాలి.

ప్రజల ఆస్తి.. ప్రజలకు తెలియాల్సిందే!

మండల ప్రజా పరిషత్ దుకాణాల సముదాయం ఏ ఒక్కరి వ్యక్తిగత ఆస్తి కాదు. అది ప్రభుత్వ ఆస్తి. దాని ద్వారా వచ్చే ఆదాయం ప్రజా ప్రయోజనాలకు వినియోగించాల్సిన నిధి. అందువల్ల దుకాణాల కేటాయింపు నుంచి అద్దెల వసూళ్ల వరకు ప్రతి అంశం పారదర్శకంగా ఉండాలి.

77 షట్టర్ల సముదాయంలో ఒక్క షట్టర్‌కే వేలం ప్రకటన రావడం వెనుక ఉన్న పరిపాలనా కారణాలను అధికారులు ప్రజలకు వివరించాలి. మిగతా దుకాణాల లీజుల పరిస్థితిని వెల్లడించాలి. గడువు ముగిసిన దుకాణాలకు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ ఆదాయానికి సంబంధించిన ప్రతి రూపాయికి లెక్క చూపాలి. ఒక్క షట్టర్ వేలంతోనే బాధ్యత పూర్తయినట్టా? మిగతా షట్టర్లపై అధికారుల సమాధానం ఎప్పుడు? ఇప్పుడు పటాన్‌చెరు మండల ప్రజలు, పట్టణ వాసులు, వ్యాపార వర్గాలు, ప్రజాస్వామ్యవాదులు మండల పరిషత్ అభివృద్ధి అధికారికి అడుగుతున్న ప్రధాన ప్రశ్న.. దీనికి జవాబుదారితనంగా అధికారికంగా (ఎంపీడీవో)ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందేనని పట్టణ వాసులు తెలుపుతున్నారు.

అమరవీరుల త్యాగ స్ఫూర్తితో ప్రజా పోరాటాలు సాగిస్తాం

సిపిఐ ఎంఎల్ పోరుబాట ఆవిర్భావ దినోత్సవంలో నేతల పిలుపు

పార్టీ పోస్టర్ ఆవిష్కరణ.. ప్రజా సమస్యలపై నిరంతర ఉద్యమాలకు సంకల్పం

ఖమ్మం/అక్షిత బ్యూరో :



అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ప్రజల పక్షాన నిలబడి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు, ఉద్యమాలు సాగిస్తామని సిపిఐ ఎంఎల్ పోరుబాట నాయకులు పిలుపునిచ్చారు. పేదలు కార్మికులు రైతులు కూలీలు అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం ఉదయ్ నగర్‌లో ఆదివారం జిల్లా కార్యదర్శి పోలూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిపిఐ ఎంఎల్ పోరుబాట మొదటి సమావేశం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి మేక రాంరెడ్డి, హాజరై పార్టీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సమాజంలో పేదలు, బడుగు బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి కార్యకర్త బాధ్యతగా భావించాలన్నారు.

ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ, కార్మికుల హక్కుల సాధన, రైతాంగ సమస్యల పరిష్కారం, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై ప్రజా ఉద్యమాలను బలోపేతం చేస్తామన్నారు. ప్రజల కష్టాలు, కన్నీళ్లలో భాగస్వాములవుతూ క్షేత్రస్థాయిలో ప్రజలకు అండగా నిలుస్తామని పేర్కొన్నారు. పోరుబాట పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ శ్రేణులు నూతన ఉత్సాహంతో ప్రజా సమస్యలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ ఆవిర్భావ సభకు అధ్యక్షులుగా సిపిఐ (ఎమ్ ఎల్) పోరు బాట రాష్ట్ర నాయకులు పోలూరి శ్రీనివాసరావు వహించగా. పార్టీ రాష్ట్ర కార్యదర్శి మేక రాంరెడ్డి, కే. అనంతరెడ్డి, ఎస్కే. మదార్. పాల్గొని మాట్లాడారు. ఇంకా ఈకార్యక్రమంలో బాలేం యాదయ్య, బండపల్లి. వెంకటేశ్వర్లు, మాడుగుల దాసు, గడ్డం నరసింహ, వెంకటరెడ్డి, సత్లయాకయ్య, నర్సిరెడ్డి, మౌలాన, నక్క సురేష్, యాకుబ్, దంతాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచ్ జక్క వెంకట్ రెడ్డి



వలిగొండ/అక్షిత న్యూస్:

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన వేముల ప్రశాంత్ అనారోగ్యంతో మరణించడం జరిగింది. నిరుపేద కుటుంబమైన వారికి పులిగిల్ల గ్రామ మాజీ సర్పంచ్ జక్కా వెంకట్ రెడ్డి –అలివేల 5000 రూపాయలను ఆర్థిక సహాయంగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుగ్గ మల్లేశం, కోమటిరెడ్డి మహేందర్ రెడ్డి, మన్నెం వెంకట్ రెడ్డి, బుగ్గ శివరాజు, దొడ్డి మురళి, జక్క రమణారెడ్డి వడ్డేమాన్ రాములు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి

చౌటుప్పల్ /అక్షిత న్యూస్



మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి పై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు కాసార్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో జరుగుతున్న హైవే రోడ్డు విస్తరణ పనుల పరిశీలనకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై నిరాధార ఆరోపణలు చేస్తే నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలే మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి మరోమారు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో రోడ్డు విస్తరణ పనులు పరిశీలించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తీర్మానం చేసి అధికారులతో మాట్లాడటం జరిగిందన్నారు. ప్రజాదారణ కోల్పోయిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి హడావిడి చేసి ఇష్ట రాజ్యాంగ మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనునిత్యం నియోజకవర్గ వ్యాప్తంగా విద్య, వైద్య, మౌలిక సదుపాయాల విషయంలో రాజీ పడకుండా అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. అనేక కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రతి కుటుంబానికి పెద్దదిక్కుగా మారాడని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఉనికిని కోల్పోతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు విమర్శలు చేయడం మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి ఇప్పా వెంకటేష్, అధికార ప్రతినిధి సామకుర యాదయ్య, ఉపాధ్యక్షుడు అంతటి బాలరాజు గౌడ్, వర్కాల కుమార్, చెరకు లింగస్వామి, ఎండి వహీద్దిన్, బండమీది మల్లేష్, గుండెబోయిన ఐలయ్య యాదవ్, ఎండి పరాజ్, మట్టపల్లి యాదగిరి లు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహన....



చౌటుప్పల్/ అక్షిత న్యూస్

ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గడల శ్రీనివాసరావుకి మద్దతుగా సోమవారం చౌటుప్పల్ పట్టణంలో జనసేన పార్టీ నాయకులు ఆముదాల పరమేష్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆముదాల పరమేష్ మాట్లాడుతూ....నవంబర్ 6వ తేదీ వరకు పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియకు గడువు ఉన్నందున, ఇప్పటివరకు నమోదు చేసుకోని అర్హులైన పట్టభద్రులు వెంటనే తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని జనసేన పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీక ప్రవీణ్ కుమార్, పెద్దగొని లింగస్వామి, బద్రి రాజు, కళ్లెట్ల రాజు, పల్చం శ్రీకాంత్, పాశం శ్రీనాథ్, శివ, శ్రీకాంత్, సరికొండ సంజయ్, తేజ, రమణ బాబు, జన సైనికులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా కిసాన్ బహిరంగ సభను జయప్రదం చేయాలి



చౌటుప్పల్ /అక్షిత న్యూస్

ఆల్ ఇండియా కిసాన్ సభ ఆధ్వర్యంలో నవంబర్ 15, 16, 17, 18 తేదీలలో నల్లగొండలో జరిగే మహాసభలను, అదేవిధంగా నవంబర్ 15వ తేదీన జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఉన్న రైతులు, వ్యవసాయ కార్మికులు, కూలీలు, కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ప్రతి ఇంటి నుంచి ఒకరు, ప్రతి ఊరి నుంచి ఒక వాహనం చొప్పున ప్రజలు కదిలి వచ్చి ఈ బహిరంగ సభలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహిస్తూ రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులను సమీకరించి నల్లగొండలో జరిగే బహిరంగ సభకు తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు వేట బాలరాజు, రైతు సంఘం నాయకులు జక్కిడి దేవేందర్ రెడ్డి, జక్కిడి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ



మందమర్రి, అక్షిత ప్రతినిధి:

రామకృష్ణాపూర్ పట్టణంలోని స్థానిక సూపర్‌బజార్ సెంటర్ వద్ద గోదావరిఖనికి చెందిన మీసాల సతీష్‌కుమార్ (సోనూబాయ్) మిత్రబృందం ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఐదు నిరుపేద కుటుంబాలకు సుమారు రూ.15 వేల విలువైన నిత్యావసర సరుకులను అందజేశారు. స్థానిక మూగజీవాల సంరక్షణ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బాపూరావు, సింగరేణి రిటైర్డ్ కార్మికుల చేతుల మీదుగా సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతినెలా నిరుపేద కుటుంబాలకు తనవంతు సహాయం అందిస్తున్న మీసాల సతీష్‌కుమార్ సేవలను స్థానికులు అభినందించారు. ఆయన మాతృమూర్తిని శాలువాతో సత్కరించి, కుటుంబం చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కేశవరం సత్య, వెంకట్ నిమ్మల, సంతోష్‌రెడ్డి, హరీష్‌రెడ్డి, మేడిపల్లి రోహిత్‌రెడ్డి, మీసాల కళ్యాణ్‌కుమార్‌లకు సతీష్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

నిరుద్యోగులను, విద్యార్థులను, రైతులను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

పట్టభద్రుల ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలి

మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ అక్షిత ప్రతినిధి





కోదాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు అవగాహన ఽ సమీక్ష పత్రికా విలేకరుల సమావేశం కోదాడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ వారి నివాసంలో నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఖమ్మం -నల్గొండ- వరంగల్ జిల్లాల బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి, ఎన్నికల పరిశీలకులు తిప్పన విజయ సింహారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఓటు నమోదు ప్రక్రియ చివరి దశకు చేరుకుందని, గత నాలుగు వారాలుగా పార్టీ శ్రేణులు ప్రతి ఇంటి తలుపు తట్టి ఓటర్లను చైతన్యపరిచారని, గత ఉప ఎన్నికల్లో మొత్తం 4,65,000 ఓట్లు నమోదు కాగా, ఈసారి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల చొరవతో ఆ సంఖ్య ఇప్పటికే 5 లక్షలు దాటిందని పేర్కొన్నారు. కోదాడ నియోజకవర్గంలో గతంలో 13,780 పైచిలుకు ఓట్లు ఉండగా, 2023 అక్టోబర్ 1 నాటికి డిగ్రీ పూర్తయిన వారికి అవకాశం కల్పించడంతో అదనంగా మరో 2 నుంచి 3 వేల ఓట్లుపెరిగి, మొత్తం 17 వేల ఓట్ల వరకు చేరే అవకాశం ఉందని అంచనా తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి నిరుద్యోగులు, విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చి ఇప్పుడు వారిని పూర్తిగా గాలికొదిలేసిందని విమర్శించారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, సింగరేణి, ప్రైవేట్ ఉద్యోగులు, ఆర్టిజన్లకు ఎలాంటి భద్రత లేకుండా పోయిందని, అలాగే రైతులకు కరెంట్, సాగునీరు, కనీసం యూరియా కూడా దొరకని పరిస్థితి నెలకొందని మండిపడ్డారు. గత మూడేళ్లుగా స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు లేవని, జాబ్ నోటిఫికేషన్లు ఇవ్వడం లేదని, కేసీఆర్ తెచ్చిన గురుకుల వ్యవస్థను సర్వనాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున మిగిలి ఉన్న ఈ కొద్ది రోజుల్లో విద్యావంతులు, మేధావులు ఫారం-18 నింపి తప్పకుండా ఓటరుగా- నమోదు చేసుకోవాలని కోరుతూ, ప్రస్తుత రాక్షస పాలనను అంతమొందించడానికి పట్టభద్రులు తమ ఓటును అస్త్రంగా వాడుతూ ఒక నిశ్శబ్ద విప్లవం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పి, భవిష్యత్తులో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో వారికి ప్రజాదరణ లేదని స్పష్టం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

జలాశయాలు వట్టిపోయాయి.వర్షాకాలం ఆరంభమైన నాటి నుంచి మా అందోల్ నియోజక వర్గంలోని దాదాపు అన్ని మండలాల్లో విస్తృతంగా పర్యటించాను. కరువు నేపథ్యంలో క్షేత్రస్థాయిలో రైతన్న కష్టాలను చూశాను, ఆవేదనను విన్నాను. పుల్కల్ , చౌటకూర్, ఆందోల్, టేక్మాల్ మండలాల్లో వరి పంటనే ఎక్కువగా సాగు చేస్తుంటారు. అల్లాదుర్గం, వటపల్లి మండలాల్లో అక్కడక్కడ వరి వేస్తే మిగతా గ్రామాల్లో పత్తి వేస్తారు. ఇక రైకోడ్, మునిపల్లి మండలాల్లో 90 శాతం పత్తి పంటనే సాగు చేస్తారు. పత్తి, వరి, కంది పంటలతో పాటు కూరగాయలు సాగు చేసిన రైతుల పొలాల గట్ల వెంబడి నడుస్తూ వారి గోడును విన్నాను. ఎల్-నినో ప్రభావం తీవ్రంగా ఉంటుందని వాతావరణ నిపుణులు హెచ్చరించినా ప్రభుత్వం కనీస ముందస్తు ప్రణాళికలు గానీ, ప్రత్యామ్నాయ చర్యలు గానీ చేపట్టలేదు. పాలకుల ఈ ఘోర నిర్లక్ష్యం అన్నదాతల పాలిట శాపంగా మారింది. ప్రకృతి కన్నెర్రజేస్తే ఆదుకోవాల్సిన బాధ్యతాయుతమైన ప్రభుత్వం, తన కర్తవ్యం నుంచి పూర్తిగా తప్పుకొన్నది. మూడు నెలల నా పర్యటనలో, రైతులతో జరిపిన ప్రతి సంభాషణలోనూ వారి ఆవేదన, ఆక్రందన, ఆగ్రహం స్పష్టంగా కనిపించాయి.

అడుగంటిన జలాశయాలు!



జలాశయాలు వట్టిపోయాయి.వర్షాకాలం ఆరంభమైన నాటి నుంచి మా అందోల్ నియోజక వర్గంలోని దాదాపు అన్ని మండలాల్లో విస్తృతంగా పర్యటించాను. కరువు నేపథ్యంలో క్షేత్రస్థాయిలో రైతన్న కష్టాలను చూశాను, ఆవేదనను విన్నాను. పుల్కల్ , చౌటకూర్, ఆందోల్, టేక్మాల్ మండలాల్లో వరి పంటనే ఎక్కువగా సాగు చేస్తుంటారు. అల్లాదుర్గం, వటపల్లి మండలాల్లో అక్కడక్కడ వరి వేస్తే మిగతా గ్రామాల్లో పత్తి వేస్తారు. ఇక రైకోడ్, మునిపల్లి మండలాల్లో 90 శాతం పత్తి పంటనే సాగు చేస్తారు. పత్తి, వరి, కంది పంటలతో పాటు కూరగాయలు సాగు చేసిన రైతుల పొలాల గట్ల వెంబడి నడుస్తూ వారి గోడును విన్నాను. ఎల్–నినో ప్రభావం తీవ్రంగా ఉంటుందని వాతావరణ నిపుణులు హెచ్చరించినా ప్రభుత్వం కనీస ముందస్తు ప్రణాళికలు గానీ, ప్రత్యామ్నాయ చర్యలు గానీ చేపట్టలేదు. పాలకుల ఈ ఘోర నిర్లక్ష్యం అన్నదాతల పాలిట శాపంగా మారింది. ప్రకృతి కన్నెర్రజేస్తే ఆదుకోవాల్సిన బాధ్యతాయుతమైన ప్రభుత్వం, తన కర్తవ్యం నుంచి పూర్తిగా తప్పుకొన్నది. మూడు నెలల నా పర్యటనలో, రైతులతో జరిపిన ప్రతి సంభాషణలోనూ వారి ఆవేదన, ఆక్రందన, ఆగ్రహం స్పష్టంగా కనిపించాయి.

వ్యవసాయ సంక్షోభం అంటే అది కేవలం రైతులకు పరిమితమైన సమస్య కాదు. ఇది మొత్తం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై దుష్ప్రభావాన్ని చూపుతుంది. పాలకుల దూరదృష్టి లేని విధానాలు, అస్తవ్యస్తమైన ప్రణాళికలు, బాధ్యతారాహిత్య వైఖరిపై రైతులు కష్టాల్లో పడ్డారు. రాష్ట్రంలో ఏ రైతును కదిలించినా తమ గోడు వెళ్లబోసుకుంటున్నారు. మా ఆశను ప్రభుత్వమే చంపేసింది అని అన్నదాత కృష్ణయ్య గద్గద స్వరంతో చెప్తుంటే కన్నీళ్లు ఆగలేదు. పాలకుల నిర్లక్ష్యానికి, కరెంటు సరఫరా వైఫల్యానికి ఫలితంగా ఆ రైతుకు ఏకంగా రూ.15 లక్షల భారీ పంట నష్టం వాటిల్లింది. 'రోజుకు పది సార్లు కరెంటు పోతుంది సార్. వచ్చిన కొంచెం సేపు కూడా లో–వోల్టేజ్‌తో మోటర్లు నడువవు.

బోర్లు ఎండిపోతున్నయి, నిలబడ్డ పంట మాడిపోతున్నదని మరో రైతు ఆవేదన చెందాడు. టెక్మాల్ మండలం కుసంగి, దన్నారం గ్రామాల మీదుగా వెళ్తుంటే దారిలో మానెమ్మ అనే మహిళ, డిగ్రీ పూర్తి చేసిన ఆమె కుమారుడు కరుణాకర్ కనిపిస్తే వారితో మాట్లాడాను. రెండెకరాల పొలాన్ని కాపాడుకోవడానికి లక్ష రూపాయల అప్పు చేసి 700 మీటర్ల దూరం నుంచి పైపులు వేస్తున్నారు. సంక్షోభంలోనూ పంటను బతికించుకోవాలనే వారి ఆశ నన్ను కదిలించింది. బిడ్డల్లాంటి పైరును ఎండబెట్టుకుంటే ఎట్లా బతకాలి? అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

పొలం గట్టున దిగులుగా నిలబడ్డ బాలయ్య అనే రైతుతో మాట్లాడాను. పంట పొట్ట దశ దాటి గింజ కట్టిన సమయంలో ఇంకొక్క తడి అంది ఉంటే, అది పూర్తిస్థాయిలో మేలైన దిగుబడిని ఇచ్చేది. కానీ చివరి దశలో చుక్క నీరు అందక, గింజలో బలం లేక పైరంతా నేలకొరిగిపోయింది. యువ రైతు దుర్గయ్య పరిస్థితి చూస్తే గుండె బరువెక్కుతుంది. అతనికి ఉన్న సొంత ఐదెకరాల పంట పూర్తిగా ఎండిపోయింది. కౌలుకు తీసుకున్న ఐదెకరాలు కూడా మాడిపోయింది. కరువు విళయం, సర్కార్ నిర్లక్ష్యంతో ఎందరో రైతులు ఎన్నో ఆశలతో వేసిన వరి చేలను పశువుల గ్రాసం కోసం కోసేశారు. మరికొందరైతే కోత కోయించడానికి కూడా చేతిలో పైసల్లేక, పశువులనే చేలలోకి తోలి మేపుతున్నారు. అలా పశువులను మేపుతున్న ఒక రైతును పలుకరిస్తే విస్తుపోయే నిజాన్ని చెప్పారు. కష్టమంతా బూడిదలో పోసిన పన్నీరైందని వాపోయారు. అన్నదాతల బాధ ఇట్లా ఉంటే పాలక పెద్దలకు చీమ కుట్టినట్టయినా లేకపోవడం సిగ్గుచేటు.వరి రైతుల పరిస్థితి ఇలా ఉంటే, పత్తి రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. మార్గమధ్యలో ఒక పత్తి చేనులోకి వెళ్లి పరిశీలిస్తే ఆందోళనకరమైన వాస్తవాలు కనిపించాయి. సరిపడా నీటివసతి, అనుకూల వాతావరణం ఉంటే ఒక్కో పత్తి చెట్టుకు దాదాపు 60 కాయల వరకు కాస్తాయి. కానీ ఈ వర్షాభావ పరిస్థితుల్లో అక్కడ చెట్టుకు కనీసం 20 కాయలు కూడా లేవు. గతంలో ఎకరాకు 12 నుంచి 15 క్వింటాళ్ల వరకు పత్తి దిగుబడి వచ్చేది. కానీ ఇప్పుడు దుర్భిక్ష పరిస్థితుల్లో ఎకరాకు కేవలం 2 నుంచి 3 క్వింటాళ్లు వస్తే అదే గొప్ప అన్నట్టు ఉన్నది పరిస్థితి. ఎకరాకు వేల రూపాయల పెట్టుబడులు పెట్టి, పురుగుల మందులు కొట్టి అప్పులపాలైన పత్తి రైతులకు కనీసం పెట్టిన పెట్టుబడిలో నాలుగో వంతు కూడా తిరిగి రాని దారుణ పరిస్థితి నెలకొన్నది.

మా నియోజకవర్గంలోని సింగూర్ , పోచారం, ముద్దాయిపేట, పుల్కల్, మింపూర్, కోడూరు, ఐసోజిపేట, గొంగళూర్, ఇసాజిపేట, చక్రియల్, శివంపేట్, వెండికోల్, లింగంపల్లి, కోరిపోల్ నుంచి కోరంపల్లి గ్రామం పక్కనే మంజీరా నది ప్రవహిస్తుంది. గతంలో కేసీఆర్ హయాంలో రైతుల కోసం ఈ నదిపై చెక్ డ్యామ్ నిర్మించారు. ఏటా ఈ చెక్‌డ్యామ్‌లో నీళ్లు నిండుగా కళకళలాడుతూ ఉండేవి. కానీ నేడు చూస్తే ఆ చెక్ డ్యామ్ చుక్క నీరు లేక పూర్తిగా ఎండిపోయి, నెర్రలు వారి దర్శనమిస్తున్నది. ఈ దారుణ దుస్థితికి అసలు కారణం పాలకుల అనాలోచిత వైఖరే. సింగూరు ప్రాజెక్టులో ఏకంగా 22 టీఎంసీల నీటి నిల్వ ఉన్న సమయంలో, మరమ్మతుల పేరుతో దిగువకు భారీగా నీటిని వదిలేసి ప్రాజెక్టును ఖాళీ చేసేశారు. నిజానికి ఆ సమయంలో కనీస జ్ఞానంతో ఆలోచించి ఉంటే, ఆ నీటితో ఆందోల్ నియోజకవర్గంలోని పరిసర చెరువులు, కుంటలు, కాలువలు, మంజీరా చెక్‌డ్యామ్‌లను ముందుగానే నింపి నిల్వ చేయాల్సింది. కానీ ప్రభుత్వం ఎలాంటి ముందుజాగ్రత్త చర్యలు తీసుకోలేదు. ఫలితంగా నేడు భూగర్భ జలాలు అడుగంటిపోయాయి, జలాశయాలు వట్టిపోయాయి. కోరంపల్లి ఏటా వేల క్వింటాళ్ల మేలైన వరి ధాన్యాన్ని రాష్ట్రానికి అందించే అన్నపూర్ణ లాంటి ఊరు. నది పక్కనే ఉంటుంది కాబట్టి పరిస్థితి మెరుగ్గా ఉంటుందేమో అనుకున్నాం. కానీ గ్రామంలోకి అడుగుపెట్టగానే ఊరి కూడలిలో పదుల సంఖ్యలో రైతులు గుమిగూడి దిక్కుతోచని స్థితిలో ఒకరి బాధలు ఒకరు చెప్పుకొంటున్నారు. దాదాపు 20 మంది రైతులతో కలిసి కిలోమీటరు మేర నడుచుకుంటూ వెళుంటే, అడుగడుగునా ఎండిపోయి న పైర్లు, బీటలు వారిన నేలలే దర్శనమిచ్చాయి. ప్రభుత్వం కరవు మండలాలను ప్రకటిస్తామని చెప్తున్నది కదా.. పంట నష్టాన్ని అంచనా వేయడానికి ఎవరైనా అధికారులు వచ్చారా? అని అడిగితే, ఆ రైతులు చెప్పిన మాటలు ప్రభుత్వ ఉదాసీనతను కండ్లకు కట్టాయి. ప్రభుత్వం తరఫున పలకరించిన దిక్కు లేదని అన్నదాతలు వాపోయారు. ఇవన్నీ క్షేత్రస్థాయిలోని అసలు వాస్తవాలు.

చాలా మంది రైతుల పంట మొత్తం ఎండిపోయి పైసా ఆదాయం వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. తీవ్ర కష్టాలకోర్చి పంటను కాపాడుకున్న రైతులకు 50 శాతం కూడా దిగుబడి దక్కలేదు. సాధారణ రైతులే ఎకరానికి దాదాపు రూ.50,000 వరకు అప్పులు చేయగా, కౌలు రైతులకైతే కౌలు రూ.15,000రూ.20,000తో కలిపి మొత్తం రూ.65,000 నుంచి రూ.70,000 వరకు పెట్టుబడి ఖర్చయింది. దీనికితోడు ప్రభుత్వమేమో దొడ్డు వడ్లు వేయొద్దు... సన్న వడ్లే వేయాలి అని రైతులకు ఆదేశాలిచ్చింది. ప్రభుత్వ మాట నమ్మి రైతులంతా సన్న రకాలు సాగు చేస్తే, వాటికి చీడపీడలు, తెగుళ్లు ఎక్కువై పురుగుల మందులకే అదనంగా వేల రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చింది. దిగుబడి మాత్రం సగానికి పడిపోయింది. పాలకుల అనాలోచిత విధానాల వల్ల అన్నదాతలు నష్టపోయారు.

ప్రభుత్వాన్ని నిరంతర, నాణ్యమైన విద్యుత్తు అడిగినా వ్యర్థం. కాంగ్రెస్ పాలకులకు అది చేతగాదని అర్థమవుతున్నది. మేడిగడ్డ నుంచే నీళ్లెత్తని అసమర్థ పాలకులు వ్యవసాయానికి నీళ్లు ఇవ్వలేరని స్పష్టమవుతున్నది. కనుక రైతులకు ఉపశమనం కోసమైనా కొన్ని చర్యలు చేపట్టాలి. రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో మండలాల వారీగా సమగ్ర సర్వేలు నిర్వహించి, ఎండిన వరి, దెబ్బతిన్న పత్తి పంటలకు ఎకరాకు కనీసం రూ.25,000 నుంచి రూ.30,000 తక్షణ పరిహారం చెల్లించాలి.

రైతులు వేసిన కొత్త బోర్లు, పైప్‌లైన్ల ఖర్చులకు ప్రత్యేక సబ్సిడీ ప్రకటించాలి. తాగు, సాగునీటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు యుద్ధప్రాతిపదికన చేపట్టాలి. రైతులు, కౌలు రైతుల పంట రుణాలను తక్షణమే రీషెడ్యూల్ చేసి, ఈ ఏడాది వడ్డీని మాఫీ చేయాలి. వర్షాభావం తీవ్రంగా ఉన్న అన్ని మండలాలను తక్షణమే అధికారికంగా కరవు మండలాలుగా ప్రకటించి, ఉపాధి హామీ పనులను ముమ్మరం చేయాలి. పాలకులు నిర్లక్ష్యంతో రైతులు బలి చేస్తుంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. సహాయ చర్యలు చేపట్టకపోతే, రైతుల పక్షాన నిలబడి పెద్ద ఎత్తున పోరాటానికి దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం.

అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలి

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.. బీఎల్ఓ విధుల నుంచి మినహాయించాలి

రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో



ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు నెలకు రూ.26 వేల కనీస వేతనం తక్షణమే అమలు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా అంగన్వాడీ అధ్యక్షురాలు మమత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు మమత మాట్లాడుతూ.. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు ఎన్నో ఏళ్లుగా ప్రజలకు, ముఖ్యంగా మహిళలు, చిన్నారులకు సేవలందిస్తున్నారని తెలిపారు. అయినప్పటికీ వారి సేవలకు తగిన గుర్తింపు, వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ.26 వేల కనీస వేతనాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు.

అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లపై అదనపు భారంగా మారిన బీఎల్ఓ విధులను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అలాగే పీఎఫ్, హెల్త్ కార్డుల సౌకర్యాలు కల్పించడంతో పాటు ప్రమాదవశాత్తు లేదా విధి నిర్వహణలో మరణించిన అంగన్వాడీ సిబ్బంది కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని, నెలకు రూ.10 వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అంగన్వాడీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆమె కోరారు.

కరీంనగర్‌లో శాతవాహన గ్రామీణ సంత

కరీంనగర్ అక్షిత బ్యూరో



కరీంనగర్ పట్టణంలో శాతవాహన గ్రామీణ సంత సందడి చేస్తోంది. గ్రామీణ కళాకారులు, రైతులు, చేతివృత్తిదారులకు ప్రోత్సాహం అందించడంతో పాటు, స్వదేశీ ఉత్పత్తులను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా గ్రామ భారతి ఆధ్వర్యంలో ఈ సంతను ఏర్పాటు చేశారు. పట్టణంలోని స్థానిక రెవెన్యూ గార్డెన్స్‌లో సుమారు 40 స్టాళ్లతో నిర్వహిస్తున్న ఈ సంతలో చేనేత వస్త్రాలు, సేంద్రియ ఆహార పదార్థాలు, మట్టి పాత్రలు, హస్తకళా వస్తువులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. గ్రామీణ ఉత్పత్తులకు పట్టణాల్లో మార్కెట్ అవకాశాలు కల్పిస్తూ, స్థానిక కళాకారుల నైపుణ్యాన్ని ప్రోత్సహిస్తున్న ఈ సంత విశేషంగా ఆకట్టుకుంటోంది.

కరీంనగర్ పట్టణంలో శాతవాహన గ్రామీణ సంత సందడి చేస్తోంది. గ్రామీణ కళాకారులు, చేతివృత్తిదారులకు ప్రోత్సాహం అందించడంతో పాటు స్వదేశీ ఉత్పత్తులను ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో గ్రామ భారతి ఆధ్వర్యంలో ఈ సంతను ఏర్పాటు చేశారు. పట్టణంలోని స్థానిక రెవెన్యూ గార్డెన్స్‌లో నిర్వహిస్తున్న ఈ సంతలో సుమారు 40 స్టాళ్లను ఏర్పాటు చేయగా, వివిధ రకాల గ్రామీణ ఉత్పత్తులు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి.ఈ సంతలో చేనేత వస్త్రాలు, సేంద్రియ ఆహార పదార్థాలు, మట్టి పాత్రలు, హస్తకళా వస్తువులు, మూలికా ఆరోగ్య ఉత్పత్తులను ప్రదర్శనకు ఉంచారు. గ్రామీణ ప్రాంతాల్లో తయారయ్యే వస్తువులకు పట్టణాల్లో మార్కెట్ అవకాశాలు కల్పించడం, స్థానిక కళాకారుల నైపుణ్యాన్ని ప్రజలకు పరిచయం చేయడం ఈ సంత ప్రధాన ఉద్దేశంగా నిర్వాహకులు పేర్కొన్నారు.

ముఖ్యంగా ఎలాంటి రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం లేకుండా సేంద్రియ పద్ధతుల్లో సాగు చేసిన కూరగాయలు, ఆహార పదార్థాలను తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని నిర్వాహకులు తెలిపారు. ప్రకృతి సిద్ధమైన ఉత్పత్తుల వినియోగం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడవచ్చని పేర్కొన్నారు.

స్వదేశీ ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా గ్రామీణ కళాకారులు, రైతులు, చేతివృత్తిదారులకు ఆర్థికంగా చేయూత అందించినవారవుతామని తెలిపారు. ఇటువంటి గ్రామీణ సంతలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి, స్థానిక ఉత్పత్తుల అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు.గ్రామీణ ఉత్పత్తులకు ప్రోత్సాహం అందిస్తూ, స్వదేశీ వస్తువుల వినియోగాన్ని పెంపొందించే దిశగా శాతవాహన గ్రామీణ సంత ముందుకు సాగుతోంది.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత గ్రామ వికాస్ సంయోజక్ జిన్నా సత్యనారాయణ రెడ్డి, సహకార భారతి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్. శంకరయ్య, గ్రామ భారతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ గాలిపెల్లి నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

అధికారులకు సెలవులు రద్దు

క్షేత్రస్థాయిలో నిరంతరం అందుబాటులో ఉండి పరిస్థితులను పర్యవేక్షించాలి

నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి



కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన 24 గంటల కంట్రోల్ రూమ్ నంబర్ 98667- 56825, మురసు తుపాను నేపథ్యంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి,జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, మురసు తుపాను ప్రభావంతో జిల్లాలో రానున్న మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆదేశించారు. ప్రజల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి , జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జి. పాటిల్, రెవెన్యూ అదనపు కలెక్టర్ చెన్నయ్య, జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర , జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలతో వెబ్ ఎక్స్ ద్వారా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు. తుపాను ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...... భారీ వర్షాల నేపథ్యంలో అధికారుల సెలవులను రద్దు చేస్తున్నట్లు తెలిపారు. అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ వర్షాల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, బలహీనమైన ఇళ్లలో నివసిస్తున్న ప్రజలను గుర్తించి అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ప్రతి మండలంలో సహాయక కేంద్రాలను ఏర్పాటు చేసి ఆహారం, తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు.

చెరువులు, వాగులు, వంకలు పొంగిపొర్లే ప్రాంతాల్లో రాకపోకలను నిలిపివేయాలని, ప్రమాదకర ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అచ్చంపేట--శ్రీశైలం జాతీయ రహదారిపై రాళ్లు, చెట్లు విరిగిపడే ప్రమాదం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నల్లమల ఘాట్ రోడ్డులో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు.

అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోని చెంచు పెంటల్లో నివసించే ప్రజలకు కనీస సౌకర్యాలతో పాటు భోజన వసతి కల్పించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా విద్యుత్ అంతరాయం, రహదారులపై చెట్లు కూలడం వంటి సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించేలా సిబ్బంది, యంత్రాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు.

ప్రజలు అత్యవసర సహాయం కోసం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన 24 గంటల కంట్రోల్ రూమ్ నంబర్ 98667 56825 ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ కోరారు. వాతావరణ శాఖ, జిల్లా యంత్రాంగం జారీ చేసే సూచనలను ప్రజలు తప్పనిసరిగా పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

'మొరుసు" తుఫాను నేపథ్యంలో జిల్లా ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి

నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జి పాటిల్, ఐపీఎస్

గంటకు 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం.

అత్యవసరమైతే తప్ప వర్షాల సమయంలో ప్రయాణాలు చేయవద్దు.

అత్యవసర సహాయం కోసం డయల్ 112 కు కాల్ చేయండి.

నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి



బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం "మొరుసు" తుఫానుగా రూపాంతరం చెందిందని, దీని ప్రభావం నాగర్ కర్నూల్ జిల్లాపై ఈ రోజు ఉదయం నుండి రేపటి వరకు కొనసాగే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జి పాటిల్, ఐపీఎస్ తెలిపారు. తుఫాను ప్రభావంతో జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలతో పాటు గంటకు 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు, ముఖ్యంగా రైతులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. తుఫాను ప్రభావంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణే లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం అందుబాటులో ఉంటుందని తెలిపారు.

రైతులు పాటించాల్సిన సూచనలు:

1. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వీలైనంత వరకు కొత్తగా వరి కోతలు ప్రారంభించవద్దు.
2. ఇప్పటికే కోసిన ధాన్యం వర్షానికి తడవకుండా టార్పాలిన్లతో పూర్తిగా కప్పి రక్షణ ఏర్పాట్లు చేసుకోవాలి.
3. మార్కెట్ యార్డుల్లో నిల్వ ఉంచిన ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
4. ధాన్యాన్ని మార్కెట్లకు తరలించే సమయంలో వర్షం, ఈదురుగాలుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.
5. బలమైన గాలులు, వర్షాలు ఉన్న సమయంలో వ్యవసాయ పనులకు వెళ్లవద్దు.

ప్రజలు పాటించాల్సిన సూచనలు:

1. బలమైన గాలులు వీచే సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగల సమీపంలో ఉండవద్దు.
2. శిథిలావస్థలో ఉన్న ఇళ్లు, పాత భవనాలు, ప్రమాదకర నిర్మాణాలకు దూరంగా ఉండాలి.
3. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాల సమయంలో బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదు. చెట్ల కింద ఆశ్రయం పొందరాదు.
4. విద్యుత్ తీగలు తెగిపడిన ప్రాంతాలకు వెళ్లవద్దు. వాటిని తాకే ప్రయత్నం చేయవద్దు.
5. అత్యవసరమైతే తప్ప వర్షాలు, ఈదురుగాలులు ఎక్కువగా ఉన్న సమయంలో ప్రయాణాలు చేయవద్దు. ముఖ్యంగా ఘాట్ రోడ్లలో ప్రయాణం చేసేటప్పుడు జాగ్రత్త వహించాలి.

విద్యార్థి చదువుకు - ఉప్పల వెంకటేష్ ఆర్థిక సహాయం

కల్వకుర్తి అక్షిత ప్రతినిధి



వీరన్నపల్లి గ్రామం,తలకొండపల్లి మండలం,కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన నూనె నరేష్ యాదవ్ తండ్రి స్వామి హైదరాబాద్ లో విద్యను అభ్యసిస్తున్నాడు. విద్యా సంవత్సరం మధ్యలో ఆర్థిక ఇబ్బందులు రావడంతో ఫీజు కట్టలేని పరిస్థితిలో రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ని సంప్రదించగ విద్యార్థి చదువుకు 15,000/-వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ సైన్యం బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వరకుప్పల గణేష్,వీరన్నపల్లి సీనియర్ నాయకులు రాఘవేందర్, కాశన్న,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో నడిగూడెం గురుకుల విద్యార్థుల విజయకేతనం

2 బంగారు, 6 వెండి, 10 కాంస్య పతకాలతో సత్తా చాటిన విద్యార్థులు

నడిగూడెం, అక్షిత న్యూస్:



ఖమ్మంలోని వర్తక సంఘ భవన్‌లో నవంబర్ 1న నిర్వహించిన 32వ జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో నడిగూడెం గురుకుల పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విజయాలు సాధించారు. ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన 18 మంది విద్యార్థులు పాల్గొని 2 బంగారు, 6 వెండి, 10 కాంస్య పతకాలతో కలిపి మొత్తం 18 పతకాలు సాధించి పాఠశాలకు గుర్తింపు తీసుకొచ్చారు.

బంగారు పతకాలు: ఎస్.కె. జాస్మిన్, జి. త్రివేణి.

వెండి పతకాలు: కె. శశి, ఎన్. రిషిత, పి. కుషిక, డి. సహస్ర, జి. పల్లవి, డి. చరిష్మ.

కాంస్య పతకాలు: పి. బ్లెస్సీ, ఎం. మహేమా, ఎన్. ప్రణతీ, ఎన్. పూర్ణ తేజిత, పి. భావన శ్రీ, పి. లక్ష్మీ గౌతమి, ఎం. అఖిల, జి. లక్ష్మీ ప్రసన్న, బి. కీర్తి, ఎన్. అశ్విత.

విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం పట్ల నడిగూడెం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ విజయ శ్రీ, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ సునీత, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు కరాటేలో శిక్షణ అందించిన మాస్టర్ కొండపల్లి క్రాంతికుమార్‌ను కూడా అభినందించారు.

ఉప్పల్‌లో హత్య కుట్ర భగ్నం..

ఐదుగురు అరెస్ట్

ఆర్ఫాజ్‌ను హతమార్చేందుకు పక్కా పథకం..
పోలీసుల అప్రమత్తతతో తప్పిన ఘోరం

రెండు నాటు తుపాకులు, 8 తూటాలు, మూడు కత్తులు స్వాధీనం : మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి

ఉప్పల్ అక్షిత ప్రతినిధి, నవంబర్ 2 :



పాత కక్షలు, ప్రతీకారేచ్ఛతో ఓ వ్యక్తిని హతమార్చేందుకు పథకం రచించిన ఐదుగురిని మల్కాజిగిరి పోలీసులు అరెస్టు చేశారు. ఉప్పల్ పోలీసులతో కలిసి ఎస్ఓటీ ఎల్బీనగర్ పోలీసులు చేపట్టిన తనిఖీల్లో హత్య కుట్ర వెలుగులోకి వచ్చింది. నిందితుల నుంచి రెండు నాటు తుపాకులు, 8 తూటాలు, మూడు కత్తులు, రెండు ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో, నాలుగు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి తెలిపిన వివరాల ప్రకారం.. నవంబర్ 2వ తేదీ ఉదయం ఉప్పల్ శిల్పారామం వెనుక మూసీ నది సమీపంలోని ఖాళీ ప్రదేశంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో రెండు ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోతో ఐదుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఇద్దరి వద్ద రెండు నాటు తుపాకులు, 8 తూటాలు, మూడు కత్తులు లభించాయి. అనంతరం వారిని విచారించగా ఆర్ఫాజ్ అనే వ్యక్తిని హత్య చేసేందుకు కుట్ర పన్నినట్లు వెల్లడైంది. పోలీసుల ప్రాథమిక విచారణలో పాత హత్యల నేపథ్యంలో ఈ కుట్రకు ప్రణాళిక రూపొందించినట్లు గుర్తించారు. దాసరి సురేందర్ అలియాస్ సూరి తన భార్య షబాపై అనుమానంతో ఆమెను హత్య చేసినట్లు ఆరోపణలున్నాయి. అనంతరం 2024లో షబా సోదరుడు సల్మాన్‌ను కూడా హత్య చేసినట్లు కేసులు నమోదయ్యాయి. ఈ పరిణామాల నేపథ్యంలో షబా మరో సోదరుడు ఆర్ఫాజ్ 2026 జూలైలో సురేందర్‌ను హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో జైలుకు వెళ్లిన ఆర్ఫాజ్ ఇటీవల విడుదలయ్యాడు. దీంతో సురేందర్‌కు అనుచరులుగా ఉన్న ఐదుగురు అతడిపై ప్రతీకారం తీర్చుకోవాలని నిర్ణయించుకుని హత్యకు కుట్ర పన్నినట్లు విచారణలో తేలిందని పోలీసులు వెల్లడించారు. ఈ పథకంలో భాగంగా తనయ్ కుమార్ అలియాస్ కన్నా, షేక్ అక్బర్ కలిసి ఆదిత్య కుమార్ ఠాకూర్‌కు ఫోన్‌పే ద్వారా రూ.35 వేల నగదు పంపినట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం ఆదిత్య కుమార్ బీహార్‌లోని భాగల్పూర్ జిల్లా సైద్‌పూర్ దభ్రా ప్రాంతానికి వెళ్లి గుర్తుతెలియని వ్యక్తి నుంచి రూ.30 వేలకు రెండు నాటు తుపాకులు, ఆరు తూటాలు కొనుగోలు చేసి హైదరాబాద్‌కు తీసుకొచ్చినట్లు విచారణలో వెల్లడైంది. అదేవిధంగా మూడు కత్తులను కూడా కొనుగోలు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఆర్ఫాజ్‌ను హతమార్చే కుట్రను అమలు చేసేందుకు ఐదుగురు సోమవారం ఉదయం మూసీ నది సమీపంలో సమావేశమైనట్లు పోలీసులు గుర్తించారు. అయితే ముందస్తు సమాచారంతో అప్రమత్తమైన పోలీసులు సకాలంలో వారిని అదుపులోకి తీసుకోవడంతో హత్యాయత్నానికి సంబంధించిన కుట్ర భగ్నమైంది. అరెస్టయిన వారిలో ఉప్పల్‌కు చెందిన తొకట తనయ్ కుమార్ అలియాస్ కన్నా (26) లోన్ రికవరీ ఏజెంట్‌గా, మీర్‌పేటకు చెందిన షేక్ అక్బర్ (26) ఆటో డ్రైవర్‌గా, ఉప్పల్‌కు చెందిన ఆదిత్య కుమార్ ఠాకూర్ (33) సెక్యూరిటీ గార్డుగా, కొత్తపేటకు చెందిన దుడాని లక్ష్మణ్ సింగ్ అలియాస్ సోను (27) వెల్డింగ్ కార్మికుడిగా, అల్మాస్‌గూడకు చెందిన వడ్డ్యా వెంకటేశ్ అలియాస్ నాని (22) ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. వీరిలో లక్ష్మణ్ సింగ్ చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీషీటర్‌గా ఉన్నట్లు, అతడిపై గతంలో 30 క్రిమినల్ కేసులు నమోదైనట్లు కమిషనర్ తెలిపారు. వీటిలో రెండు హత్య కేసులు కూడా ఉన్నాయని వెల్లడించారు. ఈ కేసులో పోలీసులు రెండు నాటు తుపాకులు, ఆరు కేఎఫ్ 7.65, రెండు కేఎఫ్ 8 ఎంఎం తూటాలు కలిపి మొత్తం 8 తూటాలు, మూడు కత్తులు, రెండు హోండా యాక్టివా వాహనాలు, ఒక ఆటో, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వ్యక్తిగత కక్షలతో హత్యలకు కుట్ర పన్నడం, అక్రమ ఆయుధాలను కలిగి ఉండటం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ సుమతి హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలు లేదా చట్టవ్యతిరేక చర్యలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే సమీప పోలీస్‌స్టేషన్‌కు తెలియజేయాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

చెరువులో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలి

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన నారాయణపురం రైతులు, మత్స్యకారులు

చిలుకూరు, నవంబర్ 02, (అక్షిత న్యూస్):



మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో ఉన్న ఊర చెరువులో అక్రమ నిర్మాణాలు చేపట్టేందుకు కొందరు వ్యక్తులు మట్టితోలి చదును చేయడంపై గ్రామ రైతులు, మత్స్య సహకార సంఘం సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. చెరువులో అక్రమ నిర్మాణాలను వెంటనే అడ్డుకొని, చెరువును కాపాడాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

గ్రామానికి చెందిన ఊర చెరువు రైతులకు సాగునీటి అవసరాలతో పాటు మత్స్యకారుల జీవనోపాధికి కూడా ఎంతో ఉపయోగకరంగా ఉందని వారు పేర్కొన్నారు. అలాంటి చెరువులో అక్రమంగా మట్టితోలి నిర్మాణాలకు ప్రయత్నించడం వల్ల భవిష్యత్తులో చెరువు ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి చెరువును పరిశీలించి, అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని, చెరువు భూమిని పరిరక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తమ్మనబోయిన శంకర్, రమేష్, దేశబోయిన నాగయ్య, మట్టయ్య, నాగరాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను వసూలు వేగవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్

ఆసిఫాబాద్ అక్షిత బ్యూరో



జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి పన్ను వసూలు, బకాయిల సేకరణను వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాలను 100 శాతం సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మున్సిపాలిటీల కమిషనర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బందితో ఆస్తి పన్ను వసూళ్ల పురోగతిపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధికి, పట్టణ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ఆస్తి పన్ను సేకరణ కీలకమని తెలిపారు. బిల్ కలెక్టర్లు, రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో వార్డుల వారీగా పర్యటించి 100 శాతం పన్ను వసూలు పూర్తి చేయాలని, దీర్ఘకాలిక బకాయిలు ఉన్న వాణిజ్య సముదాయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పరిక మొత్తం బకాయిదారులను గుర్తించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పన్ను సేకరించాలని తెలిపారు. పట్టణ ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా సి.డి.ఎం.ఎ. పోర్టల్, డిజిటల్ మాధ్యమాల ద్వారా సులభంగా పన్నులు చెల్లించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. నూతనంగా నిర్మించిన భవనాలు, విలీన ప్రాంతాలలో నిబంధనల ప్రకారం వెంటనే ఆస్తి పన్ను అసెస్మెంట్ పూర్తి చేయాలని తెలిపారు. పన్ను వసూళ్లలో అలసత్వం వహించే అధికారులు, సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా లక్ష్యాలను అధిగమించేలా సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మున్సిపల్ కమిషనర్లు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

భీంగల్ జడ్పీహెచ్ఎస్ స్కూల్‌నీ సందర్శించిన జిల్లా మానిటరింగ్ కమిటీ

భీంగల్, అక్షిత న్యూస్ :-



నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలం భీంగల్ గ్రామానికి చెందిన పీఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ భీంగల్ పాఠశాలను జిల్లా మానిటరింగ్ కమిటీ సందర్శించి పాఠశాలలోని అభ్యసన సామర్థ్యాలను పరిశీలించడం జరిగింది. పాఠశాలలో నిర్వహిస్తున్న గ్రంధాలయము మరియు సైన్స్ ల్యాబ్ కంప్యూటర్ ల్యాబ్ పరిశీలించారు. పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చిన్నయ్య, విస్సన్న, రమేష్, అశోక్ పాల్గొనగా, పాఠశాల హెచ్ ఎం మరియు ఎం ఈ ఓ స్వామి, లింబాద్రి రఘునాథ్, రాజ్‌కుమార్, వాసు దేవ్,వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

జాతీయ అవార్డు గ్రహీతకు ఘన సత్కారం

వనపర్తి అక్షిత ప్రతినిధి :



వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్ట్ ధనుష్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లాలో ఎంవీ రావు పౌండేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల జాతీయ పురస్కారం 2026 అవార్డును అందుకున్న సందర్భంగా కానాయపల్లి ఆరోగ్య వాకింగ్ క్లబ్ ఆధ్వర్యంలో వారి నివాసంలో శాలువా పూలబోకేతో ఘనంగా సత్కరించారు. ఇలాంటి అవార్డులు మరెన్నో తీసుకోవాలని ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు మీ వంతు పాత్ర ఉండాలని వ్యాయామ ఉపాధ్యాయులు శివనారాయణ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ధనుష్ మాట్లాడుతూ గ్రామం, వాకింగ్ క్లబ్ సభ్యుల సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి ఉంటుందని నాకు సన్మానం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకింగ్ క్లబ్ సభ్యులు రవీందర్ గౌడ్, సాయిలు, శేఖర్ గౌడ్, హోటల్ రాజు, బొజ్జన్న, లక్ష్మీనారాయణ, తోట వెంకటేష్, కొత్త నర్సింహా, దారమోని బాలరాజు, వెంకటేష్, నక్కల చిన్న నర్సింహా, రామన్ గౌడ్, నక్కల శాంతన్న, హరిబాబు, రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 15 దరఖాస్తులు

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :



మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో సోమవారం జరిగిన డివిజన్ స్థాయి ప్రజావాణిలో సుమారు 15 దరఖాస్తులు వచ్చినట్టు ఆర్డిఓ ఎస్.రమణారెడ్డి తెలిపారు. సోమవారం ప్రజవాణిలో మాట్లాడుతూ మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ కార్యాలయానికి 4, మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయానికి 5, నిడమానూరు తహసీల్దార్ కార్యాలయానికి 2, వేములపల్లి తహసీల్దార్ 1, త్రిపురారం 1, మిర్యాలగూడ తహసీల్దార్ 1, మండల వ్యవసాయ అధికారికి ఒక దరఖాస్తు వచ్చాయని తెలిపారు. ప్రజావాణిలో డిఎఓ జె. శ్రీనివాస్ శర్మ, ఎడిఎ కె.జగదీష్ రెడ్డి, మునిసిపల్ కమీషనర్ ఎన్.శ్రీజారెడ్డి, హార్టికల్చర్ ఆఫీసర్ నసీమా మెహ్రిన్, డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవరావు, నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఆదినారాయణ, ఎండి.అహ్మదుల్లా, బిక్షం, జనార్దన్, హెచ్డబ్లుఓలు జానిమియా, కిషోర్, దామరచర్ల ఐసిడిఎస్ సూపర్ వైజర్ రేవతి, ఎక్సైజ్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ

(జేఏసీ) ఆధ్వర్యంలో నాలుగవ రోజు నిరసన కార్యక్రమం



నడిగూడెం,అక్షిత న్యూస్:

నడిగూడెం మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపీడీవో) కార్యాలయంలో,మండల రెవెన్యూ అధికారి (తహసీల్దార్) కార్యాలయంలో సంబంధిత అధికారులకు వినతిపత్రాలు సమర్పించడం జరిగింది.మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తగిన సిఫారసులు చేయవలసిందిగా అధికారులను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా, నడిగూడెం మండలం, కరివిరాల తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు.మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు ఐక్యంగా పోరాడుతామని తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పట్టభద్రులు తమ ఓటును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి

తెలంగాణ రక్షణ సేన అభ్యర్థిగా ఆకాష్ కొల్లూరు బరిలోకి

నారాయణపేట, అక్షిత బ్యూరో:



రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నారాయణపేట జిల్లాలోని అర్హులైన పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తెలంగాణ రక్షణ సేన నారాయణపేట జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.గతంలో పట్టభద్రుల ఓటరుగా నమోదు చేసుకొని ఓటు వేసినవారు సైతం ప్రస్తుత ఎన్నికల కోసం మళ్లీ కొత్తగా ఫారం--18 నింపి నమోదు చేసుకోవాలని సూచించారు.తెలంగాణ రక్షణ సేన పార్టీ తరఫున పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బలహీన వర్గాలకు చెందిన ఆకాష్ కొల్లూరును పార్టీ అభ్యర్థిగా బరిలో నిలబెట్టడం జరిగిందని తెలిపారు.

నిరుద్యోగులు, ఉద్యోగులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలకు చట్టసభల్లో గొంతుకగా నిలవడమే తెలంగాణ రక్షణ సేన లక్ష్యమని పేర్కొన్నారు. పట్టభద్రుల హక్కుల పరిరక్షణ, నిరుద్యోగ సమస్యల పరిష్కారం, ఉద్యోగ అవకాశాల కల్పన, విద్యారంగ అభివృద్ధి, పట్టభద్రుల సంక్షేమం కోసం తెలంగాణ రక్షణ సేన నిరంతరం పోరాటం చేస్తుందని గవినోళ్ల శ్రీనివాస్ తెలిపారు.పట్టభద్రుల అభివృద్ధి, యువత భవిష్యత్తు, బలహీన వర్గాల ప్రాతినిధ్యం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు.నారాయణపేట జిల్లాలోని అర్హులైన పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నాయకులు ఉలిగుండం అనంత్ రెడ్డి, విట్లపూర్ గుట్టల నర్సింహా, మొగలమాడక నర్సిములు పాల్గొన్నారు.

నిర్ణీత గడువులోగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పూర్తి చేయాలి

కొత్త ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి

ఆసిఫాబాద్ అక్షిత బ్యూరో



రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ లోని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి కార్యాలయం నుండి అదనపు ఎలక్ట్రోరల్ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, నోటీసులు, హియరింగ్ ప్రక్రియ 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. ఫారం 6, 7, 8 దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని, తొలగించిన ప్రతి ఓటరును తొలగించడానికి గల కారణాలను స్పష్టంగా నమోదు చేయాలని, స్వీప్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే వ్యాసరచన రంగోలి పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయాలని తెలిపారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కె.హరిత, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, శిక్షణ ఉపపాలన అధికారి జాస్టిన్ జోయల్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను జిల్లాలో నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నోటీసులు, ఇయర్ రింగ్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేయడం జరిగిందని, ఫారం 6, 7, 8 దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తొలగించిన ఓటర్లకు సంబంధించి స్వీకింగ్ ఆర్డర్ లు సిద్ధం చేయడం జరిగిందని, స్వీప్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, రంగోలి పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

7500



వీబీజీఆర్ఏఎంజీ పథకంలో మునగ తోటల సాగుకు అవకాశం

సన్న, చిన్నకారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

రామన్నపేట అక్షిత ప్రతినిధి:



వీబీజీఆర్ఏఎంజీ పథకం కింద మునగ తోటల సాగు చేపట్టేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తోందని రామన్నపేట ఎంపీడీఓ ఆవుల రాములు తెలిపారు. ఐదు ఎకరాల లోపు భూమి కలిగిన సన్న, చిన్నకారు రైతులు ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా మునగ తోటల సాగు చేపట్టేందుకు ఆసక్తి ఉన్న రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అర్హులైన రైతులు సంబంధిత అధికారులను సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని తెలిపారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయించాలి

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు.

జిల్లా పౌర సరఫరాల శాఖ.



నారాయణ పేట, అక్షిత బ్యూరో:

నారాయణపేట జిల్లాలోని రైస్ మిల్లులు, హోల్‌సేల్/ రిటైల్ బియ్యం వ్యాపారులు ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారమే బియ్యాన్ని విక్రయించాలని నారాయణపేట జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు సూచించారు.ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం బిపిటి,కే ఎన్ యం రకం బియ్యం కిలో రూ. 66, ఆర్ ఎన్ ఆర్ తెలంగాణ సోనా రకం బియ్యం కిలో రూ. 74, హెచ్ఎంటి, జె ఎన్ ఆర్ రకం బియ్యం కిలో రూ. 79గా నిర్దేశించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం జిల్లా పౌరసరఫరాల అధికారి బాలరాజు, జిల్లా మేనేజర్ సైదులు, తహసీల్దార్లు, కొలతల శాఖ అధికారులు, పౌరసరఫరాల ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు జిల్లాలోని పలు రైస్ మిల్లులు, హోల్‌సేల్/ రిటైల్ బియ్యం వ్యాపార దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. బియ్యం విక్రయ ధరలను, తూకం మరియు కొలతలను పరిశీలించారు. జిల్లాలో సరిపడా బియ్యం నిల్వలు ఉన్నాయని, బియ్యం కొరత లేదని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు.

ప్రభుత్వం నిర్దేశించిన ధరల ప్రకారమే బియ్యాన్ని విక్రయించాలని, నిర్ణీత ధరలకు మించి విక్రయించకుండా సంబంధిత వ్యాపారులకు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్ణయించిన ధరల పట్టిక బోర్డులను ప్రతి రైస్ మిల్లు, హోల్‌సేల్,రిటైల్ బియ్యం వ్యాపార దుకాణాల్లో వినియోగదారులకు స్పష్టంగా కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విరుద్ధంగా అధిక ధరలకు బియ్యం విక్రయించడం, తూకం మరియు కొలతల్లో అక్రమాలకు పాల్పడటం వంటి ఉల్లంఘనలకు పాల్పడినట్లు గుర్తిస్తే సంబంధిత వ్యాపారులపై నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేయడంతో పాటు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు హెచ్చరించారు.వినియోగదారులు కూడా బియ్యం కొనుగోలు సమయంలో నిర్దేశిత ధరలను తెలుసుకొని, అధిక ధరలు వసూలు చేసినా లేదా తూకంలో మోసాలకు పాల్పడినా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని వారు కోరారు.

డ్రైవర్ కుటుంబానికి తోటి డ్రైవర్ల చేదోడు. ఆర్థిక సాయం అందజేత.

గరిడేపల్లి. అక్షిత ప్రతినిధి..



గరిడేపల్లి మండల పరిధిలోని రాయనిగూడెం గ్రామం లో మానవత్వంతో తోటి డ్రైవర్ కుటుంబానికి అండగా నిలిచిన లారీ డ్రైవర్లు తమ ఉదారతను చాటుకున్నారు. రాయనిగూడెం గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ గుండు బుచ్చి బాబు గత కొన్ని రోజుల క్రితం వృత్తిరీత్యా అనకాపల్లిలో లారీ నుంచి సరుకులు అన్‌లోడ్ చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కిందపడి తలకు తీవ్ర గాయాలై మృతిచెందారు.కుటుంబానికి ప్రధాన ఆధారంగా ఉన్న బుచ్చిబాబు ఆకస్మిక మరణంతో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయింది. కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న రాయనిగూడెం గ్రామ లారీ డ్రైవర్ యూనియన్ సంఘం ఆధ్వర్యంలో తోటి డ్రైవర్లు ముందుకొచ్చి ఆర్థిక సాయం అందించారు.కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావించి 30 వేల రూపాయల సహాయం అందించినట్లు డ్రైవర్లు తెలిపారు. తోటి డ్రైవర్ల కుటుంబానికి అండగా నిలిచిన వారి మానవత్వాన్ని గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గుండు సైదులు అజయ్. గోపీచంద్ నాగేంద్రబాబు. గోపి నరసింహారావు. పాల్గొన్నారు

వీబీజీఆర్ఏఎంజీ పథకంలో మునగ తోటల సాగుకు అవకాశం

సన్న, చిన్నకారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

రామన్నపేట అక్షిత ప్రతినిధి:

వీబీజీఆర్ఏఎంజీ పథకం కింద మునగ తోటల సాగు చేపట్టేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తోందని రామన్నపేట ఎంపీడీఓ ఆవుల రాములు తెలిపారు. ఐదు ఎకరాల లోపు భూమి కలిగిన సన్న, చిన్నకారు రైతులు ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా మునగ తోటల సాగు చేపట్టేందుకు ఆసక్తి ఉన్న రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అర్హులైన రైతులు సంబంధిత అధికారులను సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని తెలిపారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

రైతులను ఆదుకోకుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

కడ్తాల్‌ను కరువు మండలంగా ప్రకటించే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదు

కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్ ఆగ్రహం

కల్వకుర్తి అక్షర ప్రతినిధి



రైతులను ఆదుకోకుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల్లో గుణపాఠం తప్పదని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు.కల్వకుర్తి నియోజకవర్గంపై రేవంత్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని వారు మండిపడ్డారు.కడ్తాల్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం ఆపేది లేదని, రైతులు సాగు చేసిన పంటలు వర్షాభావ పరిస్థితుల కారణంగా ఎండిపోయి తీవ్రంగా నష్టపోయినా ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించకపోవడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.సోమవారం కడ్తాల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్ తదితరులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండేదని, అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు 24 గంటల పాటు నిరంతర విద్యుత్ సరఫరా అందించారని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో విద్యుత్ కోతలు విధిస్తుండటంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షురాలు శ్యామల ముదిరాజ్, వైస్ ప్రెసిడెంట్ భూపాల్, జగన్ యాదవ్, మాజీ వైస్ ఎంపిపి ఆనంద్, పట్టణ అధ్యక్షుడు కడారి రామకృష్ణ, నాయకులు వీరయ్య సర్పంచ్ గోపాల్ రామచందర్ ప్రియా రమేష్ చిట్టి రమేష్ మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్ యాదయ్య నరసింహ గౌడ్ శ్వేతా భూనాథ్ సులోచన సాయిలు భాగ్యమ్మ జంగయ్య పూజా దేవా మాజీ ఎంపీపీ సువాలి పంతు మాజీ ఎంపిటిసి రంగయ్య నాయకులు శ్రీనివాస్ గౌడ్ కోట్య నాయక్, రమేష్, కుమార్ లాయక్ అలీ, గణేష్ గౌడ్, రవి,యాదయ్య, పాండు నాయక్, వినోద్,సంతోష్ కుమార్ రమణ మహేష్ లింగం రాములు రామచంద్రయ్య మహేష్ శ్రీకాంత్ వెంకటేష్ నరసింహ అంజి శ్రీశైలం సాబీర్ రవి సరియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల డిఏ ఏరియర్స్ ను ఏక మొత్తంలో చెల్లించాలి

ఎమ్మెల్సీ ఎన్నికలలో పెన్షనర్ల సత్తా ఏమిటో ప్రభుత్వానికి తెలుస్తుంది

ఖమ్మం /అక్షిత బ్యూరో :



రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా సర్వసభ్య సమావేశం నగరంలోని పెన్షనర్స్ భవన్లో జిల్లా అధ్యక్షులు ఎం సుబ్బయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లూరి వేణు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత నెలలో విడుదల చేసిన రెండు డిఏల ఏరియర్సును ఏక మొత్తంలో చెల్లించాలని రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిలను విడుదల చేసి ప్రభుత్వం హడావిడిగా విడుదల చేసిన పెన్షనర్ల ఆరోగ్య కార్డులను అన్ని ఆసుపత్రులలో అమలు అయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రభుత్వం మూల్యం చెల్లించుకోవలసి ఉంటుందని హెచ్చరించారు. ఈనాడు ఉన్న ప్రభుత్వం అధికారంలోనికి రావడానికి ఉద్యోగులు పెన్షనర్లు కారుకులయ్యారని అధికారం చేపట్టిన తర్వాత ఉద్యోగ పెన్షనర్లను తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తూ కనీసం హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తూ పెన్షనర్ల బలవన్మరణానికి ఈ ప్రభుత్వం కారణమైందని ఇప్పటికైనా ప్రభుత్వం పెన్షనర్ల పెండింగ్ బకాయిలను ఏక మొత్తంలో చెల్లించి పే రివిజన్ కమిటీ రిపోర్టును వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 1,80,000 మంది పెన్షనర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం విన్నపాన్ని ప్రభుత్వం నడిచెవిన పెడితే ప్రతి పెన్షనర్ కుటుంబం వెనుక ఎన్ని ఓట్లు ఉన్నాయో ఒకసారి ప్రభుత్వం ఆలోచించాలని ఇప్పటికైనా ప్రభుత్వం పెన్షనర్ల బకాయిలు విడుదల చేసి ఆరోగ్య కార్డులను అమలు చేయని ఆసుపత్రులపై చర్యలు తీసుకుని వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మంలోని అఖిల కంటి ఆసుపత్రి చైర్మన్ మధుగారు వీడియో ద్వారా కంటి సమస్యలు వాటి పరిష్కార మార్గాలను పెన్షనర్లకు ప్రదర్శన ద్వారా చూపించారు. అనంతరం నవంబర్ నెలలో జన్మదినం గల పెన్షనర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దుబాకుల వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు జిల్లా ఆర్థిక కార్యదర్శి ఆర్ వెంకట్ నారాయణ జిల్లా నాయకులు జనార్దన్ దుర్గాదేవి కాజా మొయినుద్దీన్ సీతారామయ్య శ్రీనివాసరావు ఉపేందర్ రావ్ తో పాటు నగర శాఖ నాయకులు దొడ్డా రమేష్ శంకర్రావు రాధాకృష్ణ చావగాని బాబు ఆదినారాయణ నాగేశ్వరరావు యు వెంకటేశ్వర్లు గురవయ్య రమణ యాదవ్ తో పాటు 200 మంది పెన్షనర్లు పాల్గొన్నారు.

క్రికెట్ లో ఉత్తమ ప్రతిభ చూపాలి

ఉన్నత స్థానాలకు ఎదగాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

యువ క్రికెట్ క్రీడాకారినికి క్రికెట్ కిట్, సామగ్రి అందించిన జిల్లా కలెక్టర్

రాజన్న సిరిసిల్ల, అక్షిత



క్రికెట్ పోటీల్లో గూడెపు వంశిక ఉత్తమ ప్రతిభ చూపాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. ఈ నెల 12 వ తేదీ నుంచి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయస్థాయిలో జమ్మూ కశ్మీర్ రాష్ట్రంలో నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్లో రాష్ట్రం తరఫున జిల్లా నుంచి ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామానికి చెందిన గూడెపు వంశిక పాల్గొననున్నదిఆ క్రీడాకారిణికి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పోర్ట్స్ కిట్, సామగ్రి అందజేసి.. అభినందించారు నిత్యం సాధన చేయాలని, మంచి ప్రతిభ చూపి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి, మత్స్య శాఖ అధికారి సౌజన్య, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి రాందాసు తదితరులు పాల్గొన్నారు.

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్ఓలకు అండగా డీఈఓ?

ఏడుగురు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లపై చర్యలు తీసుకోవాలి

కలెక్టర్‌కు ఆర్టీఐ కార్యకర్త కుసుమ రామకృష్ణ ఫిర్యాదు

అక్షిత ప్రతిని భూపాలపల్లి



కేజీబీవీ పాఠశాలల్లో అన్‌స్పెంట్ బడ్జెట్ వినియోగంలో అక్రమాలు జరిగాయంటూ ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు జిల్లా విద్యాశాఖ అధికారి ఎలాంటి చర్యలు తీసుకోలేదని సమాచార హక్కు చట్ట కార్యకర్త కుసుమ రామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు..సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్ సెల్‌లో జిల్లా కలెక్టర్‌కు రామకృష్ణ జిల్లా విద్యాశాఖ అధికారిపై ఫిర్యాదు చేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేజీబీవీల్లో మిగిలిన అన్‌స్పెంట్ బడ్జెట్‌ను పాఠశాల మరమ్మతులు, అవసరమైన వస్తువుల కొనుగోలుకు వినియోగించాలని రాష్ట్ర డైరెక్టర్ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. అయితే భూపాలపల్లి, టేకుమట్ల, రేగొండ, గణపురం, చిట్యాల, మొగుళ్లపల్లి, మహదేవపూర్ కేజీబీవీల స్పెషల్ ఆఫీసర్లు నిబంధనలకు విరుద్ధంగా లక్షలాది రూపాయలతో నాసిరకం వస్తువులను అధిక ధరలకు కొనుగోలు చేశారని ఆరోపించారు. కొన్ని బిల్లులను పాఠశాల అకౌంటెంట్లు, వారి బంధువుల పేర్లతో పీపీఏలు చేసినట్లు పేర్కొన్నారు. డైట్ బిల్లుల్లోనూ అధికంగా చెల్లింపులు జరిగినట్లు ఆరోపించారు.ఈ అక్రమాలపై సెప్టెంబర్ 10న ఆధారాలతో సహా జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత ఏడుగురు స్పెషల్ ఆఫీసర్లతో పాటు బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు..

దీపావళి వేళ ప్రమాదాలకు తావివ్వొద్దు

పటాకుల విక్రయాలకు లైసెన్స్ తప్పనిసరి

దీపావళి పండుగను చెడుగా కాకుండా మంచిగా జరుపుకోవాలి

లైసెన్స్ లేకుండా పటాకులు అమ్మితే చర్యలు

బాణసంచా దుకాణాలకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి

పటాకులు కాల్చే వారు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలి

అసిస్టెంట్ డిస్ట్రిక్ ఫైర్ ఆఫీసర్ వి. ధనుంజయ రెడ్డి

మేడ్చల్, అక్షిత ప్రతినిధి:







అందరి జీవితాల్లో వెలుగులు నింపే దీపావళి పండుగను చెడుగా కాకుండా మంచిగా గుర్తుండిపోయేలా జరుపుకోవాలని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అసిస్టెంట్ డిస్ట్రిక్ ఫైర్ ఆఫీసర్ వి.ధనుంజయ రెడ్డి సూచించారు. శామీర్ పేట్ మండలం తుర్కపల్లి లోని అగ్నిమాపక కేంద్రంలో గల తన ఛాంబర్ లో అసిస్టెంట్ డిస్ట్రిక్ ఫైర్ ఆఫీసర్ వి.ధనుంజయ రెడ్డి పలు సూచనలు, జాగ్రత్తలు ప్రజలకు వెల్లడించారు. దీపావళి పండుగ సందర్భంగా ప్రజలు కాల్చే పటాకుల వల్ల గాలి కాలుష్యం కాకుండా మున్ముందు తరాలకు కూడా కలుషితం లేని గాలిని అందించేలా పండుగను జరుపుకోవాలని చెప్పారు.

బ్రేడ్ లైసెన్స్ లేకుండా పటాకులు అమ్మితే చర్యలు

దీపావళి పండుగ సందర్భంగా మేడ్చల్, శామీర్ పేట్, మూడు చింతలపల్లి మండలాల ప్రజలు దీపావళి వేడుకలను ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అసిస్టెంట్ డిస్ట్రిక్ ఫైర్ ఆఫీసర్ వి.ధనుంజయ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ప్రజలకు, బాణాసంచా దుకాణాల యజమానులకు ధనుంజయ రెడ్డి పలు సూచనలు చేశారు. బాణాసంచా దుకాణాలతో పాటు, పటాకులు కాల్చే ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా మా ఫైర్ డిపార్ట్మెంట్ నుండి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని అసిస్టెంట్ డిస్ట్రిక్ ఫైర్ ఆఫీసర్ తెలిపారు. గ్రామాల్లో, పట్టణాల్లో బాణాసంచా దుకాణాలు పెట్టి పటాకులు అమ్మాలనుకునే వారు తప్పనిసరిగా ట్రేడ్ లైన్స్ పొంది ఉండాలని సూచించారు. ఎవరైతే పటాకులు అమ్మాలనుకుంటున్నారో వారు మా వెబ్ సైట్ (ఫైర్. తెలంగాణ. గవర్నమెంట్.ఇన్) లో సిటిజెన్ లాగిన్ లోకి వెళ్లి మేయిల్ తో లాగిన్ అయిన తరువాత టెంపరరి షాప్, పర్మినెంట్ షాప్, గోడౌన్ అనే మూడు ఆప్షన్ లో మీరు ఏది పెట్టాలనుకుంటే ఆ పర్మిషన్ 500 రూపాయలు ఛాలన్ కట్టి తీసుకోవాలని సూచించారు. అలా కాదని ఎవరు పడితే వారు ఇష్టానుసారంగా బాణాసంచా దుకాణాలు నడిపిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాణాసంచా దుకాణాల్లో, పటాకులు కాల్చే ప్రదేశంలో ఫైర్ ఆక్సిడెంట్ జరిగినట్లయితే 101 కు ఫోన్ చేసి సమాచారం ఇస్తే మా ఫైర్ సిబ్బంది వెంటనే స్పందించి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూసుకుంటారని తెలిపారు.

బాణసంచా దుకాణాలకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి

బాణాసంచా దుకాణాలు నడిపించే వారు, పటాకులు కాల్చే వారు పలు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని అసిస్టెంట్ డిస్ట్రిక్ ఫైర్ ఆఫీసర్ వి.ధనుంజయ రెడ్డి సూచించారు. బాణాసంచా దుకాణాలు నడిపించే వారు, పటాకులు కాల్చే వారు దగ్గరలో వాటర్ డ్రమ్స్ పెట్టుకోవాలని, ఫైర్ సేఫ్టీ కిట్, బాణాసంచా దుకాణాల్లో ఎట్టిపరిస్థితిలో మైనర్లు ఉద్యోగులుగా పెట్టకూడదన్నారు. పటాకులు కొనుగోలు చేసే వారు షాపు దగ్గరలో కాల్చవద్దని ఆయన తెలిపారు. అదేవిదంగా దుకాణా దారులు పెట్టే స్టాల్ చుట్టు ప్రక్కల ఎక్కుల గ్యాప్ ఉండేలా చూడాలని, పటాకులు కాల్చే వారు దగ్గర ఉండి కాల్చవద్దని హెచ్చరించారు. పటాకులు కాల్చే వారు దగ్గరలో నీటిని ఉంచడంతో పాటు మిగతా పటాకులను దూరంగా ఉంచాలన్నారు. కాలుష్యం కాకుండా పటాకులు కాల్చాలన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలు పనితీరును తెలుసుకున్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులు..

సిద్దిపేట, అక్షిత ప్రతినిధి:



నంగునూరు మండలం నర్మెట ప్రాథమిక పాఠశాల నాలుగు ఐదు తరగతుల విద్యార్థులు ఈరోజు క్షేత్ర పర్యటనలో భాగంగా గ్రామంలోని పంచాయతీ కార్యాలయం మరియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు ను సందర్శించడం జరిగింది. టీవీఎస్ ఎన్విరాన్మెంటల్ సైన్స్ పాఠ్యపుస్తకంలోని ప్రభుత్వ రంగ సంస్థలు అనే పాఠ్యాంశాలలో భాగంగా స్థానికంగా గ్రామంలో ఉన్నటువంటి పంచాయతీ కార్యాలయం మరియు జాతీయ బ్యాంక్ అయినటువంటి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను విద్యార్థులు సందర్శించడం జరిగింది. ఇట్టి క్షేత్ర పర్యటనలో గ్రామ సచివాలయానికి వెళ్లి అక్కడి సర్పంచ్ ఛాంబర్ మరియు కార్యదర్శి చాంబర్ వార్డు మెంబర్లు సమావేశం మందిరాన్ని వీక్షించి గ్రామపంచాయతీ ప్రజలకు అందిస్తున్నటువంటి సేవలను అడిగి ప్రత్యక్ష అనుభవాన్ని విద్యార్థులు పొందినారు అనిపాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎనగందుల మనీష్ కుమార్ తెలియజేశారు. గ్రామపంచాయతీ విధులు గ్రామంలో ఉన్నటువంటి జనాభా వివరాలు ఫుడ్ సెక్యూరిటీ కార్డ్స్ రేషన్ కార్డ్స్ సంఖ్య మరియు ప్రభుత్వం అందిస్తున్నటువంటి పథకాల లబ్ధిదారుల గురించి సవివరంగా విద్యార్థులు ప్రత్యక్షంగా గ్రామ కార్యదర్శి సురేష్ రెడ్డి ని మరియు జిపిఓ సాయిలు ను అదేవిధంగా గ్రామ సర్పంచి శనిగరం స్వాతి బాబును అడిగి తెలుసుకున్నారు. అనంతరం బ్యాంకుకు వెళ్లి వారు అందిస్తున్నటువంటి సేవలను అడిగి తెలుసుకున్నారు. బ్యాంకు మేనేజర్ అనిల్ బ్యాంకు అందిస్తున్నటువంటి అనేక సేవలను విద్యార్థులకు వివరించారు. ప్రత్యక్షంగా బంగారం స్వచ్ఛతను విద్యార్థులకు చూపించారు. ఇలాంటి క్షేత్ర పర్యటనలు విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం కలిగి వారి నిత్యజీవితంలో ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎండి అర్షద్ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల కొరకు సమయానికి బస్సులు నడపాలి

ప్రతి పల్లెకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని సంతకాల సేకరణ...

ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్, తీగుళ్ల శ్రీనివాస్

చౌటుప్పల్/ అక్షిత న్యూస్



చౌటుప్పల్ మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల నుంచి విద్యాభ్యాసం కోసం చౌటుప్పల్‌కు వచ్చే విద్యార్థులు ఎదుర్కొంటున్న ఆర్టీసీ బస్సుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ బస్టాండ్ ఆవరణలో విద్యార్థుల సంతకాల సేకరణ కార్యక్రమం తీగుళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు..ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్, తిగుళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థులు చౌటుప్పల్‌లోని వివిధ విద్యాసంస్థలకు చదువుకోవడానికి వస్తున్నప్పటికీ, సరైన బస్సు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా మునుగోడు, చండూరు, గట్టుప్పల్ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు సరిపడా బస్సులు లేకపోవడంతో కళాశాలలకు సమయానికి చేరుకోలేకపోతున్నారని పేర్కొన్నారు.మండలాగూడెం నుంచి చౌటుప్పల్‌కు వచ్చే బస్సును పర్మినెంట్‌గా నడపాలని, గట్టుప్పల్ ప్రాంతం నుంచి వచ్చే విద్యార్థులకు రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో వెంటనే అదనపు బస్సులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మునుగోడు నుంచి చౌటుప్పల్‌కు వచ్చే విద్యార్థులకు బస్సుల సంఖ్య పెంచాలని, చండూరు ప్రాంతం నుంచి వచ్చే విద్యార్థులకు కళాశాల సమయాలకు అనుగుణంగా బస్సులు నడపాలని, చౌటుప్పల్ నుంచి నల్గొండకు వెళ్లే బస్సుల సంఖ్య కూడా పెంచాలని కోరారు.గ్రామాలకు సరైన బస్సు సౌకర్యం లేకపోతే విద్యార్థులకు పూర్తిస్థాయిలో విద్య ప్రయోజనం ఎలా కలుగుతుందని ప్రశ్నించారు. కాబట్టి జిల్లా ఆర్టీసీ రీజినల్ మేనేజర్ వెంటనే స్పందించి, విద్యార్థులకు బస్సు సౌకర్యం లేని గ్రామాలను గుర్తించి అదనపు బస్సులను ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల సహాయ కార్యదర్శి సాతిరి మనోజ్ కుమార్, ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు ఇరిగి వరుణ్ తేజ్, నాయకులు వెలిజాల సాయి, రామ్ చరణ్, మనోహర్, సాయి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గుర్రాలపాడులో డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ

చిన్నారులకు యూనిఫామ్‌ల పంపిణీ

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ

ఖమ్మం /అక్షిత బ్యూరో :



ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు గుర్రాలపాడులో నూతన డిజిటల్ / స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా 7వ వార్డు కౌన్సిలర్ బుర్ర మహేష్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తుంబూరు దయాకర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మంత్రి పొంగులేటి ఆశీస్సులతో అర్హులైన పేద నిరుపేద కుటుంబాలకు ఆహార భద్రత కల్పించాలనే లక్ష్యంతో నూతన డిజిటల్ / స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ రేషన్ దుకాణాల ద్వారా ఉచిత సన్న బియ్యంతో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు అవకాశం కలుగుతుందని నాయకులు పేర్కొన్నారు.

అనంతరం గుర్రాలపాడులోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. చిన్నారుల విద్యాభివృద్ధి సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి కౌన్సిలర్లు బానోత్ ప్రసాద్ బానోత్ దివ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోర్నే సీతారాములు 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కర్లపూడి భద్రకాళి 28వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల రామ్మోహన్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అంగన్‌వాడీ సిబ్బంది జ్యోతి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

50 విద్యార్థులకు ఉచిత స్పోర్ట్స్ డ్రెస్ షూస్

కుమారి బ్రహ్మయ్య,కమరి నవీన్ సహకారంతో

ఉన్నత విద్యతోపాటు క్రీడా రంగానికి కూడా సహకరించాలని

షాద్ నగర్, అక్షిత ప్రతినిధి



రంగా రెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం ఫరూక్నగర్ మండల్ కొండన్నగూడ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గత సంవత్సరం 12 మంది విద్యార్థులు ఉండగా టీచర్ల ,గ్రామస్తులు, సర్పంచు సహకారంతో సంవత్సరం 50 మందు ప్రైవేట్ పాఠశాల నుంచి ప్రభుత్వ పాఠశాలలో చేరారు. విద్యార్థులకు ఉచితంగా స్పోర్ట్స్ డ్రెస్ చేర్లు టేబుల్స్ గ్రామంలో సీసీ కెమెరాలతో పాటు గ్రామ అభివృద్ధిలో కూడా సహాయం చేసేందుకు తన వంతు కృషిని అందజేసినట్టు విద్యార్థుల పట్ల ఎలాంటి సహాయ సహకారాల కైనా నేను ముందుంటానని తెలిపారు గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులకు నోట్ బుక్స్ స్పోర్ట్స్ డ్రెస్ బ్యాగులు పెన్నులు అందజేసినట్టు తెలిపారు అనంతరం గ్రామ అభివృద్ధి తో పాటు విద్యార్థులకు సహకరించిన కుమ్మరు బ్రహ్మయ్య ,కమరి నవీన్ కు ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సత్కరించారు చేశారు

ఈ కార్యక్రమంలోప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ దుర్గారావు, నూకరాజు, విలేజ్ సెక్రెటరీ నాగమణి, పాఠశాల చైర్మన్ ఈశ్వరమ్మ, సర్పంచ్ అనురాధ సురేష్ గౌడ్, ఉపసర్పంచ్ నరసింహులు యాదవ్, మాజీ సర్పంచ్ వై శ్రీనివాస్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ జై ఆంజనేయులు గౌడ్ మరియు వార్డు మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్న...

7 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ ఎల్ ఓ సీ అందజేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



గంగాధర అక్షిత న్యూస్

చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర మండలానికి చెందిన గంగాధర ఏఎంసీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్ ఇటీవల ఊపిరితిత్తులు మరియు గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చేరారు. ప్రస్తుతం అక్కడ అతడు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నాడు.ఈ విషయం తెలుసుకున్న చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సోమవారం నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి తోట కరుణాకర్ మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, అధైర్యపడవద్దని ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్యం అందించాలని అక్కడి వైద్యులను కోరారు.

తోట కరుణాకర్ వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 7,00,000/- (ఏడు లక్షల రూపాయల)పత్రాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆసుపత్రిలో వారి కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేశారు. నిరుపేదలకు, కష్టాల్లో ఉన్న వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షిత బ్యూరో మంచిర్యాల :

ప్రజావాణిలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మందమర్రి మండలం రామకృష్ణాపూర్ కు చెందిన లింగంపల్లి లక్ష్మి తాను, తన భర్త వృద్ధులమని, తను దివ్యాంగురాలు అని, తన భర్త కూలీగా పనిచేసి పోషిస్తున్నాడని, రెండు పడక గదుల ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నెపల్లి మండలం లింగాల గ్రామానికి చెందిన శివలి జగదీష్ తాను సమాచార హక్కు చట్టం క్రింద అడిగిన సమాచారాన్ని ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన లక్షెట్టి రాజమల్లు తనకు జి.ఓ. నం.59 క్రింద తన ఇంటి క్రమబద్ధీకరణ కొరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు



అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని శ్రీశ్రీ నగర్ కు చెందిన జనగామ రాజబాబు తాను జి.ఓ. నం.59 క్రింద దరఖాస్తు చేసుకొని రుసుము కూడా చెల్లించడం జరిగిందని, పట్టా ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం చింతగూడ గ్రామానికి చెందిన మేకల అక్షయ్ కుమార్ ఎస్.సి., ఎస్.టి. సబ్ ప్లాన్, ఇతర నిధులు సత్వరమే మంజూరు చేసి గ్రామంలోని కాలనీలలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, గ్రామంలో శిథిలావస్థకు చేరిన జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల అభివృద్ధి పనులను తక్షణమే చేపట్టాలని కోరుతూ వేరువేరు దరఖాస్తులు అందజేశారు. మందమర్రి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన జగ్గం బొందయ్య తనకు గ్రామ శివారులో గల భూమిలో కొందరు దౌర్జన్యంగా అక్రమంగా ఇల్లు నిర్మించుకుంటూ విక్రయాలకు పాల్పడుతున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

అనంతరం బీర్సాముండా 151 జయంతిని పురస్కరించుకుని గ్రామస్థాయిలో చేపట్టిన జన జాతీయ గౌరవ దివస్ కార్యక్రమాల సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ వరకు జన జాతీయ గౌరవ దివస్ లో భాగంగా గిరిజనుల చరిత్ర, వారసత్వం, స్వాతంత్ర పోరాటంలో పాత్ర, మౌలిక వసతులు కల్పన, చిత్రలేఖనం పోటీల నిర్వహణ, గిరిజన సంస్కృతి, స్వాతంత్ర సమరయోధులపై వ్యాసరచన, కథా రచన, కవితలు, క్విజ్ పోటీలు, చేతివృత్తులు, సంగీతం, నృత్యాలపై శిక్షణ శిబిరాలు, విద్య, పోషకాహారం, సంక్షేమ పథకాల అమలు, మొక్కలు నాటడం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, గిరిజన రంగాలలో ప్రతిభ చూపి ఆదర్శంగా నిలిచిన వ్యక్తులను సన్మానించడం జరుగుతుందని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపుల నిషేధం పేరుతో ఏకపక్ష నిర్ణయాలు!

రాజకీయ కక్షతోనే కేసులు పెట్టించారంటూ గ్రామస్థులు ఆరోపణలు



నారాయణపేట, అక్షిత బ్యూరో:

దామరగిద్ద మండలం,కంసాన్ పల్లి గ్రామంలో బెల్టు షాపుల నిషేధం పేరుతో గ్రామపంచాయతీ పాలకవర్గం ఏకపక్షంగా వ్యవహరిస్తోందని గ్రామస్థులు,బాధితులు ఆరోపించారు.గత 20 సంవత్సరాలుగా గ్రామ సర్పంచ్ బెల్టు షాపు నిర్వహించారని వారు ఆరోపిస్తూ,ఇప్పుడు మద్యం విక్రయాల నిషేధం గురించి మాట్లాడటం పట్ల ప్రశ్నలు లేవనెత్తారు.


గ్రామంలో బెల్టు షాపుల నిషేధం స్వాగతించదగిన నిర్ణయమేనని, అయితే దండోరా వేయించి గ్రామ ప్రజలకు ముందస్తు సమాచారం ఇచ్చి,గ్రామసభ నిర్వహించి తీర్మానం చేసి ఉంటే తాము కూడా మద్దతు ఇచ్చేవారమని బాధితులు తెలిపారు.ఇప్పటికీ నిషేధానికి తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

అయితే రాజకీయ కక్షతో, అధికార అండను ఉపయోగించుకొని తమకు పడని వ్యక్తులపై ఎక్సైజ్ అధికారుల ద్వారా కేసులు నమోదు చేయించారని వారు ఆరోపించారు.మరోవైపు, కొందరు తమ అనుచరులుగా భావిస్తున్న వ్యక్తులు ఇప్పటికీ బెల్టు షాపులు నిర్వహిస్తున్నారని పేర్కొంటూ,నిషేధాన్ని అందరికీ సమానంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.గ్రామ సర్పంచ్ కుమారుడు ఇంతకుముందు బెల్టు షాపులు నిర్వహించే వారిని గుడి కట్టడానికి డబ్బులు అడిగాడని,గుడి కట్టడం మొదలుపెడితే మేము ఇస్తామని చెప్పామని అది కాదు అని నేను అడిగినప్పుడు డబ్బులు ఇవ్వలేదని ఎవరికైనా ఒకరికి టెండర్ వేస్తానని చెప్పి గ్రామంలో ఒకే బెల్ట్ షాప్ నిర్వహించాలని ఇష్టం వచ్చినట్టు మాతో చెప్పడం జరిగిందని,దాన్ని మేము వ్యతిరేకించడం వలన ఈ రకంగా గత్యంతరం లేకుండా బెల్ట్ షాపు గ్రామంలో నిషేధంకి కొనుకున్నాడని బాధితులు ఆరోపించారు.

ఈ వ్యవహారంలో గ్రామ సర్పంచ్ కుమారుడు,కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకుడు శ్రీనివాస్ పాత్రపైనా బాధితులు ఆరోపణలు చేశారు.

సంబంధిత వ్యక్తుల వివరణ తీసుకొని,ఎక్సైజ్ అధికారులకు గురువారం నాడు ఇదే అంశం పైన సమాచారం ఇవ్వడం జరిగిందని,ఎక్సైజ్ అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని, రాజకీయ వివక్ష లేకుండా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని మాకు న్యాయం చేయాలని బాధితులు గ్రామస్తులు మీడియాని సంప్రదించారు. ఈ కార్యక్రమంలో బాధితులు,గ్రామ వార్డ్ నంబర్లు గంజి భీమప్ప,వడ్డే రవి, మాజీ ఎంపీపీ కిష్టప్ప, గ్రామస్థులు,బాధితులు జింక బసప్ప,చన్ను బసప్ప,గోకం వెంకటేష్,ఆకుల రాములు, ఈ.రాజమ్మ, బాల్చందర్, వెంకటయ్య గౌడ్,బస్వారాజ్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ లు జింక శీను,సోమప్ప లు కోరారు.

కేంద్ర హోం మంత్రి అమిత్ షా మహా పాదయాత్రకు తరలిన బీజేపీ శ్రేణులు



కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:

కేంద్ర హోంమంత్రి అమిత్ షా హైదరాబాద్ నగరానికి విచ్చేస్తున్న సందర్భంగా, హైదర్‌నగర్‌లోని బృందావన్ కాలనీలో ఉన్న బీజేపీ కార్యాలయం నుంచి వీరు యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అమిత్ షా పాదయాత్ర సమావేశానికి బయలుదేరడం జరిగింది.

దామరగిద్ద మండల ఉపాధి హామీ కార్యాలయంలో

అధికారుల సమయపాలన ఏదీ?

ఉదయం 10:40 గంటలైనా హాజరు కాని అధికారులు


ప్రజలు, ప్రజాప్రతినిధుల అసహనం

నారాయణపేట, అక్షిత బ్యూరో:

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలోని ఉపాధి హామీ కార్యాలయంలో అధికారుల సమయపాలనపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.సోమవారం ఉదయం 10 గంటల 40 నిమిషాల సమయంలోనూ కార్యాలయానికి సంబంధిత అధికారులు చేరుకోకపోవడంపై ప్రజలు, ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్దిష్ట సమయానికి విధులకు హాజరుకావాల్సిన అధికారులు ఇలా ఆలస్యంగా రావడం వల్ల వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ విషయంపై ఓ గ్రామ సర్పంచ్ కూడా విలేకరి ఎదుట తన అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిసింది.

ఉపాధి హామీ పథకానికి సంబంధించి ఏపీఓ, సాంకేతిక సిబ్బందిలో కొందరు క్షేత్రస్థాయి పనులపై వెళ్లి ఉండవచ్చని భావించినప్పటికీ, కార్యాలయంలో ఉండాల్సిన కంప్యూటర్ ఆపరేటర్లు, ఇతర సిబ్బంది సైతం నిర్దిష్ట సమయానికి అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందని ప్రజలు పేర్కొంటున్నారు. కార్యాలయానికి వచ్చిన ప్రజలకు అవసరమైన సమాచారం, సేవలు సకాలంలో అందించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని గుర్తుచేస్తున్నారు.



ప్రభుత్వ కార్యాలయాల్లో సమయపాలన తప్పనిసరిగా అమలయ్యేలా ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేపట్టాలని ప్రజలు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. విధులకు ఆలస్యంగా హాజరవుతున్న సిబ్బందిపై విచారణ జరిపి, వాస్తవాలు నిర్ధారణ అయిన అనంతరం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఎంపీడీవో వివరణ

దామరగిద్ద ఎంపీడీవో సాయి లక్ష్మీ ఇట్టి విషయం పైన పత్రిక విలేఖరి వివరణ కోరగా ఇకమీదట సమయపాలన పాటించని అధికారుల పైన చర్యలు తీసుకుంటామని, సమయపాలన పాటించడం అధికారుల ను వార్నింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

గిరిజనుల సమస్యలను ప్రశ్నిస్తే కేసులు పెడతారా?

రాజు నాయక్‌పై కేసులు ఎత్తివేయాలి..

గిరిజన డిక్లరేషన్ అమలు చేయాలి

సేవాలాల్ సేన, టీఆర్పీ పార్టీ నాయకుల డిమాండ్

నారాయణపేట, అక్షిత బ్యూరో:

గిరిజనుల సమస్యలను ప్రశ్నిస్తున్న రాజు నాయక్‌పై నమోదైన కేసులను బేషరతుగా ఉపసంహరించుకోవాలని,చేవెళ్ల వేదికగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గిరిజన డిక్లరేషన్‌ను తక్షణమే అమలు చేయాలని టీఆర్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎం. శివ వీరారెడ్డి, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ హుస్సేన్ నాయక్ బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు బోదిగేల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గిరిజనుల హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం, అభివృద్ధి కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.

సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన గిరిజన గళం పోరుయాత్ర సమావేశంలో శివ వీరారెడ్డి మాట్లాడారు. 'తెలంగాణ యువగళం' ఛానల్ ద్వారా గిరిజనులకు జరుగుతున్న అన్యాయాలను రాజు నాయక్ వెలుగులోకి తెస్తున్నారని తెలిపారు. గిరిజనుల సమస్యలను చట్టబద్ధంగా ప్రశ్నిస్తున్న వారిపై కేసులు నమోదు చేయడం ఏమిటని ప్రశ్నించారు. గిరిజనులపైనే గిరిజనులతో కేసులు పెట్టించడం సరికాదన్నారు.

ఎమ్మెల్యే పిఏ చిట్టెం మాధవరెడ్డిపై మట్టి, ఇసుక దోపిడీకి సంబంధించిన ఆరోపణలు, అనుచరులకు సంక్షేమ పథకాల కేటాయింపు, ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేయిస్తున్నారనే ఆరోపణలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు ఎమ్మెల్యే అందుబాటులో లేకపోతే ప్రశ్నించే హక్కు ప్రజలకు ఉందన్నారు. రాజు నాయక్‌పై నమోదైన కేసుల విషయమై గతంలోనే ఎస్పీని కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఇదిలా ఉండగా, సేవాలాల్ సేన ఆధ్వర్యంలో గత ఏడు రోజులుగా నిర్వహిస్తున్న 'గిరిజన గళం -- తండాలలో నిద్ర' కార్యక్రమంలో భాగంగా సోమవారం అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు బాణావత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో గిరిజనులకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత



వాటి అమలును విస్మరించిందని విమర్శించారు. చేవెళ్ల గిరిజన డిక్లరేషన్ కేవలం ఎన్నికల హామీగా మిగిలిపోకూడదని, అందులో పేర్కొన్న అంశాలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

జిల్లా జనాభాలో ఏడు శాతం ఉన్న గిరిజనులకు రాజకీయ, నామినేటెడ్ పదవుల్లో తగిన ప్రాధాన్యం కల్పించడం లేదని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజనులను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నారని ఆరోపించారు. బంజారా భవన్ నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని కోరారు.

రాజు నాయక్‌పై నమోదైన కేసులను ఉపసంహరించుకోవడంతో పాటు గిరిజన డిక్లరేషన్‌ను అమలు చేయకపోతే డీజీపీ స్థాయి అధికారులను కలిసి ఫిర్యాదు చేస్తామని, పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి ఎన్నికల్లో పోటీ చేస్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు రాజు రాథోడ్, శ్రీనివాస్ నాయక్, ప్రచార కార్యదర్శి తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ అక్షిత బ్యూరో

ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీలో ప్రజావాణి నిర్వహించగా అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాసరెడ్డి, డిఆర్ఓ స్వామి తదితర శాఖల అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం దరఖాస్తులు 287 రాగా అత్యధికంగా కరీంనగర్ ఆర్డీవో కార్యాలయానికి 121, కరీంనగర్ నగర పాలికకు 45, హుజురాబాద్ ఆర్డీవో కార్యాలయానికి 39 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోర్టు కేసులు, లోకాయుక్త కేసులు, ఎన్ హెచ్ఆర్సీ, విద్యా సంబంధిత దరఖాస్తులను పెండింగ్ లో ఉ



ంచకుండా పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.ఆయా మండలాలు రెవెన్యూ డివిజన్ కార్యాలయాల్లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంతో పాటు అధికారుల పనితీరును డీఆర్వో స్వయంగా పర్యవేక్షిస్తారని తెలిపారు.

కరీంనగర్ 'శ్రీ వెంకటేశ్వర ఫైర్‌వర్క్స్' ఆధ్వర్యంలో పటాకుల విక్రయాలు

స్టాల్ నెం. 2లో ప్రత్యేక ఆకర్షణగా కేజీ సేల్

కరీంనగర్ అక్షిత బ్యూరో

దీపావళి పండుగను పురస్కరించుకుని కరీంనగర్ పద్మనగర్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో పెద్ది వేణుగోపాల్ అండ్ బ్రదర్స్ వారి సౌజన్యంతో ఏర్పాటైన 'శ్రీ వెంకటేశ్వర ఫైర్‌వర్క్స్' (స్టాల్ నెం. 2) ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటోంది. అన్ని రకాల బ్రాండెడ్ పటాకులు ఇక్కడ ప్రత్యేక ధరలకు లభిస్తున్నాయని నిర్వాహకులు తెలిపారు. పండుగను ఆనందంగా జరుపుకునేందుకు వీలుగా స్టాల్ నెం. 2లో ప్రత్యేకంగా '2 కేజీ సేల్' ఆఫర్‌ను అందుబాటులోకి తెచ్చారు.అన్ని రకాల ప్రసిద్ధ బ్రాండ్లకు చెందిన టపాసులు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని, కరీంనగర్ పట్టణం పద్మనగర్,ఎగ్జిబిషన్ గ్రౌండ్లో స్టాల్ 2 ను సందర్శించాలని ,కస్టమర్లు నాణ్యమైన పటాకులను తక్కువ ధరలకే కొనుగోలు చేయడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.పటాకుల కొనుగోలుకు మరిన్ని వివరాల కోసం 9849353076,9885023012, 9885544436 చరవాణి నంబర్లు సంప్రదించవచ్చని తెలిపారు.

ఏఐటీయూసీ ట్రాక్టర్ డ్రైవర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



చిలుకూరు నవంబర్ 02(అక్షిత న్యూస్):

సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం బేతవోలు గ్రామంలో సీపీఐ అనుబంధ ఏఐటీయూసీ ట్రాక్టర్ డ్రైవర్స్ యూనియన్ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్, సీపీఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.నూతన కమిటీ అధ్యక్షుడిగా అల్వాల రాజేష్, ఉపాధ్యక్షులుగా మండల వెంకటేష్, నెమ్మది వీరబాబు, ప్రధాన కార్యదర్శిగా బెజవాడ సురేష్, సహాయ కార్యదర్శిగా చందా రామారావు, కోశాధికారిగా నేలపట్ల వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు.ముఖ్య సలహాదారులుగా బెజవాడ నాగయ్య, తాళ్లూరి వెంకటయ్య, నేలపట్ల జనార్దన్, బెజవాడ పెదవీరబాబు, మేకపోతుల వెంకటేశ్వర్లును ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మాజీ నాయకులు ఎస్.డి. మహమ్మద్, పార్టీ శాఖ కార్యదర్శి తాళ్లూరి వెంకటయ్య, సీనియర్ నాయకులు పెద్ద మల్లయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

జగిత్యాల అక్షితబ్యూరో:



శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని లిపోలీస్ యాక్ట్ 1861లి ప్రకారం నెల రోజుల (నవంబర్ 1వ తేది నుండి 30 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరదాని,నిబంధనలకు విరుద్ధంగా డి.జే వినియోగించరాదని తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు. కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమే...

రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



కల్వకుర్తి అక్షిత ప్రతినిధి

గ్రామాల్లో తండాల్లో ఏ ఒక్క పట్టభద్రుని ఓటు మిస్ కాకుండా ఓటరుగా నమోదు కావాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని తర్నికల్ తండాలో ఆయన పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. రానున్న ఉమ్మడి పాలమూరు రంగారెడ్డి హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను నట్టేట ముంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలవి గాని హామీలతో అధికారంలోకి వచ్చి రాష్ట్రంలో రైతులను ఉద్యోగులను కార్మిక కర్షకులను నిరుద్యోగులను గుసలు పెడుతున్న రేవంత్ సర్కారుకు త్వరలోనే చరమగీతం పాడే అవశ్యకత ఎంతైనా ఉందని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఈ సంద ర్భంగా పేర్కొన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలకు చరమగీతం పాడి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని ఆయన అన్నారు. తండాలో మిగిలిపోయిన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు కావాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడమ సత్యం, మండల పార్టీ అధ్యక్షులు విజయ్ గౌడ్, నాయకులు గుండ్యా ,భీమ్లా,సోమ్లా, కౌన్సిలర్ రాము నాయక్, నాగులు నాయక్ నిరంజన్ ,ఐజాక్ అంజి మాస్టర్, తదితరులు పాల్గొన్నారు

నగరపాలక సంస్థ ప్రజావాణికి 22 దరఖాస్తులు

కరీంనగర్ అక్షిత బ్యూరో



నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన 'ప్రజావాణి' కి ప్రజల నుండి 22 దరఖాస్తులు రావడం జరిగింది. నగరపాలక సంస్థ ఆదనపు కమీషనర్ ఆయాజ్, డిప్యూటీ కమీషనర్ ఖాధర్ మోహియోద్దిన్ పలు డివిజన్లకు చెందిన ప్రజల నుండి వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వయంగా స్వీకరించారు. ఇందులో టౌన్ ప్లానింగ్ 10, ఇంజనీరింగ్ 7, రెవెన్యూ 2, సానిటేషన్ 2, ఇందిరమ్మ 1 చొప్పున ధరఖాస్తులు రావడం జరిగింది. అనాథరైజ్డ్ కన్ స్ట్రక్షన్స్, ఇల్లీగల్ కన్ట్రక్షన్స్ సమస్యలు, టాక్స్ రివిజన్, మోటేషన్ తో పాటు, ఇందిరమ్మ దరఖాస్తులు ఇతర విభాగంకు సంబంధించి తదితర సమస్యల పరిష్కారంపై ఆర్జీలు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏసీపి శ్రీధర్, దుర్గాప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బస్ స్టేషన్‌కు దారేది?!

పండ్ల దుకాణాలు, ఆటోలు, ప్రైవేట్ వాహనాలతో ప్రయాణికులకు నరకయాతన..

పట్టించుకొని అధికారులు?



అక్షిత న్యూస్ తొర్రూర్...

తొర్రూర్ పట్టణంలోని బస్ స్టేషన్‌కు వెళ్లే ప్రధాన దారి ఆక్రమణలు, వాహనాల రద్దీతో కుచించుకుపోతోంది. బస్ స్టేషన్ పరిసరాల్లో రోడ్డుకు అడ్డంగా ఏర్పాటు చేసిన పండ్ల దుకాణాలు, నిలిపి ఉంచిన ఆటోలు, ప్రైవేట్ వాహనాలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరిస్థితి చూస్తుంటే బస్ స్టేషన్‌లోకి వెళ్లే దారిని దాదాపు మూసివేసినట్లుగా కనిపిస్తోంది. బస్సులు లోపలికి వెళ్లేందుకు, బయటకు వచ్చేందుకు డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, ప్రయాణికులు సైతం రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. నిత్యం వందలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే ప్రాంతంలో ఇలాంటి పరిస్థితులు నెలకొనడం పట్ల ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా స్థానిక పోలీసులు, ఆర్టీసీ డిపో అధికారులు స్పందించి బస్ స్టేషన్ పరిసరాల్లోని రద్దీని నియంత్రించాలని, రోడ్డుకు అడ్డంగా ఉన్న దుకాణాలు, వాహనాలను క్రమబద్ధీకరించి ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

ప్రజావాణికి హాజరుకాని అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్ నగర్,అక్షిత న్యూస్:



ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి, వాటికి సత్వర పరిష్కారం చూపేందుకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో సోమవారం రెవెన్యూ అదనపు కలెక్టర్ జె ఎల్ బి హరిప్రియ తో కలిసి ప్రజల నుండి ప్రజావాణి కార్యక్రమం లో దరఖాస్తులు స్వీకరించారు.కొంత మంది జిల్లా అధికారులు ముందస్తు అనుమతి లేకుండా ఉదయం 11 గంటల వరకు కూడా హాజరు కాకపోవడం గమనించారు ప్రజావాణికి హాజరుకాని జిల్లా అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవాలనే ఆశతో ప్రజావాణికి వచ్చి అధికారుల కోసం వేచి ఉండే పరిస్థితి ఏర్పడకూడదని పేర్కొన్నారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సంబంధిత శాఖల ద్వారా వాటిని పరిష్కరించడం అధికారుల బాధ్యత అని స్పష్టం చేశారు.

ప్రజావాణి కార్యక్రమానికి ముందస్తు అనుమతి లేకుండా గైర్హాజరైన అధికారులు తమ గైర్హాజరుపై జిల్లా కలెక్టర్‌కు స్వయంగా సంజాయిషీ సమర్పించాలని ఆదేశించారు. ప్రజావాణి అనేది ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన కార్యక్రమమని, దీనిపట్ల ఏ అధికారి కూడా నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు.ప్రజల నుంచి అందిన ప్రతి వినతిని బాధ్యతాయుతంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ స్పష్టం చేశారు.. కార్యక్రమం లో డి.ఆర్. ఓ నిర్మల తదితరులు పాల్గొన్నారు

గిరిజన దర్బార్ అర్జీలకు సత్వర పరిష్కారం

భద్రాచలం అక్షిత న్యూస్:-



గిరిజన దర్బార్‌లో స్వీకరించిన ప్రతి దరఖాస్తును అధికారులు నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని ఐటీడీఏ పీవో బి. రాహుల్ ఆదేశించారు. గిరిజనుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించవద్దని స్పష్టం చేశారు.సోమవారం ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనుల సమస్యలను అధికారులతో కలిసి ఆయన స్వీకరించారు. పోడు భూములకు పట్టాలు, సాగునీటి వసతి, భూ సమస్యలు, పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, విద్యుత్ సౌకర్యం, చేపల సొసైటీల ఏర్పాటు, వైద్య ఆర్థిక సాయం తదితర అంశాలపై అర్జీలు స్వీకరించారు..

ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ.. ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేసి, సంబంధిత అధికారులు సమన్వయంతో పరిశీలించాలని సూచించారు. అర్హులైన గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని, దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి సత్వర పరిష్కారం చూపాలని ఆదేశించారు.కార్యక్రమంలో ఏపీవో దేవిడ్‌రాజ్, ఎస్‌డీసీ ఆనంద్‌కుమార్, డీడీ చందన, ఆర్సీవో అరుణకుమారి, ఈఈ మధుకర్, ఏడీఎంహెచ్‌వో డా.,సైదులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షిత బ్యూరో, మంచిర్యాల :

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంను సందర్శించి విద్యార్థినులకు అందిస్తున్న సౌకర్యాలు, వంటగది, భోజనశాల, పాఠశాలలో అదనంగా నిర్మిస్తున్న తరగతి గదుల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థలలో చేపట్టిన అభివృద్ధి, నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దిష్ట గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులకు సకాలంలో పౌష్టిక ఆహారం అందించడంతోపాటు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి..

ప్రజాస్వామ్య బలోపేతంలో ప్రతి పట్టభద్రుడి భాగస్వామ్యం అవసరం..

మహబూబ్ నగర్,అక్షిత న్యూస్:



ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనది. ముఖ్యంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కును వినియోగిం చుకు నేలా ముందుగా ఓట రుగా నమోదు చేసుకోవాలని బీసీ సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడల శ్రీనివాస్ సాగర్ కోరారు.పట్టభద్రుల సమస్యలు, నిరుద్యోగం, విద్యా రంగ సమస్యలు, ఉద్యోగ అవకాశాలు, ప్రభుత్వ విధా నాలపై శాసనమండలిలో తమ గొంతుక వినిపించేందుకు పట్టభద్రుల ఎమ్మెల్సీ వ్యవస్థ ఒక ముఖ్యమైన వేదిక అని పేర్కొన్నారు.

అయితే చాలా మంది డిగ్రీ పూర్తి చేసినప్పటికీ పట్టభద్రుల ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవడం లేదని, దీనివల్ల తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కోల్పోతున్నారని అన్నారు.కాబట్టి డిగ్రీ లేదా దానికి సమానమైన అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఎన్నికల సంఘం ప్రకటించిన అర్హతలు, గడువులను పరిశీలించి పట్టభద్రుల ఓటరుగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.పట్టభద్రుల ఓటరు నమోదుకు నాలుగు రోజుల గడువు ఉన్నందున ముఖ్యంగా యువత, మహిళా పట్టభద్రులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న పట్టభద్రులు ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు..

ఇది కాలం తెచ్చిన కరువు కాదు..
రేవంత్ తెచ్చిన కరువు

వనపర్తి జిల్లా అల్వాలలో రైతన్నల రణబేరి సభ

హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు

వనపర్తి అక్షిత ప్రతినిధి :





ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. రేవంత్ తెచ్చిన కరువు అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలో సాగునీరు అందక వందలాది ఎకరాల్లో ఎండిపోయిన వరి పంట పొలాలను మాజీ మంత్రులు హరీష్ రావు, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి తదితరులు సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం అక్కడ నిర్వహించిన రైతు బహిరంగ సభలో మాజీ మంత్రి హరీష్ రావు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సభలో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ఇది కాలం తెచ్చిన కరువు కాదు, ముమ్మాటికీ కాంగ్రెస్ చేతగానితనం వల్ల రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు అని విమర్శించారు. అల్వాల గ్రామంలో కొండయ్య అనే రైతు మూడు ఎకరాలు సాగు చేస్తే పంట పొట్ట దశలో ఎండిపోయింది. ఒక్క అల్వాలలోనే 250 ఎకరాలు, రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి. శ్రీశైలంలో 221 టీఎంసీలు, జూరాలలో 252 టీఎంసీల నీళ్లు వచ్చినా మోటార్లు నడపక ఎండబెట్టారు అని ఆరోపించారు. 700 కి.మీ దూరంలో ఉన్న చంద్రబాబు కుప్పంలో కృష్ణా నీళ్లు పారుతున్నాయి కానీ, 70 కి.మీ దూరంలో ఉన్న వనపర్తిలో ఎందుకు పారడం లేదు? కల్వకుర్తి కింద 5 మోటార్లు నడిపితే రోజుకు 0.3456 టీఎంసీల చొప్పున 5 నెలల్లో 50 టీఎంసీలు ఎత్తే అవకాశం ఉన్నా కేవలం 18 టీఎంసీలే ఎత్తి మిగతా నీళ్లను ఏపీకి వదిలేశారు. కృష్ణా జలాల్లో కేసీఆర్ హయాంలో 41% వాడితే, రేవంత్ పాలనలో 25% కే పడిపోయింది" అని అన్నారు. వానకాలంలో పంటలు ఎండబెట్టి, ఇప్పుడు యాసంగిలో నీళ్లకు, కరెంటుకు సెలవు అంటున్నారని, నీళ్లకు సెలవు అంటున్న రేవంత్ రెడ్డికే ప్రజలు టాటా బాయ్ బాయ్ చెప్పాలని పిలుపునిచ్చారు. కల్వకుర్తి 5 మోటార్లను 24 గంటలు నడిపి చెరువులను నింపాలి. పాలమూరు-రంగారెడ్డిలో తండు తొలగించి నార్లాపూర్ నుంచి కరివేన, వట్టెం దాకా నీళ్లు నింపాలి. జూరాల నుంచి మరో 15 రోజులు నీళ్లు విడుదల చేసి పంటలను కాపాడాలి. 25 లక్షల ఎకరాలకు నష్టపరిహారం, యాసంగి రైతుబంధు, రైతు కూలీలకు రూ.12 వేలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణా నీళ్లను ఒడిసి పట్టడంలో ప్రభుత్వం విఫలమైందని, ఏపీ అక్రమంగా నీళ్లు తరలించేందుకు కాంగ్రెస్ పరోక్షంగా సహకరించిందని అన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సీఎం 82 సార్లు ఢిల్లీ వెళ్లి కప్పం కడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టును బాంబులు పెట్టి కూల్చివేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, అంజయ్య యాదవ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, గద్వాల ఇన్చార్జి బండ్ల హనుమంతు నాయుడు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు ఇంతియాజ్, వాల్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎదుల గ్రామ మాజీ సర్పంచ్ జిల్లెల శ్రీనివాస్ రెడ్డి 200 మంది అనుచరులతో, దత్తయపల్లి సర్పంచ్ దేవేందర్ నాయుడు, మాజీ సర్పంచ్ రాజు నాయక్ 150 మంది అనుచరులతో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, అక్షిత బ్యూరో:





కిషోర్ కుమార్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, డియార్వో విజయలక్ష్మి, డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రాజిరెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి మొత్తం 198 అర్జీలను స్వీకరించారు.

ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సమర్పించిన అర్జీలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత సమయంలో పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అర్జీదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, మున్సిపల్, లీడ్ బ్యాంక్ ,ఉపాధి శాఖలకు సంబంధించిన సమస్యలతో పాటు వృద్ధుల తమ సమస్యల పరిష్కారం కోసం అధిక సంఖ్యలో అర్జీలు సమర్పించారు.ప్రజావాణి సమస్యల పై వచ్చిన పిటిషన్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారుల ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎల్.

కార్మిక శాఖలో అక్రమ వసూళ్ల ఆరోపణలు ప్రజావాణిలో ఫిర్యాదు

మహేష్ బాబు ఆర్థిక లావాదేవీలపై సమగ్ర విచారణ జరపాలి

నూనె శ్రీనివాస్

కరీంనగర్ అక్షిత బ్యూరో



కరీంనగర్ కార్మిక శాఖ పరిధిలో సిరిసిల్ల డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేస్తున్నట్లు పేర్కొంటున్న మహేష్ బాబు వ్యవహారంపై పలు అనుమానాలు, ఆరోపణలు ఉన్న నేపథ్యంలో సమగ్ర విచారణ జరిపించాలని భారతీయ నవజీవన్ యువమోర్చా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నూనె శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ కి ప్రజావాణి కార్యక్రమంలో అధికారికంగా ఫిర్యాదు సమర్పించినట్లు తెలిపారు.సంబంధిత వ్యక్తికి సిరిసిల్లలోని ఒక మీ సేవా కేంద్రంతో సంబంధాలు ఉన్నాయనే సమాచారం, కార్మికులకు వివిధ సేవలు, ప్రభుత్వ పథకాల దరఖాస్తులు, క్లెయిమ్‌ల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ఆరోపణల్లో వాస్తవాలను నిగ్గు తేల్చాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు.

ముఖ్యంగా మహేష్ బాబు ఉద్యోగంలో చేరిన తేదీ నుంచి నేటి వరకు ఆయన నియామకం, విధులు, వేతనాలు, మీ సేవా కేంద్రంతో సంబంధాలు, భాగస్వామ్యాలు, బ్యాంకు లావాదేవీలు, డిజిటల్ చెల్లింపులపై చట్టబద్ధమైన పద్ధతుల్లో సమగ్ర విచారణ జరిపించాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు.అలాగే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి బి ఓ సి డబ్ల్యు పరిధిలో కార్మికుల క్లెయిమ్‌లు, పథకాల దరఖాస్తులు, ప్రయోజనాల మంజూరు విషయంలో ఏవైనా అక్రమ ఆర్థిక లావాదేవీలు జరిగాయా అనే అంశాన్ని కూడా విచారణ పరిధిలోకి తీసుకురావాలని కోరారు.ఇప్పటికే సంబంధిత కార్మిక శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ రోజులు గడుస్తున్నా స్పష్టమైన చర్యలు కనిపించకపోవడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు.కార్మికుల సంక్షేమం కోసం పనిచేయాల్సిన శాఖలోనే కార్మికుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వస్తుంటే అధికారులు ఎందుకు స్పందించడం లేదు ఫిర్యాదులపై చర్యలు తీసుకోవడానికి ఇంకా ఎంతకాలం పడుతుంది అని ప్రశ్నించారు.జిల్లా కలెక్టర్, కార్మిక శాఖ ఉన్నతాధికారులు, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించి నిష్పక్షపాత విచారణ చేపట్టాలని, ఆరోపణలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని నూనె శ్రీనివాస్ డిమాండ్ చేశారు.కార్మికుల హక్కుల పరిరక్షణే తమ లక్ష్యమని ,కార్మికుల సంక్షేమ నిధులు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు దుర్వినియోగం కాకుండా పారదర్శకమైన వ్యవస్థ ఉండాలని నూనె శ్రీనివాస్ అన్నారు.

భవిష్యత్తులో మరిన్ని అవార్డులు పొందుకోవాలి

కానాయపల్లి సర్పంచ్ శిరీష సాయి

జాతీయ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

వనపర్తి అక్షిత ప్రతినిధి :



భవిష్యత్తులో మరిన్ని అవార్డులు పొందుకోవాలని కానాయపల్లి సర్పంచ్ శిరీష సాయి అన్నారు. వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్ట్ ధనుష్ కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లా కేంద్రంలో ఎంవీ రావు ఫౌండేషన్ వారు జర్నలిస్టుల జాతీయ పురస్కారం -2026 అవార్డును అందుకున్న సందర్భంగా కానాయపల్లి గ్రామ సర్పంచ్ శిరీష సాయి ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్, కొండిగారి నాగరాజు, డీకే లక్ష్మణ్, బురాన్ లు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిదంగా భవిష్యత్తులో మరెన్నో అవార్డులు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రి, పెద్ద కుర్మయ్య, ఇశ్రాయిల్, బొజ్జన్న, కొండిగారి నాగరాజు, బాబు, డీకే లక్ష్మణ్, బురాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లే దారి ఆక్రమణ తొలగించాలి

ప్రజావాణిలో ఎంపీడీవో హమ్దానీకి కురాకుల శ్రీనివాసరావు వినతి

అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:



అడవిదేవులపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పురాతన ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లే దారి ఆక్రమణకు గురైన సమస్యపై కురాకుల శ్రీనివాసరావు ఎంపీడీవో హమ్దానీకి వినతిపత్రం అందజేశారు. అడవిదేవులపల్లి గ్రామ పంచాయతీ నుంచి పురాతన ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లే దారిలో ఆక్రమణలను తొలగించి,భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే ఆ మార్గంలోని మట్టి రోడ్డుకు మరమ్మతులు చేపట్టి రాకపోకలకు అనుకూలంగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు.

పశువుల ఆరోగ్య పరిరక్షణకు నట్టల నివారణ మందుల పంపిణీ

జిల్లావ్యాప్తంగా నవంబర్ 2 నుండి 7 వరకు ప్రత్యేక కార్యక్రమం





మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:

పశువుల ఆరోగ్య పరిరక్షణతో పాటు పశుసంపద అభివృద్ధిని లక్ష్యంగా చేసుకొని మహబూబ్‌నగర్ జిల్లావ్యాప్తంగా నవంబర్ 2 నుండి 7 వరకు పశువులకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శివానంద స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం మూసాపేట మండలం పొల్కంపల్లి గ్రామంలో జిల్లా పశుసంవర్ధక అధికారి స్వామి పశువులకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల్లో నట్టల సమస్య కారణంగా వాటి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడటమే కాకుండా పాల ఉత్పత్తి, ఎదుగుదల, పోషక విలువలను గ్రహించే సామర్థ్యం తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. పశువులకు క్రమం తప్పకుండా నట్టల నివారణ మందులు వేయించడం ద్వారా వాటిని ఆరోగ్యంగా ఉంచడంతో పాటు పశుపోషకులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. పశువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో భాగంగా పశు పోషకులు పశువైద్య సిబ్బంది సూచనల మేరకు సరైన మోతాదులో నట్టల నివారణ మందులు వేయించాలని సూచించారు.జిల్లాలోని అన్ని గ్రామాల్లో వారం రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పశుపోషకులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ పశువులకు నట్టల నివారణ మందులు వేయించి పశుసంపద ఆరోగ్య పరిరక్షణకు సహకరించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కోరారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ వెంకటేశ్వరీ తదితరులు పాల్గొన్నారు

పంపిణీకి సిద్ధం డబుల్ ఇళ్ళు

శ్రీనివాస్ నగర్‌లో ముస్తాబైన డబుల్ ఇళ్ళు

అన్ని శాఖల అధికారులతో సమీక్ష

ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :







మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్‌లో నూతనంగా నిర్మించిన డబల్ బెడ్ ఇందిరమ్మ ఇళ్లను ఈ నెల 6న రాష్ట్ర నీటిపారుదల, ఆర్ అండ్ బి, గృహనిర్మాణ, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమ ఏర్పాట్లను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో సోమవారం అక్కడనే అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమానికి వచ్చే మంత్రులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.ముఖ్యంగా సభా ప్రాంగణం, వేదిక ఏర్పాటు, పార్కింగ్, తాగునీరు, విద్యుత్, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారులకు ఇళ్ల పంపిణీ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా కృషి చేస్తోందని, అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే బిఎల్ఆర్ పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఆర్డిఓ ఎస్. రమణారెడ్డి, తహసీల్దార్ జె. శ్రీనివాస్ శర్మ, మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజారెడ్డి, ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ, ఆర్ అండ్ బి, హౌసింగ్ డిఇఇ, ఎఇలు శ్రీనివాస్, రాంబాబు, విద్యుత్ డిఇ శ్రీనివాసచారిలు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా మండలి భవనంలో రేషన్ షాపు

అప్పనంగా వాడుకుంటూ ప్రభుత్వ ఖజానాకు గండి

సత్తుపల్లి, అక్షిత న్యూస్:



కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని పుల్లయ్య బంజరు రోడ్డులో 13వ వార్డులో గల మహిళా మండలి బిల్డింగ్లో 17వ వార్డుకు చెందిన ఒక వ్యక్తి అక్రమంగా రేషన్ షాపు నిర్వహిస్తూ,మహిళా మండలి భవనాన్ని ఆక్రమించారు. ప్రభుత్వం మహిళా మండలి సమావేశాలునిర్వహించుకునేందుకు స్థలం ఇచ్చి ఈ భవనాన్ని నిర్మించారు.కానీ ప్రస్తుతం సమావేశాలు ఏమీ జరగడం లేదు, ఇదే అదునుగా భావించిన రేషన్ డీలర్ షాపు నెంబర్ 2 ఇందులో షాపు నిర్వహిస్తూ ఇటు ప్రభుత్వాన్ని, మహిళా మండలిని మోసం చేస్తున్నారు. వెంటనే కల్లూరు మున్సిపల్ కమిషనర్ ఈ విషయమై విచారణ జరిపి మహిళా మండలికి అవసరం లేని ఈ భవనాన్ని తక్షణమే కల్లూరు మున్సిపాలిటీ స్వాధీనం చేసుకోవాలి. అదేవిధంగా గత 40 నెలలుగా ఇందులో అక్రమంగా రేషన్ షాప్ నిర్వహిస్తున్న డీలర్ నుండి నెలకు 3000 చొప్పున 40 నెలలకు1,20,000. అక్షరాల లక్ష 20 వేల రూపాయలు వసూలు చేయాలి.రేషన్ డీలర్ కు ప్రభుత్వం కమిషన్ ఇస్తుంది. కల్లూరు లో అన్ని షాపుల డీలర్లు అద్దెకు షాపులు తీసుకుని నిర్వహిస్తున్నారు. కానీ పుల్లయ్య బంజర్ రోడ్డు లో గల షాప్ నెంబరు 2 డీలర్ ఎటువంటి అద్దె చెల్లించకుండా ఏకంగా భవనాన్ని ఆక్రమించుకున్నారు. ఈ విషయం తొందరగా విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు.

పేదలకు అండగా సీఎం సహాయ నిధి

లబ్ధిదారులకు జవీ=ఖీ చెక్కులు అందజేసిన కట్కం అశోక్

మహాదేవపూర్, మంథని,అక్షిత ప్రతినిధి





జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల పరిధిలోని బెగుళూరు గ్రామానికి చెందిన మాణిపెల్లి లక్ష్మణ్, తెర్కరి కొమ్మలయ్యలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కట్కం అశోక్ లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా కట్కం అశోక్ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల వల్ల వైద్య చికిత్సలు చేయించుకోలేక ఇబ్బంది పడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక గొప్ప భరోసా అని కొనియాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా తాము నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

అక్రమ నిర్మాణం సీజ్.. నేడు పెయింటింగ్ తో ముస్తాబ్..

అక్రమ నిర్మాణం సీజ్ చేసిన కూల్చిన చోటే నిర్మాణాలు కొనసాగింపు...

కాంగ్రెస్ నాయకుడి అండతో అక్రమ నిర్మాణం అంటూ విమర్శల వెల్లువ..

కుత్బుల్లాపూర్, అక్షిత ప్రతినిధి :



నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు మరో పక్కన కమర్షియల్ షెటర్లు పనులు జోరుగా జరుగుతున్న ఫిర్యాదులు వచ్చిన పట్టించుకోవడం లేదంటూ దుండిగల్ సర్కిల్ లో టౌన్ ప్లానింగ్ విభాగం ఉన్నట్టా లేనట్టా. విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి..దుండిగల్ సర్కిల్ పరిధి బహదూరపల్లి కార్తికేయ నగర్ లో జెట్ సోర్సింగ్ సిబ్బంది అండతో అక్రమ నిర్మాణాలు జోరుగా,సాగుతున్నాయి,ఫిర్యాదు చేసినా పట్టించుకోరు,వార్తలు రాసినా స్పందించరు, ప్రధాన రహదారిలో నిర్మిస్తున్న కమర్షియల్ షట్టర్స్ నాడు అక్రమ నిర్మాణం అంటూ కూల్చివేశారు,కూల్చిన చోటే నిర్మాణాలు కొనసాగుతుండడం విమర్శలకు తావిస్తుంది,సర్కిల్ కిందిస్థాయి సిబ్బంది చేతివాటం,ఉన్నతాధికారుల ఉదాసీన వైకరితోనే అక్రమనిర్మాణాలు వెలుస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.బహదూరపల్లి కార్తికేయ నగర్ లో కూల్చివేసిన చోట బాహాటంగా అక్రమ నిర్మాణాలు కొనసాగించడంలో కాంగ్రెస్ పార్టీ,నాయకుడు పార్టీకి మచ్చ తెచ్చే విధంగా వ్యవహారం ఉందంటూ విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి:

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డీ...





మేడ్చల్, అక్షిత బ్యూరో:

కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా నిబంధనల ప్రకారం వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ,హౌజింగ్, పంచాయతీ రాజ్, సివిల్ సప్లైస్, మున్సిపల్ తదితర శాఖలకు సంబంధించి మొత్తం 147 దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల సమస్యలకు ప్రాధాన్యతనిచ్చి వేగంగా పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు,ఈ సమావేశంలో డిఆర్ఓ మాలతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు...

కవితక్కపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

టీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు షేక్ హుస్సేన్ హెచ్చరిక

కవితక్క ఎవరి బాణం కాదు....బహుజనుల బాణం

ఖమ్మం/అక్షిత బ్యూరో :



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి తక్కెళ్లపల్లి రవీందర్ రావు ఖమ్మంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కల్వకుంట్ల కవితపై చేసిన అనుచిత వ్యాఖ్యలను టీఆర్ఎస్ (తెలంగాణ రక్షణ సేన పార్టీ) జిల్లా అధ్యక్షుడు షేక్ హుస్సేన్ తీవ్రంగా ఖండించారు.ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించడంలో బీఆర్ఎస్ విఫలమైందని ఆ బాధ్యతను కవితక్క తీసుకుని పేద ప్రజలు ఉద్యోగులు పీడిత వర్గాల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నారని పేర్కొన్నారు.కవితక్క ఎవరి బాణం కాదని బహుజనుల బాణమని అన్నారు.మరోసారి కవితపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బంజారా విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ కిషన్ నాయక్ టీచర్స్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మురం వీరభద్రరావు జిల్లా నాయకులు వనం నాగేంద్ర గుగులోత్ రాజ్ కుమార్ జక్కుల ప్రకాష్ యాదవ్ పాల్గొన్నారు.

అకాల వర్షం అపార నష్టం

దెబ్బతిన్న వరి పంటలను పరిశీలన

నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందించేలా చర్యలు

ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ/దామరచర్ల, అక్షిత ప్రతినిధి :





దామరచర్ల మండలంలోని బెట్టే తండా, రాళ్లవాగుతండా గ్రామాల్లో ఇటీవల ఆర్నబ్ తుఫాన్, వీచిన ఈదురుగాలులు, కురిసిన భారీ వర్షాలకు నేలకొరిగిన వరి పంటలను సోమవారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సందర్శించారు.

ఈ సందర్భంగా రైతులతో కలిసి దెబ్బతిన్న వరి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పంట నష్టానికి సంబంధించిన వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. అకాల గాలివానల కారణంగా పంట దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం సంబంధిత వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి గాలివానల కారణంగా జరిగిన పంట నష్టాన్ని వెంటనే క్షేత్రస్థాయిలో అంచనా వేసి, నష్ట వివరాలతో నివేదికలు సిద్ధం చేయాలన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా ప్రభుత్వ నిబంధనల ప్రకారం తగిన పరిహారం అందించేందుకు అవసర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అండగా ఉంటుందని, పంట నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే బిఎల్ఆర్ హామీ ఇచ్చారు.కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీకి లేదు

అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ప్రతిపక్షాల విమర్శలకు ఘాటుగా కౌంటర్...

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

కాజీపేట్, అక్షిత ప్రతినిధి :




సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...దేశవ్యాప్తంగా రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి, కాంగ్రెస్ పార్టీ సుమారు రూ.70 వేల కోట్ల రుణభారాన్ని తగ్గించిన చరిత్రను ప్రతిపక్షాలు మర్చిపోతున్నాయని ఎమ్మెల్యే నాయిని అన్నారు. రైతుల గురించి మాట్లాడే ముందు గతంలో మీరు చేసిన పనులను గుర్తు చేసుకోవాలని హితవు పలికారు.125 ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి పెద్దగా మీడియా సంస్థలు, వందల కోట్ల ఆస్తులు లేకపోయినా ప్రజల కోసం పోరాడుతోందని, కానీ బిఆర్ఎస్ నాయకులు మాత్రం వేల కోట్ల రూపాయలు ఎలా సంపాదించారో ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.

పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవలేని వారు ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తామని, మంత్రులవుతామని పగటి కలలు కంటూ మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీశారని, ఖాళీగా ఉన్న ధాన్యం గోదాములు, ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. గతంలో ప్రభుత్వ ఆస్తుల వేలం ద్వారా నిధులు సమకూర్చుకునే ప్రయత్నాలు చేసిన వారే, ఇప్పుడు ప్రభుత్వం ఆదాయం పెంచుకునేందుకు చేపడుతున్న చర్యలపై విషప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు.రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన రుణమాఫీ, తీసుకుంటున్న చర్యలను గుర్తించకుండా రాజకీయ విమర్శలు చేయడం సిగ్గుచేటని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఘాటుగా స్పందించారు.

పీవో హామీతో 22 రోజుల రిలే నిరాహార దీక్షలకు విరమణ

భద్రాచలం, అక్షిత న్యూస్:-




సమస్యల పరిష్కారం కోసం 22 రోజులుగా సాగిస్తున్న ఆదివాసీల రిలే నిరాహార దీక్షలు ఐటీడీఏ పీవో హామీతో ముగిశాయి. గత నెల 12న భద్రాచలం ఐటీడీఏ ధర్నా చౌక్‌లో ప్రారంభమైన దీక్షలు సోమవారం 22వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఐటీడీఏ ఏపీవో దేవిడ్‌రాజు దీక్షా శిబిరానికి చేరుకుని నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపజేశారు.ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల నాయకులు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. సర్వే నంబర్ 83లోని 7.90 సెంట్ల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైన అంశంపై సంబంధిత తహసీల్దార్‌కు సమాచారం పంపామని, త్వరలోనే బాధ్యులకు నోటీసులు జారీ చేయిస్తామని పీవో హామీ ఇచ్చారు. చర్ల మండలం కుదుమూరు, దేవరపల్లి గ్రామాల్లోని పోడు భూముల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు.భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలన్న విజ్ఞప్తిపై ప్రభుత్వానికి సిఫార్సు చేస్తానని పేర్కొన్నారు. ఆదివాసీ ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులతో ప్రతినెలా సమావేశం నిర్వహించి, కీలక సమస్యలపై చర్చించి పరిష్కార మార్గాలు అన్వేషిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ, ఏ ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి పూనెం నాగేశ్వరరావు, కుంజా లక్ష్మయ్య,కుంజా వీరస్వామి సంఘ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కస్టమర్ సర్వీస్ పాయింట్ కేంద్రాన్ని అడ్డుపెట్టుకుని అక్రమ వడ్డీ వ్యాపారం

వినియోగదారుల సేవా కేంద్రం యజమానిని అరెస్ట్

ఇచ్చోడ అక్షిత న్యూస్ :



కస్టమర్ సర్వీస్ పాయింట్ కేంద్రాన్ని అడ్డుపెట్టుకుని, అక్రమ వడ్డీ వ్యాపారం పేరిట అమాయక ప్రజలను మోసం చేస్తున్న వినియో గదారుల సేవా కేంద్రం యజమానిని సోమవారం అరెస్ట్ చేసి, రిమాండ్ కు పంపినట్లు స్తానిక ఎస్ హెచ్ ఓ బి ప్రవీణ్ కుమార్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఇచ్చోడ మండల కేంద్రంలోని సిరిచెల్మ చౌరస్తా ప్రాంతంలోని ఎస్బీఐ బ్యాంక్ సమీపంలో మండలంలోని జల్దా గ్రామానికి చెందిన ఆడే కైలాష్ (36) వినియోగదారుల సేవా కేంద్రంను నిర్వహిస్తున్నాడు. దీనిని అడ్డుపెట్టు కుని అక్రమ వడ్డీ వ్యాపారం చేస్తున్నట్లు విచారణలో తేలిందని ఆయన పేర్కొన్నారు. నిందితుడి వద్ద నుంచి చెక్కు, బ్యాంకు పాస్ పుస్తకం, డిపాజిట్ రశీ దులు, నకిలీ రబ్బరు ముద్రలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. అమాయక ప్రజలకు అధిక వడ్డీపై అప్పులు ఇచ్చి వారి వద్ద నుంచి చెక్కులు, ఇతర పత్రాలు సేకరిస్తూ, ఎలాంటి చట్టబద్ధమైన అనుమతి లేకుండా అక్రమంగా వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్నట్లు, బ్యాంకు సేవా కేంద్రం ముద్రను దుర్వినియోగం చేస్తూ నకిలీ రబ్బరు ముద్రను ఉపయోగించినట్లు గుర్తించా మనీ తెలిపారు. తెలంగాణ ప్రాంత వడ్డీ వ్యాపారుల చట్టం సెక్షన్ 3(5)(బి) కింద కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి చట్టబద్ధమైన అనుమ తులు లేని వ్యక్తుల వద్ద అధిక వడ్డీకి అప్పులు తీసుకో కుండా అప్రమత్తంగా ఉండాలని, ఆర్థిక లావాదేవీల విషయంలో జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచిం చారు.

ప్రకృతి వైద్య రంగంలో విశేష సేవలందిస్తున్న పిసి విరస్వామికి ఇండియన్ గ్లోరీ అవార్డ్

ఖమ్మం /అక్షిత బ్యూరో :



వందే భారత్ చిత్ర దర్శక నిర్మాత ముళ్ళ రమేష్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్ లో నిర్వహించిన ఇండియన్ గ్లోరి అవార్డ్ కార్యక్రమంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న ప్రముఖులకు అవార్డులను ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు.రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రంగాలలో అత్యుత్తమ సేవలు అందిస్తున్న వారిని ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహించిన ఇండియన్ గ్లోరీ అవార్డ్స్ కార్యక్రమములో ముఖ్య అతిథులుగా ప్రముఖ సినీ నటుడు సుమన్ తల్వార్ ప్రమ సహజ సిద్ధమైన ఆరోగ్య విధానాలు ప్రకృతి ఆరోగ్య వైద్య ప్రాముఖ్యత ప్రజలలో ఆరోగ్యంపై అవగాహన కల్పించడంలోసిద్ధార్థ ప్రకృతి ఆరోగ్య కేంద్రం నిర్వాహకులు ప్రముఖ ఆక్యుపంక్చర్ నేచర్ కేర్ నాడీ థెరిఫిస్ట్ పిసివి స్వామి చేస్తున్న కృషికి గుర్తింపుగా అవార్డ్ ను ప్రధానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.అవార్డు గ్రహీత పిసివి స్వామి మాట్లాడుతూ ఈ పురస్కారం నాపై మరింత బాధ్యతను పెంచిందనీ ప్రకృతి వైద్యాన్ని ప్రతి ఒక్కరికీ చేరువ చేయడం సహజ సిద్ధమైన జీవన విధానం ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించడమే నా ముఖ్య ఉద్దేశం అని ఆయన తెలిపారు.పిసివి స్వామి కి ప్రతిష్టాత్మక అవార్డ్ దక్కటం పట్ల అభిమానులు ప్రకృతి వైద్య నిపుణులు పలువురు ప్రముఖులు పిసివి స్వామికి అభినందనలు తెలియజేశారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

ఇంచంపల్లి ప్రాజెక్టును మళ్లీ పట్టాలెక్కించాలని కలెక్టర్‌కు విన్నపం.

పీక కిరణ్ మౌర్య కుల ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్.

మహాదేవపూర్, మంథని, అక్షిత ప్రతినిధి.



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎన్నో ఏళ్లుగా నానబెట్టిన ఇంచంపల్లి ప్రాజెక్టు పనులను వెంటనే మొదలుపెట్టాలని కోరుతూ కలెక్టర్ రాహుల్ శర్మకు ప్రజావాణిలో కుల ప్రజా సంఘాల జిల్లా చైర్మన్ పీక కిరణ్ మౌర్య ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. గోదావరి నదిపై ఈ ప్రాజెక్టును పూర్తి చేసి, అక్కడే జల విద్యుత్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేస్తే మన ప్రాంతం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని ఆ ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

ఈ ప్రాజెక్టు ఎప్పటినుంచో ఆగిపోవడం వల్ల మన ఉమ్మడి జిల్లాలోని వ్యవసాయ రంగంతో పాటు స్థానిక యువత ఉపాధి అవకాశాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ ఇంచంపల్లి ప్రాజెక్టు పూర్తయితే ఇక్కడున్న ఎండబెట్టిన బీడు భూములన్నీ పచ్చని మాగాణులుగా మారుతాయని, రైతుల జీవితాల్లో వెలుగులు వస్తాయని చెప్పారు. అలాగే, ఇక్కడ జల విద్యుత్ కేంద్రం వస్తే వందలాది మంది నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయని స్పష్టం చేశారు.

ఉపాధి లేక మన ఊర్ల నుంచి యువత వేరే ప్రాంతాలకు వలస వెళ్లే దుస్థితిని ఆపడానికి ఈ ప్రాజెక్టు పునరుద్ధరణే ఏకైక మార్గమని వారు తెలిపారు. ఈ ప్రాజెక్టు కనుక సాకారమైతే ఈ ప్రాంతం పారిశ్రామికంగా, ఆర్థికంగా ముందుకు వెళ్తుందని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయని వివరించారు. ఈ ముఖ్యమైన అంశంపై జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని, ప్రభుత్వానికి నివేదిక పంపి ఇంచంపల్లి ప్రాజెక్టుకు మోక్షం కలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా కో కన్వీనర్ అయిత బాపు దాసరి రమేష్ రావణ్ తదితరులు పాల్గొన్నారు

చర్లగూడెం రిజర్వాయర్ పనులు పూర్తి చేయాలి

ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయండి

సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్

చౌటుప్పల్ /అక్షిత న్యూస్



చర్లగూడెం రిజర్వాయర్ పనుల ను వెంటనే పూర్తి చేయాలని సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోషిక కరుణాకర్ అన్నారు. సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... చర్లగూడెం రిజర్వాయర్ పనులను తక్షణమే పూర్తి చేయాలని, రాచకొండ ప్రాంత రైతులకు సాగునీరు అందించేందుకు ఎత్తిపోతల పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. నారాయణపురం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర ద్వారా నేడు మంగళవారం చౌటుప్పల్ ఆర్డీవో ఆఫీస్ ముందర ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ సమావేశంలో మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ పేర్కొన్నారు. చర్లగూడెం రిజర్వాయర్ పనులను ప్రభుత్వం తక్షణమే పూర్తి చేయాలని, రాచకొండ ప్రాంత రైతులకు సాగునీరు అందించేందుకు ఎత్తిపోతల పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సాగునీటి కోసం రైతులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలుచేసి ఈ ప్రాంత ప్రజల సాగునీటి సమస్యకు సాంద్రత పరిష్కారం చూపాలని కోరారు. రాచకొండ ప్రాంత అభివృద్ధి, రైతుల సంక్షేమం, సాగునీటి హక్కుల సాధన కోసం ప్రజలంతా ముఖ్యంగా ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, బండారు నరసింహ, గోపగోని లక్ష్మణ్ గౌడ్, దండా అరుణ్ కుమార్, ఆకుల ధర్మయ్య, బొడ్డు అంజిరెడ్డి, సప్పిడి శ్రీనివాసరెడ్డి, భావనల పెళ్లి స్వామి, తూర్పునూరు మల్లేష్ గౌడ్, పర్నే ధర్మారెడ్డి లు పాల్గొన్నారు.

కట్టు కాలువకు రక్షణ గోడ ఏర్పాటు చేయాలి..!

ప్రజావాణిలో దరఖాస్తు అందజేత

అక్షిత న్యూస్ మునగాల



మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న కట్టు కాలువకు తక్షణమే రక్షణ గోడ లేదా ఫెన్సింగ్ ఏర్పాటుచేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని కోరుతూ సామాజిక కార్యకర్తలు సంగేపు నరసింహారావు చేకూరి ముత్తయ్య సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు దరఖాస్తు అందజేశారుఈ సందర్భంగా గ్రామస్తులు మరియు సామాజిక కార్యకర్తలు మాట్లాడుతూ కట్టు కాలువను ఆనుకుని సీసీ రోడ్డు (బజారు) ఉండటం వల్ల నిత్యం వాహనాల రాకపోకల రద్దీ ఎక్కువగా ఉందిదీంతో కాలువకు ఎటువంటి రక్షణ గోడ లేకపోవడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు అదుపుతప్పి కాలువలో పడి పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని అధికారులకు వివరించారు ముమ్మందు గ్రామస్తులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా గ్రామపంచాయతీ పాలకవర్గం లేదా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే చొరవ తీసుకోని , కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగించి కాలువకు రక్షణ కూడా ఏర్పాటు చేయాలని కోరారు

రోడ్డు వెడల్పునకు సంపూర్ణ మద్దతు..

పజల హక్కుల హరణాన్ని సహించం

రోడ్డు విస్తరణ పేరుతో వ్యాపారులపై వేధింపులు ఆపాలి

చైర్మన్ భర్త, షాపుల ఆక్రమణలు తొలగించాలి

నష్టపరిహారం ఇచ్చాకే దుకాణాల తొలగింపు చేపట్టాలి

అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్



వనపర్తి అక్షిత ప్రతినిధి :

పట్టణంలో రోడ్డు వెడల్పు పనులకు తాము పూర్తి మద్దతు ఇస్తామని, అయితే అభివృద్ధి పేరుతో ప్రజల హక్కులను కాలరాస్తూ విధ్వంసం సృష్టిస్తే సహించేది లేదని అఖిలపక్ష ఐక్యవేదిక స్పష్టం చేసింది. రోడ్డు విస్తరణ పనులను సోమవారం పరిశీలించిన ఐక్యవేదిక నాయకులు అక్కడి పరిస్థితులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రోడ్డు వెడల్పు చేయాలనే నిర్ణయాన్ని అందరూ స్వాగతిస్తున్నారని, అందుకు వ్యాపారులు కూడా సహకరించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అలాంటప్పుడు అధికార బలంతో వ్యాపారులను దూషించడం, వారి దుకాణాలను అస్తవ్యస్తం చేయడం ఏమిటని ప్రశ్నించారు. రోడ్డు విస్తరణ పేరుతో పదివేల లోతులో కాలువలు తవ్వడం వెనుక ఉద్దేశమేమిటని నిలదీశారు. వ్యాపారులతో సామరస్యంగా చర్చించి, వారిని ఒప్పించి తొలగింపు ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షులు డా సతీష్ యాదవ్, బీఎస్పీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు ,టిడిపి నాయకులు కొత్త గొల్ల శంకర్, బిజెపి నాయకులు రవి, రామస్వామి, శివకుమార్, తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మొరుసు తుఫాన్ సూర్యాపేట జిల్లాకు హై అలర్ట్

ఒకరోజు ప్రయాణాలు బంద్ చేసుకోవాలి

జిల్లాలో గంటకు 80 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం

అధికారులతో జిల్లా కలెక్టర్ అత్యవసర వెబెక్స్ సమావేశం..

సూర్యాపేట , అక్షిత బ్యూరో :



బంగాళాఖాతంలో ఏర్పడుతున్న తుపాను ప్రభావం సూర్యాపేట జిల్లాపై ఉండే అవకాశం ఉందని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు.జిల్లాలో బలమైన ఈదురుగాలులతో కూడిన భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసినట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో జిల్లా,డివిజన్, మండల స్థాయి అధికారులతో పాటు క్షేత్రస్థాయి సిబ్బందితో సోమవారం కలెక్టర్ అత్యవసర వెబెక్స్ సమావేశం నిర్వహించారు.తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ తుపాను ప్రభావంతో జిల్లాలో గాలుల వేగం క్రమంగా పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.(నేడు) మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు 70 నుంచి 80 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని సమావేశంలో వివరించారు. తుపాను తీరం దాటే ప్రభావం జిల్లాపై పడే అవకాశం ఉన్నందున ముఖ్యంగా దక్షిణ, నైరుతి ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా కోదాడ,హుజూర్‌నగర్ ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. ద్విచక్ర వాహనాలు, కార్లు,భారీ వాహనాల రాకపోకలను వీలైనంత వరకు నిలిపి వేయాలన్నారు.చెట్లు, విద్యుత్ స్తంభాలు,హోర్డింగులు, ప్రమాదకర నిర్మాణాల దగ్గర ఉండొద్దని హెచ్చరించారు. ఇళ్లలోని కిటికీలు, తలుపులు, రూఫ్ షీట్లు,బయట ఉన్న వదులుగా ఉండే వస్తువులను భద్రపరుచుకోవాలని సూచించారు.లోతట్టు ప్రాంతాలు,వరద ముంపు గ్రామాలు,బలహీనమైన భవనాలను గుర్తించి అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు.గుడిసెలు, తాత్కాలిక షెడ్లలో నివసించే వారిని పక్కా భవనాలకు తరలించాలన్నారు.ప్రతి గ్రామంలో ఎత్తైన ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భవనాన్ని సురక్షిత ఆశ్రయ కేంద్రంగా గుర్తించాలని సూచించారు. వృద్ధులు,చిన్నపిల్లలు, గర్భిణులు,దివ్యాంగులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. వాగులు,వంకలు,బ్రిడ్జిలు, కాజ్‌వేలపై వరద ప్రవాహం ఉంటే రాకపోకలను నిలిపివేయాలని చెప్పారు.

స్కూళ్లకు ముందస్తు ఆదేశాలు...

విద్యార్థుల భద్రత దృష్ట్యా సోమవారం మధ్యాహ్న భోజనం తర్వాత స్కూళ్లకు సెలవు ప్రకటించి పిల్లలను ఇళ్లకు పంపించాలని విద్యా శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వ,ప్రైవేట్ విద్యాసంస్థలతో పాటు టీచర్లు కూడా ఇంటికి వెళ్లాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలను సురక్షితంగా ఇళ్లకు చేర్చాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులకు చెప్పారు. హాస్టళ్లు,రెసిడెన్షియల్ స్కూళ్లలో విద్యార్థులకు ఆహారం,తాగునీరు,రక్షణ కల్పించాలని ఆదేశించారు.అందుకు రెవెన్యూ, పోలీస్,విద్యుత్,ఇరిగేషన్, మున్సిపల్,పంచాయతీ రాజ్, వైద్య,వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.రిజర్వాయర్లు, చెరువులు,కట్టలు,కాల్వల నీటిమట్టాలను ఇరిగేషన్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. విద్యుత్ అంతరాయాలు ఏర్పడితే వెంటనే పునరుద్ధరించేందుకు ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు.రోడ్లపై చెట్లు కూలినా,వరదలతో రాకపోకలకు అంతరాయం కలిగినా వెంటనే స్పందించేందుకు జేసీబీలు, ఇసుక బస్తాలు,ఇతర సామగ్రిని సిద్ధంగా ఉంచాలన్నారు.ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్ బృందాలు కూడా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.జిల్లాలో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రతి కీలక శాఖ నుంచి ఒక అధికారిని కంట్రోల్ రూమ్‌లో 24 గంటల పాటు అందుబాటులో ఉంచాలని సూచించారు.ఫోన్ నెట్‌వర్క్,ఇంటర్నెట్ సేవలకు అంతరాయం ఏర్పడితే పోలీస్ కమ్యూనికేషన్ వ్యవస్థ ద్వారా సమాచారాన్ని జిల్లా కేంద్రానికి చేరవేయాలని సూచించారు. తుపాను వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి బాధ్యతగా పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ నరసింహ,అదనపు కలెక్టర్ బి.హరిసింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్,వెంకట రమణ,డీఈఓ శ్రీనివాస్,పశు సంవర్ధక శాఖ డిడి శ్రీనివాస రావు,డిఎస్ఓ మోహన్ బాబు,ఆర్టీవో పురుషోత్తం రెడ్డి, డిఐఈఓ సులోచన రాణి,ఆడిట్ ఆఫీసర్ శ్యామ్,డిటిడిఓ ఇరిగేషన్ ఫైర్ ఇతర సంబంధిత శాఖలు తదితరులు పాల్గొన్నారు .

రైతు గర్జన పేరుతో రాజకీయ డ్రామా..

రైతుల సమస్యలపై కేటీఆర్ పసలేని విమర్శలు చనాక-- కొరాట బ్యారేజ్ అవినీతిపై సమాధానం చెప్పాలి

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తీవ్ర అన్యాయం

అదిలాబాద్/ఇచ్చోడ అక్షిత న్యూస్ :



ఆదిలాబాద్‌లో బీఆర్ఎస్ నిర్వహించిన రైతు గర్జన సభ కాదని, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని రైతుల పేరుతో నిర్వహించిన ఒక రాజకీయ ఈవెంట్ షో మాత్రమేనని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధులు బాలూరి గోవర్ధన్ రెడ్డి, పసుల చంటి విమర్శించారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు వ్యవహరించిన తీరుపై వారు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. చనాక-- కొరాట బ్యారేజ్ నిర్మాణంలో అవినీతి జరిగినట్లు కేటీఆర్ సొంత సోదరి కల్వకుంట్ల కవిత గారు చేసిన ఆరోపణలకు సమాధానం చెప్పలేక వాటిని పక్కన పెట్టి పసలేని రాజకీయ విమర్శలు చేశారని అన్నారు. తొలుత రూ.350 కోట్లుగా అంచనా వేసిన ప్రాజెక్టు వ్యయం సుమారు రూ.1,800 కోట్లకు చేరినా, ఆదిలా బాద్ జిల్లాలో ఒక్క ఎకరానికైనా సాగునీరు అందించలేని పరిస్థితి ఎందుకు ఏర్పడిందో ప్రజలకు బీఆర్ఎస్ సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. హైదరాబాద్--నాగ్‌పూర్ ఇండస్ట్రియల్ కారిడార్, డ్రైపోర్ట్ ఏర్పాటు చేస్తామని గతంలో హామీలు ఇచ్చిన కేసీఆర్ ప్రభుత్వం కనీసం ఒక్క ఎకరం భూమిని కూడా సేకరించలేకపోయిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి ఇండస్ట్రియల్ కారిడార్ వంటి కీలక ప్రాజె క్టులపై ప్రభుత్వం ముందడుగు వేస్తోందని వారు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షు డు కీజర్ పాషా, జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజేషన్ ఇన్చార్జ్ బెజ్జంకి అనిల్ కుమార్, జిల్లా కాంగ్రెస్ సెక్రెటరీ మావల సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్, కార్యకర్తలు పాల్గొ న్నారు.

కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్న మహారాష్ట్ర సిఎస్, గడ్చిరోలి కలెక్టర్

పూర్ణకుంభ స్వాగతం ప్రత్యేక పూజ.

సరస్వతి పుష్కర ఘాట్ సందర్శన.

గోదావరి పుష్కరాల పనులు పుష్కరం పై వివరించిన కలెక్టర్ రాహుల్ శర్మ.

మహాదేవపూర్, మంథని,అక్షిత ప్రతినిధి.



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో ప్రసిద్ధిగాంచినటువంటి కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయానికి మహారాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజేష్ అగ్రవాల్ తో పాటు, సరిహద్దు రాష్ట్రానికి అనుకొని ఉన్న గడుచురెల్లి జిల్లా కలెక్టర్ విశాంత్ పాండా తో కలిసి సోమవారం రోజు ముక్తేశ్వర స్వామి ని దర్శించుకోవడం జరిగింది. రాష్ట్ర చీఫ్ సెక్రటరీ మరియు జిల్లా కలెక్టర్లకు ఆలయ అర్చకులు దేవాదాయ శాఖ అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం బాలల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమం అనంతరం చీఫ్ సెక్రటరీ రాజేష్ అగ్రవాల్ అలాగే జిల్లా కలెక్టర్ అవిశాంత్ పాండా కు అభిషేక మండపంలో అర్చకులు వేద ఆశీర్వచనం అందించారు. అలాగే స్వామి వారి విశేష వస్త్రాలను సిఎస్ మరియు కలెక్టర్లకు సత్కరించడం జరిగింది.

సరస్వతి పుష్కర ఘాట్ సందర్శన

స్వామి వారి దర్శన అలాగే ప్రత్యేక పూజ కార్యక్రమం అనంతరం మహారాష్ట్ర చీఫ్ సెక్రటరీ రాజేష్ అగ్రవాల్ జిల్లా కలెక్టర్ ఆ విషయం పాండా తోపాటు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కలిసి త్రివేణి సంగమం సమీపంలోని సరస్వతి పుష్కర ఘాట్ను సందర్శించారు. రాబోయే గోదావరి పుష్కరాలకు దృష్టిలో ఉంచుకొని చేపడుతున్న అభివృద్ధి పనులను, అలాగే భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న ముందస్తు ఏర్పాట్లు అభివృద్ధి పనులను, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చీఫ్ సెక్రటరీ మహారాష్ట్ర తోపాటు గడిచిరోల్లి జిల్లా కలెక్రు్ు వివరించడం జరిగింది, అంతేకాకుండా త్రివేణి సంగమం యొక్క ప్రాముఖ్యత ఇక్కడ నిర్వహించబడే పుష్కరాల ప్రత్యేకత ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వారికి వివరించడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి మహారాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా కలెక్టర్ గడుచురలి లు కాలేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ దేవాలయ శాఖ అధికారులు మహారాష్ట్ర, రెవెన్యూ తో పాటు పోలీస్ అధికారులు ఉన్నారు.

ఉర్దూ మీడియం విద్యార్థులకు ఎంఐఎం ఆధ్వర్యంలో ఉచిత విద్యా సామగ్రి పంపిణీ

పదో తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్లు, ఆల్ ఇన్ వన్ గైడ్లు అందజేత

ఆత్మకూరు, అక్షిత ప్రతినిధి:



వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని ఉర్దూ మీడియం పదో తరగతి విద్యార్థులకు ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ఉచితంగా మోడల్ పేపర్లు, ఆల్ ఇన్ వన్ గైడ్లను పంపిణీ చేశారు. ఎంఐఎం జాతీయ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ, శాసనసభా పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీల ఆధ్వర్యంలోని సలారే మిల్లత్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ తరఫున పార్టీ ఎమ్మెల్సీ మీర్జా రియాజుల్ హసన్ ఎఫెండీ ఈ విద్యా సామగ్రిని విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా పదో తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు మోడల్ పేపర్లు, ఆల్ ఇన్ వన్ గైడ్లు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. వీటి ద్వారా పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకోవడంతో పాటు ముఖ్యమైన ప్రశ్నలు, సమాధానాలపై అవగాహన పెంపొందించుకోవచ్చన్నారు. మోడల్ పేపర్ల సాధనతో పరీక్షల విధానంపై పట్టు సాధించడంతో పాటు సమయపాలన, జవాబులు రాసే నైపుణ్యాలు మెరుగుపడతాయని తెలిపారు. విద్యా సామగ్రిని ఉచితంగా అందించడం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరమని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు ఎదుర్కొని ఉత్తమ మార్కులు సాధించేందుకు దోహదపడుతుందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ జాబెర్ బిన్ అల్ జాబ్రీ, వనపర్తి జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహీం, ఆత్మకూరు మండల అధ్యక్షుడు నిరంజన్, పట్టణ అధ్యక్షుడు ఇమ్రాన్, ప్రధాన కార్యదర్శి జావిద్, కోశాధికారి ఫెరోజ్, ఖదీర్, ఫయాజ్, సమీర్, యూనుస్, రసూల్, షాకీర్, చాంద్, ఎంఈఓ శ్రీనివాసులు, ఉర్దూ మీడియం హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కృష్ణయ్య, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మదిలేటితో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిత్యవసర సరుకులు పంపిణీ

వరంగల్ అక్షిత బ్యూరో:



రెస్కులర్ వెల్ఫేర్ ఫౌండే షన్ ఆధ్వర్యంలో సంస్థ సభ్యులు అన్నపూర్ణ యోజన పథకం క్రింద సుమారు 400 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ లో భాగంగా పౌష్టిక విలువలు కలిగిన ఛాయా పత్తాన్ని పంపిణీ చేశారు. గ్రేటర్ వరంగల్ నగరం లోని కాశి బుగ్గ, దేశాయి పేట, ఎల్బీనగర్, పోచమ్మ మైదాన్ తదితర ప్రాంతా లలోనీ ప్రజలకు నిత్యవసర సరు కుల బదులుగా నాణ్యమైన టీ పౌడర్ ను సంస్థ ఎండి రంజిత్ సింగ్ రాథోడ్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ సామాజిక వేత్త ఎమ్మెస్ రాజు, మహమూద్ అలీ, సాల్మన్ ప్రదీప్ రావు, అస్మత్, మెరుగు సురేందర్, గజ్జి రమా భాస్కర్, బొమ్మగాని రమేష్ తది తరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు విధులతో పాటు ఆరోగ్యానికీ ప్రాధాన్యత ఇవ్వాలి

అనారోగ్య సమస్యలను ముందుగానే గుర్తించేందుకు వైద్య పరీక్షలు చేయించుకోవాలి

ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా...



నిర్మల్ అక్షిత ప్రతినిధి, నవంబర్ 2 :

ఉద్యోగులు విధి నిర్వహణతో పాటు వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణకు కూడా సమ ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు.సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో అధికారులు, ఉద్యోగుల కోసం ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని నిర్మల్ జిల్లా కలెక్టర్ సందర్శించి వైద్య పరీక్షల తీరును పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ భవేశ్ మిశ్రా, మాట్లాడుతూ.. మనకు తెలియకుండానే శరీరంలో అనేక అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, వాటిని ముందుగానే గుర్తించేందుకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తిస్తే తగిన మందులు, వైద్యుల సూచనలు, జీవనశైలిలో మార్పుల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.ఉద్యోగులెవరూ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయరాదని, ప్రతిరోజూ శారీరక వ్యాయామం, యోగా చేయడాన్ని దినచర్యలో భాగంగా చేసుకోవాలని సూచించారు. కలెక్టరేట్‌లోని ఉద్యోగులందరికీ రక్త పరీక్షలు పూర్తయ్యే వరకు వైద్య శిబిరాన్ని కొనసాగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, అధికారులు సౌమ్య, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

ప్రజవాణిలో వినతి పత్రాలిచ్చినా
స్పందన కరువు..!

ప్రజా సమస్యలపై అధికారుల నిర్లక్ష్యం..!

కరీంనగర్ అక్షిత బ్యూరో



ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్‌కు ఐదు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల జనసేన పార్టీ వీరమహిళ నాయకురాలు రాగుల శిరీష తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడం బాధాకరమని ఆమె పేర్కొన్నారు.

ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో వివిధ అంశాలపై ఐదు వినతి పత్రాలు సమర్పించినట్లు తెలిపారు. అంగన్వాడీ పోస్టుల భర్తీ, బద్దిపల్లిలో నిరుపయోగంగా ఉన్న ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన నిరుపేదలకు కేటాయించడం, స్కాలర్‌షిప్‌ల పేరుతో ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ముందస్తు అడ్మిషన్లకు సంబంధించిన సమస్యలు, దహన సంస్కార ఖర్చుల కోసం ప్రభుత్వం అందించే రూపాయి సహాయానికి సంబంధించిన సమస్యలు, కరీంనగర్ డంపింగ్ యార్డ్ నుంచి వెలువడుతున్న దుర్వాసన, కాలుష్యానికి శాశ్వత పరిష్కారం చూపించడం వంటి ఐదు ప్రధాన అంశాలపై వినతులు అందించినట్లు వెల్లడించారు.

ఈ సమస్యలన్నీ ప్రజల జీవితాలతో ముడిపడి ఉన్న అత్యంత ముఖ్యమైన అంశాలని, వీటిపై అధికారులు తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. వినతి పత్రాలు సమర్పించడం అంటే కేవలం అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లడం మాత్రమే కాదని, వాటికి పరిష్కారం లభించే వరకు ప్రజల తరఫున ప్రశ్నించడం కూడా బాధ్యతేనని స్పష్టం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించాల్సిన అధికారులు మౌనం వహించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వినతి పత్రాలను స్వీకరించిన అధికారులు వాటిపై తీసుకున్న చర్యలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ముఖ్యంగా డంపింగ్ యార్డ్ కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు కనిపించకపోవడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, జీవన ప్రమాణాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఐదు వినతి పత్రాలపై ఇప్పటివరకు తీసుకున్న చర్యల వివరాలను వెల్లడించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాగుల శిరీష కోరారు.

ప్రజా సమస్యలను పట్టించుకోకపోతే ప్రజల తరఫున ప్రశ్నించక తప్పదని, సమస్యలు పరిష్కారం అయ్యే వరకు తన పోరాటం నిరంతరం కొనసాగుతుందని, ప్రజల గొంతుకగా నిలుస్తానని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వీరమహిళలు గుండ శకుంతల, కందకట్ల స్వరూప, సుజాతతో పాటు పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగులు విధులతో పాటు ఆరోగ్యానికీ ప్రాధాన్యత ఇవ్వాలి

అనారోగ్య సమస్యలను ముందుగానే గుర్తించేందుకు వైద్య పరీక్షలు చేయించుకోవాలి

ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా...

నిర్మల్ అక్షిత ప్రతినిధి, నవంబర్ 2 :



ఉద్యోగులు విధి నిర్వహణతో పాటు వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణకు కూడా సమ ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు.సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో అధికారులు, ఉద్యోగుల కోసం ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని నిర్మల్ జిల్లా కలెక్టర్ సందర్శించి వైద్య పరీక్షల తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ భవేశ్ మిశ్రా, మాట్లాడుతూ.. మనకు తెలియకుండానే శరీరంలో అనేక అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, వాటిని ముందుగానే గుర్తించేందుకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తిస్తే తగిన మందులు, వైద్యుల సూచనలు, జీవనశైలిలో మార్పుల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.ఉద్యోగులెవరూ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయరాదని, ప్రతిరోజూ శారీరక వ్యాయామం, యోగా చేయడాన్ని దినచర్యలో భాగంగా చేసుకోవాలని సూచించారు. కలెక్టరేట్‌లోని ఉద్యోగులందరికీ రక్త పరీక్షలు పూర్తయ్యే వరకు వైద్య శిబిరాన్ని కొనసాగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, అధికారులు సౌమ్య, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం వద్దు

పెండింగ్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

అధికారులను ఆదేశించిన కలెక్టర్ భవేశ్ మిశ్రా...

నిర్మల్, అక్షిత ప్రతినిధి నవంబర్ 2 :



ప్రజావాణికి వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యం సహించేది లేదని స్పష్టం చేశారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను సమీక్షించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు.

ప్రజావాణిలో విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, భూ సమస్యలు తదితర అంశాలపై ప్రజలు కలెక్టర్‌కు వినతిపత్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకట మాధవ రావు, రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు...

ప్రజావాణి అర్జీలపై తక్షణమే స్పందించాలి

బాధితులకు సకాలంలో న్యాయం అందించాలి

పోలీసు అధికారులకు ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపిఎస్ ఆదేశం .



నిర్మల్, అక్షిత ప్రతినిధి నవంబర్ 2 :

ప్రజావాణికి వచ్చే ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యానికి తావులేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల పోలీసు అధికారులను ఆదేశించారు. బాధితులకు చట్టపరిధిలో సత్వర న్యాయం అందేలా క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని స్పష్టం చేశారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలు, వినతులను ఎస్పీ స్వయంగా స్వీకరించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత పోలీస్‌స్టేషన్ల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, ఫిర్యాదులపై వెంటనే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఫిర్యాదుల పరిష్కారంపై నిరంతర పర్యవేక్షణ

ప్రజావాణిలో అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట సమయంలో పరిష్కరించాలని ఎస్పీ సూచించారు. ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు సమీక్షించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.

బాధితులకు భరోసా కల్పించాలి

పోలీస్‌స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని తగిన సహకారం అందించాలని సూచించారు. పోలీసు సేవల్లో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ ప్రజలకు న్యాయం జరిగేలా పనిచేయాలన్నారు.ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీసు శాఖ దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రజావాణి చక్కని వేదికగా నిలుస్తోందని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేస్తూ, శాఖపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు...

పిఆర్సీ పై కాలయాపన తగదు

టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్

ఖమ్మం /అక్షిత బ్యూరో :



ప్రభుత్వం తెలంగాణ రెండవ పిఆర్సీ అమలుపై విపరీతమైన కాలయాపన చేస్తుందని వెంటనే పిఆర్సి అమలు చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని బాలభారతి పాఠశాల నందు జరిగిన మండల 13వ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పిఆర్సీ ఇవ్వకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అసంతృప్తి తొలగాలంటే పిఆర్సీని వెంటనే ప్రకటించడం మినహా ప్రభుత్వము దగ్గర వేరే దారి లేదని తెలియజేశారు. 40 నెలల కాలంగా ఆలస్యమైన పిఆర్సీ గతంలో ఎప్పుడూ లేదని విమర్శించారు. ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో మీనమేషాలు లెక్కిస్తుందని ఉద్యోగులు సమాజంలో భాగం అని గ్రహించాలని హితవు పలికారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారంలో ఇదే విధమైన కాలయాపన చేస్తే వచ్చే ఎన్నికల్లో ఇబ్బంది ఎదుర్కొంటుందని తెలియజేశారు. ప్రభుత్వం తక్షణమే పిఆర్సీని ప్రకటించడంతో పాటు సిపిఎస్ రద్దు చేయడం పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల ఉపాధ్యాయుల పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి నిర్దిష్ట కాలపట్టిక రూపొందించాలని డిమాండ్ చేశారు. అలాగే టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటు పేరుతో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం సరికాదని హితవు పలికారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని కోరారు. యాప్ ల భారం తగ్గించి ఉపాధ్యాయులను బోధనకు పరిమితం చేయాలని కోరారు.ఈ మహాసభకు షేక్ లాల్ సయ్యద్ అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి టి.శ్రీనివాస రావు ఇందుప్రియ, షేక్ రఫీ, ప్రగతి కుమారి ఎంవి.చెన్నారావు జి.ఎన్ మురళీకృష్ణ, కే.రాధ,కే. వెంకటేశ్వర్లు,ఎస్. రామారావు,బి. వెంకటేశ్వరరావు, బి.కోటేశ్వరరావు, పి. రామకృష్ణస్వామి,ఎం. స్వరాజ్యలక్ష్మి,సిహెచ్. గిరిజా రాణి,టి.పద్మ,కే. సంధ్యారాణి,ఎం.సునీతబీవీ.రామారావు తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి ముందుగా ఉద్యమ పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అమ్మాయిల విషయంలో అబ్బాయిలు జాగ్రత్తగా ఉండాలి

చేర్యాల అక్షిత ప్రతినిధి:



అమ్మాయిల పట్ల అబ్బాయిలుచెడుగా ప్రవర్తించకూడదు. అమ్మాయిలహక్కులను గౌరవించాలి. అమ్మాయిల విషయంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడితే ఫోక్సో చట్టం కింద నేరం మోప పడుతుందని జిల్లా బాలల హక్కుల రక్షణ అధికారి అనిత విద్యార్థులకు హితువు పలికారు.సోమవారం చేర్యాలలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో బాలల హక్కులు చట్టాలపై అవగాహన సదస్సు అంశంపై, ప్రిన్సిపల్ పోలోజు నరసింహ చారి అధ్యక్షతన జరిగింది. అవగాహన సదస్సు జరిగింది.ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. అమ్మాయిల విషయంలో అబ్బాయిలు చాలా మర్యాదగా వ్యవహరించాలని, చెడు వ్యసనాలకు బానిసలైతే విద్యార్థులు నేరాలు అనుభవించవలసి ఉంటుందని గుర్తు చేశారు. విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలమైనదని లక్ష్యం కోసం ప్రయత్నం చేసి ఉన్నత చదువులు చదువులపై ఉన్నత పదవులపై దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. పాశ్చాత్య సంస్కృతికి ఆకర్షితులు కాకూడదని నేరాలు చేయకూడదని సూచించారు. డ్రగ్స్, గంజాయి, మత్తు చాక్లెట్లు, వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు.విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని తెలిపారు. పాఠ్యపుస్తకాలను ప్రేమించాలని ఉన్నత ఉద్యోగాలను స్వీకరించాలని అప్పుడు జీవితాన్ని ఎంజాయ్ చేయాలని సూచించారు. విద్యార్థులు నేరాలు చేస్తే విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా ఇబ్బందులు ఎదురవుతాయని ఆమె అన్నారు.నేటి సమాజంలో ప్రేమ పేరుతో అనేక మోసాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. డ్రగ్స్ను బానిసైతే జీవితమే నాశనం అవుతుందని గుర్తుపెట్టుకోవాలనివిద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నరసింహ చారి మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

ఏక్తా దివస్ పరేడ్‌లో జనగామ జిల్లా బృందం

జాతీయ స్థాయి వేడుకల్లో పాల్గొని జిల్లాకు గర్వకారణంగా నిలిచిన బృంద సభ్యులు

జనగామ అక్షిత బ్యూరో :



భారత ఉక్కు మనిషి, స్వతంత్ర భారత తొలి ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ 151వ జయంతిని పురస్కరించుకుని గుజరాత్ రాష్ట్రంలోని ఏక్తా నగర్‌లో అక్టోబర్ 31న నిర్వహించిన ఏక్తా దివస్ పరేడ్‌లో జనగామ జిల్లా బృందం పాల్గొని జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన విగ్రహమైన స్టాట్యూ ఆఫ్ యూనిటీ సమీపంలో నిర్వహించిన ఈ జాతీయ స్థాయి వేడుకల్లో జిల్లా బృందం ప్రత్యేకంగా పాల్గొంది.జనగామ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయానికి చెందిన అసిస్టెంట్ డైరెక్టర్, ఎఎంఓ బి. శ్రీనివాస్ నేతృత్వంలో ఐదుగురు సభ్యులతో కూడిన బృందం ఈ కార్యక్రమంలో పాల్గొంది. బృందంలో తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల కొడకండ్ల ప్రిన్సిపాల్ ఐత భాను ప్రసాద్, చెరువుముందు తండా సర్పంచ్ ధారావత్ తుకారాం, కోర్బార్ ధారావత్ రాము, జనగామ ఏబీవీ డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థి బిర్రు అభిషేక్ ఉన్నారు.

దేశంలోని 560కు పైగా సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేసి అఖండ భారత నిర్మాణానికి విశేష కృషి చేసిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ సేవలను స్మరించుకుంటూ ఈ వేడుకలు నిర్వహించారు. జాతీయ సమైక్యత, దేశభక్తి, క్రమశిక్షణ, భిన్నత్వంలో ఏకత్వం వంటి గొప్ప విలువలను ప్రతిబింబించేలా ఏక్తా దివస్ పరేడ్ సాగింది.ఈ ప్రతిష్టాత్మక జాతీయ వేడుకల్లో జనగామ జిల్లాకు ప్రాతినిధ్యం వహించే అవకాశం లభించడం తమకు ఎంతో గౌరవంగా, జీవితాంతం గుర్తుండిపోయే అనుభూతిగా నిలిచిందని బృంద సభ్యులు తెలిపారు. ఈ అవకాశం కల్పించిన భారత ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ మరియు జనగామ జిల్లా యంత్రాంగానికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.జాతీయ సమైక్యతకు ప్రతీకగా నిలిచిన ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా బృందం పాల్గొనడం పట్ల జిల్లావాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

రైతు సంఘం రాష్ట్ర నాయకుడు బుర్రి శ్రీరాములు

అక్షిత న్యూస్ మునగాల



నవంబర్ 15 నుంచి 18 వరకు నల్లగొండ పట్టణంలో జరగనున్న అఖిల భారత రైతు సంఘం 38వ జాతీయ మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర నాయకుడు బుర్రి శ్రీరాములు పిలుపునిచ్చారు సోమవారం మండల పరిధిలోని రేపాల గ్రామంలో శాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రలో ముడిపడిన మునగాల ప్రాంతం నుంచి మహాసభలకు పెద్ద ఎత్తున రైతులను తరలించాలని కోరారు. నవంబర్ 5 నుంచి దప్పుల దరువులుకోలాట బృందాలు కళాకారులతో గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆయన సూచించారు రైతుసంఘం జాతీయ మహాసభల ప్రాధాన్యతను ప్రజలకు వివరించిసీపీఎం పార్టీ నాయకులు కార్యకర్తలురైతుసంఘం నాయకులు సమన్వయంతో పనిచేయాలని కోరారు సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జూలకంటి విజయలక్ష్మి, రైతు సంఘం నాయకులు సోమపంగు జానయ్య, మండల కమిటీ సభ్యులు తుమ్మ సతీష్ పిచ్చయ్యగోగిరెడ్డి వెంకటరెడ్డివీరాస్వామి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

బీఆర్ఎస్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇంచార్జి కందిబండ సత్యనారాయణ

అక్షిత న్యూస్ మునగాల



సూర్యాపేట జిల్లా మునగాల మండలం కలకోవా గ్రామంలో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటు హక్కు వినియోగంపై బీఆర్ఎస్ నాయకులు అవగాహన కార్యక్రమం నిర్వహించారుమాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం కలకోవా--జగన్నాధపురం గ్రామాల ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఇంచార్జి కందిబండ సత్యనారాయణ గ్రామంలోని పట్టభద్రులను కలిసి ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కోల ఉపేందర్ రావుకోల ఆంజనేయులుకలకోవా బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బెల్లంకొండ వెంకన్న, సీనియర్ నాయకులు పనస వీరయ్య, తొండల లింగయ్య, అమరగాని రవి, మండవ వెంకన్న, సిత్తుల శీను తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

షార్ట్ ఫిలిం ప్రారంభించిన గ్రామ సర్పంచ్ టి రమేష్



చేర్యాల అక్షిత ప్రతినిధి:

చేర్యాల మండలంలోని కడవెరుగు గ్రామంలో గ్రామ పంచాయతీ చౌరస్తా వద్ద సోమవారం గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి రమేష్ గుప్తా ఆధ్వర్యంలో షార్ట్ ఫిలిం ను ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ షార్ట్ ఫిలింలో రాష్ డ్రైవింగ్ పిల్లలు చేయకూడదని చేస్తే, ఎలాంటి పరిమాణాలు ఎదురవుతాయి అనే ఉద్దేశంతో గ్రామంలోని గర్నెపెల్లి నరేష్ ఆధ్వర్యంలో ఈ షార్ట్ ఫిలిం ను చిత్రీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జంగా సురేందర్, వార్డ్ మెంబర్ పిల్లి శ్రీనివాస్, తుమ్మ కృష్ణ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

శిథిలావస్థలో జర్నలిస్టుల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

లబ్ధిదారులకు అందకుండానే గోడలకు బీటలు, పగుళ్లు, ఫర్నిచర్, శానిటేషన్, వాటర్ పైప్ లైన్ విధ్వంసం

జూదరులకు, అసాంఘిక కార్యకలాపాలకు, అనైతిక కార్యక్రమాలకు నిలయంగా మారిన రెండు పడక గదులు

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే మాజీ మంత్రి కొండా సురేఖ చొరవ తీసుకుంటే తప్ప ముందుకు సాగని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపకం



వరంగల్, అక్షిత బ్యూరో:

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని దేశాయిపేట పైడిపల్లి గ్రామాల మధ్య వరంగల్ తూర్పు జర్నలిస్టుల కోసం నిర్మించిన రెండు పడక గదుల ఇండ్లు పూర్తిగా శిథిలావస్థకు చేరినాయి. 2023 ఎన్నికలకు ముందే శంకుస్థాపన జరిగినప్పటికీ పూర్తిస్థాయిలో పంచకపోవడంతో ఎవరు ఇక్కడికి రాలేకపోయారు. వరంగల్ తూర్పు ప్రాంతంలో రాజకీయ కక్షలు గత, ప్రస్తుత రాజకీయ నాయకుల బేసిజాల కారణంగా లబ్ధిదారులకు ఫలాలు అందకుండా పోతున్నాయి. ఎన్నికల్లో తమకు పని చేయలేదని అక్కస్సుతో రాజకీయ ప్రత్యర్థులు ఒకరికొకరు విమర్శించుకుంటూ అవసరానికి జర్నలిస్టులను వాడుకుంటూ వారికి చేకూరాలని అందకుండా చేస్తున్నారు. ఇప్పటికైనా అర్హులైన లబ్ధిదారులకు తూర్పు పరిధిలో పనిచేస్తున్న ఓటు హక్కు కలిగిన జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూములు కేటాయించి దూప గుంట ప్రాంతంలో ఉన్న ఇండ్లను పేదలబిదారులకు అందించి ఉపయోగం లోకి తీసుకురావాలని వరంగల్ తూర్పు ప్రజలు కోరుతున్నారు.

ఎమ్మార్పీఎస్ చేర్యాల పట్టణ అధ్యక్షుడిగా గంధమాల మహేష్



చేర్యాల అక్షిత ప్రతినిధి:

చేర్యాల టౌన్ అధ్యక్షులుగా గంధమాల మహేష్ మాదిగను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దేవులపల్లి రాజేందర్ మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమిగారు రాజేందర్ మాదిగ ఆధ్వర్యంలో నియామక పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా గంధమాల మహేష్ మాట్లాడుతూ.. మాదిగ మాదిగ ఉపకులాలు అందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చి మాదిగ అభివృద్ధికి నిరంతరం పాటు పాడుతానని తెలిపారు. ప్రభుత్వం నుండి మాదిగలకు రావలసిన వాటా కోసం మరియు మాదిగలకు అన్యాయం జరిగితే సహించబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామగల్ల నాగరాజు, భూమిగారి దామోదర్,సర్వగల యాదయ్య, మల్లిగారి వినయ్, భూమిగారి విజయ్, సంజిత్, చుంచు సురేష్, చంటి, రాజు, వివేక్, కిరణ్,సాయి, హర్షిత్, దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

భవిత కేంద్రాల ద్వారా భవిష్యత్ మార్చుకోవాలి.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలి



వరంగల్, అక్షిత బ్యూరో:

ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఆత్మవిశ్వాసంతో ఉన్నత లక్ష్యాలను సాధించేలా భవిత కేంద్రాల ద్వారా నాణ్యమైన విద్య, ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. దివ్యాంగ విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు.సమ్మిళిత విద్యపై ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులు, సంబంధిత వ్యక్తులకు వరంగల్‌లోని ఆకుతోట కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి అవగాహన, శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజారెడ్డి, విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ మహేష్ నాయక్,వివిధ మండలాల ఎంఈఓలు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

గ్యాస్ లీకేజీ బాధిత కుటుంబానికి ఆపన్నహస్తం

మౌలానా మెహబూబి చారిటబుల్ ట్రస్ట్ మేము సైతం స్వచ్ఛంద సంస్థ ఉదారత



చిలుకూరు, నవంబర్ 02(అక్షిత న్యూస్):

చిలుకూరు మండలంలోని భేతాపోలు గ్రామంలో ఇటీవల జరిగిన గ్యాస్ లీకేజీ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలైన నిరుపేద కుటుంబానికి మౌలానా మెహబూబి చారిటబుల్ ట్రస్ట్ (ఎంసీటీ) మేము సైతం స్వచ్ఛంద సంస్థ ఆపన్నహస్తం అందించింది.గ్రామానికి చెందిన గుంజ వెంకటమ్మ, ఆమె కుమారుడు శివ గ్యాస్ లీకేజీ ప్రమాదంలో తీవ్రంగా గాయపడటంతో వారి కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచేందుకు సంస్థ ముందుకు వచ్చింది. బాధిత కుటుంబానికి సహాయం అందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఒట్టికూటి నాగయ్య పాల్గొని బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబానికి సహాయం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని పెంపొందిస్తాయని గ్రామస్తులు తెలిపారు.

ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచిన చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులను పలువురు అభినందించారు.

మృతి చెందిన హోంగార్డ్ కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుంది: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట, అక్షిత బ్యూరో:

నారాయణపేట జిల్లా పోలీస్ శాఖలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన బాలకృష్ణ కుటుంబానికి జిల్లా పోలీస్ శాఖ అండగా నిలిచింది. పోలీస్ వెల్ఫేర్ నిధి నుంచి మంజూరైన రూ.15,000 పరిహార చెక్కును సోమవారం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ , మృతుడి భార్య భవానికి అందజేశారు.

కొత్తపల్లి మండలం గోకుల్ నగర్‌కు చెందిన బాలకృష్ణ నారాయణపేట జిల్లా పోలీస్ శాఖలో హోంగార్డుగా విధులు నిర్వహించారు. ఆయన ఆకస్మిక మరణంతో భార్య భవాని, ముగ్గురు చిన్నారులు కుటుంబ పెద్దను కోల్పోయి తీవ్ర విషాదంలో ఉన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ శాఖలో బాలకృష్ణ అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు.విధి నిర్వహణలో భాగంగా పోలీస్ శాఖకు సేవలందించిన సిబ్బంది కుటుంబాలకు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,ఆపద సమయంలో వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు పోలీస్ శాఖ ముందుంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎండి రియాజ్ హుల్ హక్,ఆర్ ఎస్ ఐ శివ శంకర్ పాల్గొన్నారు.

యువ గర్జనకు నిర్మల్ సిద్ధం!

నిర్మల్‌లో యువత సమరశంఖం!

ఎన్టీఆర్ స్టేడియంలో బీఆర్ఎస్ యువ గర్జన!

50 వేల గొంతుకలతో యువ గర్జన!

నిర్మల్‌లో కేటీఆర్ సభ యువతే లక్ష్యం!



నిర్మల్, అక్షిత ప్రతినిధి :

నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో నవంబర్ 11న యువ గర్జన పేరుతో 50 వేల మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వెల్లడించారు. శనివారం నిర్మల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ బహిరంగ సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో యువతకు ఉద్యోగాలు లేవని, బోనస్ ఇచ్చే పార్టీ కాదు, బోగస్ చేసే పార్టీ కాంగ్రెస్ అని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ విమర్శించారు.

హైదరాబాద్ లో 5న ఎన్టీఆర్ చేరిక

ఈ నెల 5వ తేదీన హైదరాబాద్ లో కేటీఆర్ ఆధ్వర్యంలో యువ నాయకుడు నల్లా వినయ్ రెడ్డి తన యువతతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఆయన చేరికతో నిర్మల్ నియోజకవర్గంలో పార్టీకి మరింత బలం చేకూరుతుందన్నారు.హైదరాబాద్ లో చేరిక అనంతరం నల్లా వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో 11న జరిగే యువ గర్జన సభకు నిర్మల్ నియోజకవర్గం నుంచి భారీగా యువత తరలిరానుందని పేర్కొన్నారు.ఈ మీడియా సమావేశంలో నిర్మల్ ఇంచార్జి రాంకిషన్ రెడ్డి, ఖానాపూర్ ఇంచార్జి భూక్యా జాన్సన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులు విషయ పరిజ్ఞానంతో పాటు మానసికంగా సిద్ధం కావాలి

ఎస్ఐ,కానిస్టేబుల్ ఉచిత శిక్షణ అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్,జిల్లా ఎస్పీ నరసింహ.



సూర్యాపేట , అక్షిత బ్యూరో :

ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు జిల్లా యంత్రాంగం, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ కార్యక్రమంలో భాగంగా పాత ఎస్పీ కార్యాలయంలో శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పోలీసు అధికారుల సమక్షంలో సోమవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలంటే తీవ్ర పోటీని ఎదుర్కోవాల్సి ఉంటుందని,ఆ పోటీని తట్టుకుని ఉద్యోగం సాధించాలంటే విషయ పరిజ్ఞానంతో పాటు మానసికంగా కూడా సిద్ధం కావాలని కోరారు. రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున నాణ్యమైన ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.ఈ శిక్షణలో భాగంగా మొత్తం 400 మంది అభ్యర్థులకు ఉచిత శిక్షణ,వసతి సౌకర్యం కల్పిస్తున్నామని,సూర్యాపేటలో 200 మందికి,కోదాడలో 200 మందికి శిక్షణ అందిస్తున్నామని వివరించారు.నిపుణులైన అధ్యాపకులు,ఫిజికల్ ఈవెంట్స్ శిక్షకుల ఆధ్వర్యంలో శిక్షణ కొనసాగుతోందన్నారు.అభ్యర్థులు ప్రతి సబ్జెక్టుపై లోతైన అవగాహన పెంపొందించు కోవాలని,చదివే ప్రతి అంశాన్ని నోట్ పుస్తకంలో రాసుకోవాలని సూచించారు.గత ప్రశ్నపత్రాలను అధ్యయనం చేసి ప్రశ్నల సరళిని అంచనా వేయాలని, అందుబాటులో ఉన్న సమయానికి అనుగుణంగా ప్రణాళిక రూపొందించు కోవాలని అన్నారు.ప్రతి సబ్జెక్టును కనీసం మూడుసార్లు చదివి రివిజన్ చేయాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులు ఈ అవకాశంతో ఆగిపోకుండా,మరింత కష్టపడి చదివి తుది ఫలితాల్లో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల జాబితాలో నిలవాలని ఆకాంక్షించారు. ఉద్యోగం సాధించాలనే తపన ప్రతి ఒక్కరిలో ఉండాలని, సమయాన్ని వృథా చేయకుండా ప్రణాళికాబద్ధంగా చదువుతూ ఏకాగ్రతతో లక్ష్యం వైపు ముందుకు సాగాలని సూచించారు.నిష్ణాతులైన అధ్యాపకులతో వివిధ సబ్జెక్టుల్లో నాణ్యమైన బోధన అందిస్తున్నామని,అభ్యర్థుల శారీరక దారుఢ్యాన్ని పెంపొందించేందుకు పోలీసు సిబ్బంది ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. అభ్యర్థులకు నాణ్యమైన స్టడీ మెటీరియల్ అందిస్తున్నామని, అధ్యాపకులు బోధించే ప్రతి అంశాన్ని నోట్ చేసుకోవాలని, ప్రతి సబ్జెక్టును పరీక్ష సమయం వచ్చేలోపు కనీసం మూడుసార్లు పునశ్చరణ చేయాలని సూచించారు.ప్రతి అంశంపై పూర్తి అవగాహన పెంపొందించుకుని నిరంతరం సాధన చేయడం ద్వారానే ఉద్యోగాలు సాధించడం సాధ్యమవుతుందని అన్నారు. సమస్యలు,ఒత్తిడికి గురికాకుండా వాటిని అధిగమించాలని,ఏకాగ్రతను కోల్పోకుండా అందుబాటులో ఉన్న ఈ సువర్ణ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అభ్యర్థులకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో శిక్షణ డిప్యూటీ కలక్టర్ లు అనూష,రవితేజ,సూర్యాపేట డివిజన్ డీఎస్పీ ప్రసన్న కుమార్, ఆర్మూడ్ డీఎస్పీ నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు,రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు ప్రవీణ్ కుమార్,జానయ్య, ఆర్ఎస్ఐలు సురేష్,సాయిరాం, అధ్యాపక బృందం,పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ/ అక్షిత న్యూస్:

వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన వేముల ప్రశాంత్ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది ఆయన కుటుంబానికి తుక్కుపురం గ్రామ సర్పంచ్ జనగాం పాండు అండగా నిలిచారు.భువనగిరి బీ ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, తుక్కాపురం గ్రామ సర్పంచ్ జనగాం పాండు తమ కుటుంబ సభ్యులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, 5,000 రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో వేముల టెండూల్కర్, వేముల అమరేందర్, వేముల సుధాకర్, మామిడి సురేష్, వేముల నాగరాజు, వేముల అనిల్, వేముల ప్రవీణ్, పల్లెర్ల హరిష్, వేముల మల్లేష్, వేముల బాలరాజు, వేముల నరేష్, వేముల కృష్ణ, వేముల జ్యోతి, వేముల కుమార్, వేముల నర్సింగిరావు, మండ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంలో ఘనంగా ఎస్ఎస్ మండి మాల్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం

తుమ్మల యుగంధర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం

కుటుంబ సభ్యులకు ఆహ్లాదకరమైన ఆతిథ్యం అందించడమే లక్ష్యం




ఖమ్మం/అక్షిత బ్యూరో :

ఖమ్మం నగరంలోని రోటరీ నగర్‌లో పర్ణశాల ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఎస్ మండి మాల్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. రెస్టారెంట్ యజమాని చల్లా శివ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తుమ్మల యుగంధర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రగొర్ల హనుమంతురావు జిల్లా గ్రంధాలయ కమిటీ చైర్మన్ ఖాదర్ బాబు చేతుల మీదుగా రెస్టారెంట్‌ను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి ఆధునిక జీవనశైలిలో కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఆహ్లాదకరమైన వాతావరణంలో భోజనం చేయడానికి ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ఖమ్మం నగరంలో ఫ్యామిలీ రెస్టారెంట్లకు పెరుగుతున్న ఆదరణను దృష్టిలో ఉంచుకొని ఎస్ఎస్ మండి మాల్ ఫ్యామిలీ రెస్టారెంట్ ఏర్పాటు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

ఈ సందర్భంగా రెస్టారెంట్ యజమాని చల్లా శివ నూతన వ్యాపారాన్ని ప్రారంభించడం ద్వారా నగర ప్రజలకు ఆతిథ్య సేవలను అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఏదైనా వ్యాపారం విజయవంతం కావాలంటే నాణ్యత, పరిశుభ్రత, వినియోగదారుల పట్ల మర్యాదపూర్వకమైన సేవలు ఎంతో ముఖ్యమైనవి. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ఆహార పదార్థాలను అందిస్తూ, కుటుంబ సభ్యులు సంతోషంగా గడిపే వాతావరణాన్ని కల్పించడం మా ప్రత్యేకత అన్నారు.

ఓట్ బచావో -- దేశ్ బచావో సభలో తెలంగాణ కాంగ్రెస్ సత్తా - ఢిల్లీ సభ విజయవంతం

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హర్షం



కల్వకుర్తి అక్షిత ప్రతినిధి

ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కుల కాపాడటమే లక్ష్యంగా కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించిన 'ఓట్ బచావో -- దేశ్ బచావో' భారీ బహిరంగ సభలో తెలంగాణ కాంగ్రెస్ తన ఐక్యతను, సంస్థాగత బలాన్ని చాటుకుందని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మార్గదర్శకత్వంలో, ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో నిర్వహించిన ఈ సభకు దేశవ్యాప్తంగా విశేష స్పందన లభించింది.

ఎన్నికల సంఘం పనితీరులో పారదర్శకత, ఓటర్ల జాబితాల సవరణలో అవకతవకలపై కాంగ్రెస్ లేవనెత్తిన అంశాలపై ప్రజలకు వివరించడమే సభ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో, టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో తెలంగాణ నుంచి 15 వేల మందికి పైగా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఢిల్లీకి తరలివెళ్లి సభను విజయవంతం చేశారని అన్నారు.

అడ్డంకులను అధిగమించిన తెలంగాణ కాంగ్రెస్:

తెలంగాణ నుంచి భారీగా ప్రజలు వెళ్లేందుకు సిద్ధమైన నేపథ్యంలో ప్రత్యేక రైళ్లకు చివరి నిమిషంలో రైల్వే అధికారులు అనుమతి నిరాకరించినా, పార్టీ శ్రేణులు వెనుకడుగు వేయలేదని ఎమ్మెల్యే గారు తెలిపారు. 100 కి పైగా ప్రత్యేక బస్సులు, కార్లు, ఇతర ప్రైవేట్ వాహనాలు, విమానాల ద్వారా ఢిల్లీకి చేరుకోవడం తెలంగాణ కార్యకర్తల అంకితభావానికి నిదర్శనమని అన్నారు.ఢిల్లీకి వెళ్లిన శ్రేణులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పీసీసీ పకడ్బందీగా ఏర్పాట్లు చేసిందని, సుమారు 800 హోటల్ గదులు, భోజన, వసతి, వైద్య సదుపాయాలు, ప్రోటోకాల్, రవాణా ఏర్పాట్లు చేసి విజయవంతం చేసిందని తెలిపారు.ప్రత్యక్షంగా

వెళ్లలేని లక్షలాది మంది తెలంగాణ ప్రజలు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సభను వీక్షిస్తూ సంఘీభావం తెలపడం గర్వకారణమని, రాహుల్ గాంధీ నాయకత్వంలో కొనసాగుతున్న ఓటు హక్కుల పరిరక్షణ పోరాటానికి తెలంగాణ కాంగ్రెస్ ఎల్లప్పుడూ ముందుంటుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్పష్టం చేశారు.

ప్రజల రక్షణే మా ప్రాధాన్యం.

తుఫాను వేళ అప్రమత్తత అవసరం.

తహసీల్దార్ స్రవంతి..

గరిడేపల్లి. అక్షిత ప్రతినిధి..

గరిడేపల్లి తుఫాను మురాసు ప్రభావంతో భారీ వర్షాలు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్న నేపథ్యంలో గరిడేపల్లి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల తహసీల్దార్ స్రవంతి సూచించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం ఈరోజు నవంబర్ 2వ తేదీ సాయంత్రం 4 గంటల నుంచి రేపు ఉదయం వరకు వర్షాలు, ఉరుములు, మెరుపులతో పాటు బలమైన ఈదురుగాలుల ప్రభావం ఉండే అవకాశం ఉందని తెలిపారు. తుఫాను ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ముఖ్యంగా ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని, చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో నిలబడవద్దని సూచించారు. విద్యుత్ తీగలు తెగిపడిన చోట్లకు వెళ్లకూడదని, రైతులు వ్యవసాయ పనుల విషయంలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. వర్షపు నీరు నిలిచే ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మండలంలోని గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామ కార్యదర్శులు ప్రజలకు తుఫాను హెచ్చరికలపై అవగాహన కల్పించాలని, ప్రజలు అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని తహసీల్దార్ స్రవంతి కోరారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073